ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక



25 నయాపైసలు
14-5-'58

ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY



చిలకలపూడి పాండురంగ దేవాలయము

—ఫొటో: డి. ఎస్. అంబూరావు-మద్రాసు.

సంవత్సర చందా
రు. 13-0-0
విడిపత్రిక 25 న.పై

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంపుటము 52
సంచిక 38
14-5-58

Founder : K. NAGESWARA RAO

విలంబి వైశాఖ బహుళ ఏకాదశి బుధవారం

★ విషయానుక్రమణిక ★

★

ముఖచిత్రం :
'సితారోంసే ఆగే'లో
అశోక్ కుమార్,
వైజయంతీమాల

★

అమెరికన్ జాజ్ సంగీతం

జాజ్ సంగీతం అంటే అమెరికాలో చెవి కోసుకుంటారు. ఒకనాడు చౌకబారు సంగీతమంటూ ఎంతోమంది ఏవగించుకొన్న ఈ జాజ్ సంగీతం ఇంతగా ప్రజానురంజకమైనదంటే దానిలో విశిష్టమైన గుణాలు ఉండి ఉండాలి. ఒకనాడువీధుల్లో జలక్రీడా సరోవరాలవద్దమాత్రమే వినిపించగలిగిన ఈ సంగీతం ఈ నాడు, ప్రాచీన సంప్రదాయిక సంగీత మేజువాణీలు జరిగిన ప్రఖ్యాతి మందిరాలన్నిటిలోనూ జరుగుతున్నది. అంటే ఈ సంగీతంలో ప్రత్యేకత ఉండి ఉండాలి. మొన్న ఏప్రిల్ నెలలో అమెరికన్ జాజ్ సంగీత బృందాలలోకల్లా పేరుపొందిన డేవ్ బ్రూబెక్ బృందం (ఈ బృందంలో నలుగురు సభ్యులున్నారు) మద్రాసులో జాజ్ సంగీత కచ్చేరీలు జరిపారు.

జాజ్ సంగీతం అంటే ఏమిటో వివరించేముందు ఏది 'జాజ్' కాదో చెబితే కొంత సులభంగా అర్థం అవుతుంది. అమెరికాలో సంగీతం వినటానికి చాలరకాల అవకాశాలున్నవి. ఒక నాణాన్ని ఒక రంధ్రంలో వేసే ఒక రికార్డుతో పాటలు వినిపించే యంత్రాలు వున్నాయి. (ఒక అణా వేసే ఒక ప్లాట్ ఫారం టికెట్ ఇచ్చే యంత్రంలాంటివన్నమాట) ఆ యంత్రాలలో ఉండే రికార్డులలో జాజ్ సంగీతం వినిపించరు. మామూలు నృత్య బృందాలవారు ఉపయోగించే దానిలోను ఈ సంగీతం వినిపించరు. చాలామంది సుగమ సంగీతాన్ని, వ్యాపార సంగీతాన్ని, బృంద సంగీతాన్ని ఈజాజ్ సంగీతాన్ని కలిపి ఒకేగాట కడుతుంటారు. కాని అది వాస్తవం కాదు.

'జాజ్' అనే పదం అసలు ఎప్పుడు ఎట్లా పుట్టిందో తెలియదు. అయితే దీనిని గురించి కొన్ని కథలున్నవి. 'జాసర్' అనే ఫ్రెంచిపదంనుంచి పుట్టి ఉండవచ్చునని కొందరి అభిప్రాయం. "జాసర్" అంటే బాతాఖానీ అని అర్థం. మరికొందరి ఉద్దేశం 'జాజ్' అనే పదం అమెరికాలోనే పుట్టి ఉండవచ్చునని, దక్షిణాదిన ఎవరో కార్మికుడు ఎప్పుడో ఒకనాడు ఈ సంగీతం (అప్పటికీ ఈ పేరులేదు) విని ఉత్సాహాతిశయంలో ఈ సంగీతంవల్ల జనించే ధ్వనికి అనువుగా 'జాజ్ అని అరిచాడని' అప్పటినుంచీ, ఈ సంగీతానికి ఆ పేరు స్థిరపడిపోయిందనీ వీరి ఊహ. ఏమైనప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధాంతంనాటికే ఈ 'జాజ్' అనే మాట అమెరికాలో వినిపించింది. అయితే దానిలో వర్ణక్రమంమాత్రం ఇప్పటికి చాల రకాలుగా మారింది. మొదట "జె-ఏ-ఎస్".గా ప్రారంభమై జే ఏ-ఎస్-ఎస్", జే-ఏ-టి-జడ్" ఇట్లా చాల అవతారాలు మార్చి చివరకు ఇప్పుడు "జే-ఏ-జడ్-జడ్" అక్షరాల క్రమంతో "జాజ్"గా చలామణి అవుతున్నది.

జాజ్ సంగీతంలో జనరంజకమైన లక్షణాలు చాలా ఉన్నవి. ఇది సజీవంగా ఉంటుంది. హాయిగా ఉంటుంది. మొండి తేరినట్టుగానూ ఉంటుంది. ఒకప్పుడు సనాతనులు దీనిపైన ధ్వజమెత్తారు. వారిధాటికి తట్టుకొని నిలిచింది. ఈసంగీతంపద్ధతులుగానీ, ప్రయోజనంగానీ ఏమీ అర్థం చేసుకోలేని వారి దూషణ, తిరస్కారాలను భరించింది; జయించింది. చింకిరిచింకిరి గుడ్డల్లో పుట్టిన ముత్యాలవంటి బిడ్డలను పోలినది జాజ్. ప్రారంభంలో-కాదు-మొదటో తనమీద అంతగా ధ్వజమెత్తి, ఛీదరించుకొన్నవారిని క్రమక్రమేణా తన వైపుకు మరల్చుకోగలిగింది. 50 సంవత్సరాలనాడు జలక్రీడా మందిరాలవద్ద ఆ సరోవరాల అలలమధ్య మాత్రమే వినిపిస్తూఉండే ఈ జాజ్ ఈనాడు మెటని చోటులేదు. ప్రాచీన సంగీత సమ్మేళనాలు జరిగిన ప్రఖ్యాతి మందిరాలన్నిటిలోనూ నేడు జాజ్ కచేరీలు జరుగుతున్నవి.

జాజ్ను గురించి ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఈ సంగీతం చాలా పరిణామానికి లోనయింది. ఈ సంగీతం ఫలానారోజున ఫలానా ఊళ్ళో పుట్టిందని చెప్పటం కష్టమే గాని ఒక్క సంగతిమాత్రం చెప్పవచ్చు. అసలు ఈ సంగీతానికి మూలాలు నీగ్రో సంప్రదాయాలలోనూ, వారిలో అప్పుడప్పుడూ ఉదయిస్తూవచ్చి చైతన్య రేఖలలోనూ చూడవచ్చును. సజీవమైన, సుగమమైన, లౌకికమైన, వాస్తవికమైన జానపద సంగీతంగా జాజ్ ప్రారంభమైందనవచ్చును. నీగ్రోజాతి ప్రజలు తమ ఎతలను వెళ్ళబోసుకోటానికి, ఆధ్యాత్మికమార్గాన్ని అనుసరించారు. వాళ్ళలో ఉండిఉండి ఎప్పుడో, ఎందుకో ఆనందం వెల్లివిరిసినప్పుడు ఆ సంతోషాతిశయం పొందిన రూపాంతరమే నాటి జాజ్ సంగీతం. మరి ఈనాడు ఇది అందరి సంగీతం అయింది. అనేక మెలికలు తిరిగింది. ఎంతో పురోగమించింది. కొత్తకొత్త రీతులు సంతరించుకొన్నది. ఇంకా సంతరించుకొంటున్నది. ఇంకా అభివృద్ధి చెందుతున్నది. అందువల్ల నే తొలినాటి నిరాడంబరత్వమ్ము, దానిలో నేడంతగాకనపడదు. దానికి నిబంధనల సంబంధమైన బంధమేదీ లేకపోయినా కొన్ని కట్టుబాట్లు జాజ్ సంగీతంలో కుదురుకొన్నవి.

జాజ్ సంగీత లయరీతులు ఆఫ్రికన్ సంప్రదాయానికి చెందినవి. కాగా ఈ సంగీతంలో ఉండే మాధుర్యం, అందలి పొందికవంటి లక్షణాలు విశ్వజనీనమైనటివి. పూర్వం-అంటే గ్రంథ విద్యాగంధం ఇంకా వెలపక పూర్వం అనాటి గాయకులు తమ పూర్వపు డప్పుల వాద్యంతో తమ స్తోత్ర గీతాలాపనలను త్రిపుట తాళయుక్తంగా ఉండే వరుసలను, బొహీమియన్ పోల్కా నృత్యాలను 19 శతాబ్దినాటి క్వాడ్రిల్ అడుగునూ మేళవించి ఒక నవీన సంగీతాన్ని సృష్టించుకున్నారు. ఆ సంగీతమే నేటి జాజ్ సంగీతానికి పునాది అనవచ్చును.

జాజ్ సంగీతానికి ముందున్నది "బ్లూస్"



జాజ్ సంగీతానికి నవ్యరీతులలో రూపకల్పన చేసిన డేవ్ బ్రూబెక్, ఆయన బృందం ఎడమనుంచి: జో మారెల్లో (డప్పువాద్యగాడు) డేవ్ బ్రూబెక్ (పియానో); పాల్ డెస్మాండ్ (శాక్సోఫోన్); నార్మన్ బేట్స్ (తంత్రీవాద్యం) వీరు గత మాసం మ్యాద్రాస్‌లో కచేరీలు జరిపారు.

అమెరికన్ జాజ్ సంగీతం

సంగీతం. ఇది స్వచ్ఛమైన నీగ్రో సంగీతం. పాడటానికి చాల తేలికగా ఉంటుంది. ఈ సంగీతం భావోద్రేక ప్రకటనమే లక్ష్యంగా కలిగినదయినందున మనోభావాలతోపాటు, సంగీత రీతికూడా మారిపోతుంటుంది.

జాజ్ సంగీతం నిత్యనూతనంగా ఉంటుంది. కాలక్రమేణా కొన్ని కట్టుబాట్లు దీనిలో కుదుర్చుకొన్నప్పటికీ ఈ లక్షణం మాత్రం అట్లానే ఉంటూవచ్చింది. ఇది దీనికి ముఖ్య లక్షణం కూడాను. జాజ్ గాయకుణ్ణి అని చెప్పుకొనే వాడెవడూ కూడా మరొకణ్ణి అనుకరించడు. ఎవరికివారు ఎప్పటికప్పుడు కొత్త బాణీలను అన్వేషిస్తు ప్రవేశపెడుతూనే ఉంటారు.

జాజ్ సంగీతంలో ఇటువంటి విశృంఖలత్వంవల్ల అప్పుడప్పుడూ కొంత చెడుగు జరిగినమాట నిజమే. స్వేచ్ఛపేరిట కొంత చౌకబారు సరుకు ఇందులో ప్రవేశించిన మాటకూడా నిజమే. ఇది చాల సకృత్తుగానే జరిగింది. ఎక్కువ సందర్భాలలో జాజ్ సంగీతకులు తమకుగల స్వాతంత్ర్యాన్ని సద్వినియోగమే చేసుకొన్నారు. దానికి అర్హులమనిపించుకున్నారు. వారి సామర్థ్యం, వారి ఉపజ్ఞ 'జాజ్'ను సుసంపన్నమైన సంగీతంగా, మరింత ప్రజానురంజకమైన కళగా చేయటానికి తోడ్పడినవి.

జాజ్ సంప్రదాయంలో నిబంధనల బంధాలు లేకపోవటం వలనే భారతీయులలోనూ దీనికెంతోమంది భక్తులు, ప్రియులు లభించారు. భారతీయ సంప్రదాయంలో కూడా కళాకారుడికి వుండవలసిన స్వేచ్ఛకే ప్రాముఖ్యం ఉన్నది.

“జాజ్” అనేది విశాలమైనది. ఇందులో న్యూ ఆర్లియన్సు, డిక్సీలాండ్, రాగ్టయిమ్, బాప్, కూలజాజ్. ప్రోగ్రెసివ్ జాజ్ అని అట్లా అనేరకాలున్నవి. తరచు ఈ సంగీతపు స్వింగ్, “పాపులర్” గీతాల చేగువకు కూడా విస్తరిస్తుంటుంది. ఈ విభిన్న రీతులు జాజ్‌ను మరింత సంపన్నం చేయటానికి తోడ్పడినవి. వీటిలో కొన్ని కొంతవరకే తోడ్పడి ఉండవచ్చు. మరికొన్ని ఎక్కువగా ఉపయోగపడి ఉండవచ్చు. మొత్తం మీద ఇవన్నీ కలిసి జాజ్ సంగీతాన్ని ఇప్పుడది ఉన్న బృహత్ రూపానికి తెచ్చినవి. ఒకనాడు జాజ్‌ను ఛీదరించుకోటంలో కొంత సబబుకూడా ఉండకపోలేదు. మరి ఈనాడు ఆపరిస్థితి కనపడదు. కనపడటానికి అవకాశంలేదు. జాజ్ ఎంతో అభివృద్ధి చెందింది. రసికులైనవారికి నవ్యరసాస్వాదనావకాశం లభింపజేస్తున్నది స్ట్రావిన్‌స్కీ, హిండ్‌మిత్ వంటివారిని సైతం తనవంకే

చేసుకోగలిగింది. పురాతన అమెరికన్ ప్రజలు ఏనాడూ ఎరుగని, పాండిత్య, మన్నికగల సంగీతం జాజ్ పరంగా లభించింది.

ఒకనాటి జాజ్ గాయకుడు నిరక్షరకుక్షి. మరి ఈనాటి "జాజీయుల" సంగతి అట్లా కాదు. ఎక్కడో ఒకరు తప్ప వీరిలో హెచ్చుమంది గ్రంథస్థ సంగీత సిద్ధాంతాలలో ఆరితేరినవారు. స్వర రచనలో ప్రసిద్ధులు. అటువంటివారు ఏవైనా మామూలు మాత్రాలను ఉల్లంఘించటం జరిగిందంటే, అది అజ్ఞానంవల్ల మాత్రం కాదు; కావాలనే వారు అట్లా ఉల్లంఘించి ఉండాలి. కొత్త పుంతలు త్రొక్కటానికే అట్లా ఉల్లంఘించి ఉంటారు.

ఆధునిక "అభ్యుదయ" జాజ్ సంప్రదాయం 1940 లో ఏర్పాటయింది. అప్పటి వరకు మోటుపద్ధతికి అంటిపెట్టుకొని ఉండేవారు. అనంతరం చార్లీ పార్కర్ డిజ్జీ గిలెస్పీవంటి వారిచేతిలో ఇది కొత్తదారులు త్రొక్కింది. వుడీ హెర్మన్, స్టాన్ కెంటన్‌లు ఇంకా దీనిని ముందుకు తీసుకుపోయారు.

డేవ్ బ్రూబెక్ ఇట్లా ప్రయోగాలు చేసినవాళ్లందరి భావాలు తీసుకొని వాటి అన్నిటినీ సమన్వయపరిచి జాజ్‌కు ఒక కొత్త రూపం ఇచ్చాడు. దీనితో జాజ్ సంగీతం మరింత ప్రజానురంజకంగా తయారైంది. ఇప్పుడు జాజ్ భక్తులకే గాక తదన్యులకు సైతం దాని రసానుభూతి సులభసాధ్యం అయింది. ఈ 'అభ్యుదయ' జాజ్ సంగీతం పట్లకూడా ప్రజలలో పలువిధమైన భావాలు కలిగినవి. డిక్సీలాండ్ రకం సంగీత ప్రియులు ఇంకా కొందరు సనాతన జాజీయులు ఇదేమీ బాగాలేదన్నారు. కాగా పూర్వం జాజ్ అంటే వట్టి చెత్త అనీ ఛీదరించుకునేవారు. ఈ అభ్యుదయ జాజ్ రీతి విన్న తరువాత ఫరవాలేదు జాజ్‌లో కూడా వినదగింది ఉన్నదనుకొనే దాకా వచ్చారు.


జాజ్ లాగా నిత్యనూతనంగా మారిపోతూ ఉండే జాజ్ వంటి కళ భవిష్యత్తులో ఎట్లా ఉండబోతుందో చెప్పటం అసాధ్యమైన సంగతి. అయితే ఒకటి మాత్రం నిశ్చయం. జాజ్ సంగీతం బాగా కుదురుకొన్నది. ఇక మనుగడకై కాళ్లు త్రొక్కుకోవలసిన అవస్థ ఉండదు. ఆ దశ ఎప్పుడో దాటిపోయింది. జాజీయులు బిడియ పడవలసిన స్థితి దాటిపోయింది. ఈనాడు అన్ని రకాల సంగీతాల లాగానే ఇదీ ఒక సంగీత కళ. దీనికి కొన్ని సంప్రదాయాలు అంటూ ఉన్నవి. కొన్ని విశిష్ట లక్షణాలంటూ ఏర్పడినవి. దానికి ఒక కళాధిష్ఠాన దశ ఉన్నది. జాజ్ ఏనాడూ నిలవ నీరులాగా ఒకచోట నిలిచిఉండలేదు. అన్నిటికంటే కూడా మానవునిలో సహజంగా ఉండే సంగీత రసానుభూతికి కావలసి మూలలక్షణాలు జాజ్‌లో ఉన్నవి. మిగతా ఎన్ని మార్పులు జరిగినా ఈ ముఖ్య లక్షణాలు మాత్రం మారలేదు. అందువల్లనే ఈనాడు జాజ్ సంగీతం నిత్యాధికమైన ఆసక్తిని సంగీత ప్రియులలో రేకెత్తిస్తున్నది.

ఏప్రిల్ 11 తేదీన మద్రాసులో డేవ్ బ్రూబెక్ ఆయన ముగ్గురు సహచరులూ కలిసి కచ్చేరీజరిపారు. వీరు బొంబాయిలో మూడు కచ్చేరీలు జరిపిన మీదట మద్రాసు వచ్చారు.

అమెరికాలో గల అనేక జాజ్ బృందాలలో డేవ్ బ్రూబెక్ బృందం అత్యంత పేరు ప్రఖ్యాతులు ఉన్నట్టిది. ఈకళలో శ్రీ బ్రూబెక్ అందె వేసిన చెయ్యి. శ్రీ బ్రూబెక్ 1902 లో కాలిఫోర్నియా రాష్ట్రంలో కాంకార్డులో జన్మించాడు. వాళ్ల కుటుంబం అంతా సంగీత ప్రియులే. తల్లి సంగీత విద్వాంసురాలు; ఇద్దరుఅన్నలూ గాయకులు. కనుకనే బ్రూబెక్ కూడా చిన్నతనంలోనే సంగీత జీవితాన్నే వరించాడు.

బ్రూబెక్ బృందం 1951 లో ఏర్పాటయింది. అప్పటినుంచి వీరు పొందినన్ని సన్మానాలు మరేజాజ్ బృందానికీ లభించలేదు. ఈ బృందంలో శ్రీ బెక్‌తో పాటు శ్రీ పాల్ డెస్మాండ్, జో మెరెలో, వార్మకేట్సు సభ్యులుగా ఉన్నారు. ★

—యు. ఎస్. ఐ. ఎస్.



విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలనచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

"స్టార్. వరహాలరాజూ సార్..."

'ఎవరది' అన్నాడు సోఫామీద తల వాల్చి కన్ను లరమోడ్చి కూర్చున్న వరహాల రాజు; నరసుమీదనుంచి చూపుతీసి, వచ్చిన పెద్దమనిషి కేసి తిప్పడానికి ప్రయత్నిస్తూ. ఎంత ప్రయత్నించినా, నున్నటి మెత్తటి పట్టుచీరమీద అది ఆమె మెడదాకా జరిగి తిరిగి జారిపడిపోతోంది. నరసు బదకంగా నవ్వి, మెల్లిగా మునివేళ్ళతో అతనిగడ్డం పట్టుకుని తలపైకెత్తి అటువేపు తిప్పింది.

'థాంక్యూ. డార్లింగ్' అన్నాడు రాజు ముక్కుపుటాలు ఎగరేసి అటుచూడబోయి.

"మళ్లీ ఇటు చూడమాక జారిపడేవు" అంది నరసు కేరుతూనవ్వి.

రాజు, ఆ వచ్చినమనిషి కేసి వింతగా చూశాడు.

"యస్; ఎవరుమీరు? సినిమాఛాన్సు కోసం వచ్చారా? సారీ. నోఛాన్సు. న్యూ టాలంట్లకి సినిమాస్కోపులేదు.

"మీకొత్తవాళ్ళతో రిస్కు. డబ్బుగిట్టదు. అవస్థ. ఒళ్ళొంచి పనిచేస్కోరాదూ. వెర్రివాళ్ళూ సినిమాల్లో చేరతానవకపోతే. మా ప్రాణాలుపీకి లాభంఏమిటె...వాట్ నర్సూ— యూ మైరైట్స్?...అందరూ సినిమా తీస్తే చూసేవాడెవడు. హహ్హహ్హ" అన్నాడు.

'నూసుపేపరాడ్లోయేటో. సీత్తరంగా సూత్తన్నాడు మనకాసి. కసింత ఒల్లు దగ్గెరెట్టకమాటాడు బుల్లోడా!' అంది నరసు మెల్లిగా.

రాజు నిటారుగాలేచి కూచున్నాడు.

"కిడౌన్సర్. రాఫలింట్రబుల్. తరవాత, అయివాంట్ పీసు. డోంట్‌వాంట్ వార్ సార్...నా అభిమాన రచయిత వరహాల రాజు. అభిమాన ప్రొడ్యూసరుకూడా వరహాలరాజేనండి. అభిమాననటి, ఇగో, మా నరసు. డైరక్టరు ఇంకాలేదు. అభిమాన సాంగ్సు రైటరేమో వి. రాజు...ఇంకా, ఇంకేంకావాలి. గ్రేటెస్ట్ యాకర్ల పేర్లు... ఇపుడే కాదులెండి. రేపురండి. కాంట్రాక్టులు రేపు పంతకాలవుతాయి. అపుడు టెలిఫోన్ కొడతాను...రాసుకోరేం ఇవన్నీ? పెన్నూ కాయితం తెచ్చుకోలేదా? ఏవి న్యూసు పేపరయ్యా నీది."

ఆవచ్చిన పెద్దమనిషి వెనక్కి చూశాడు. ఎవరూలేరు.

'మీరు తిడుతున్నది నన్నే? అన్నాడు.

'నిన్నే. నువ్వు పేపర్లవాడివి కాదా?'

'కాదు'

'అయితే నేనూకాదు'

'మీరు పేపరువాడని నేను అనలేదండి'

'అదికాదు. నేను ఇందాకనించీ నీతో మాటాట్టం లేదూ అంటున్నా'

'మరి ఎవరితో మాటాడుతున్నారు?'

'ఎవరితో నూలేదు. అసలు మాటాటమే లేదు. నేను నిదరోతున్నాను. అయామ్ స్లీపింగ్.'

'అందికే వచ్చానండి మిమ్మల్ని లేపుదామని'

'ఎవరునువ్వు అలారం టైంపీసువా. సుడిమో గంటవా? తూతూ బాకావా? హూవార్ యు? ఇక్కడ నీకేంపని?' అని కోప్పడ్డాడు రాజు.

'క్షమించండి నేను అసిస్టెంట్ డైరక్టర్ని. 'పైవారం మరోకథ'లో వాణ్ణి. రెండ్రోజులనుంచి మీకోసం చూసి, చూసి, ఇవతలికి వచ్చేశాను మిమ్మల్ని తీసుకువెళ్దామని. యువర్ స్టోరీ ఈజ్ నాట్ మూవింగ్. తమరికవి కదలటంలేదు. నాపేరు రాయుడు, అని సవినయంగా మనవిచేశాడు. రాయుడు.

'దానికి నీకూ సంబంధంఏమిటి. చెప్పు. లేపోతే డొక్క చీల్చేస్తా' అన్నాడు రాజు ఉద్రేకంగా.

నరసు కంగారుపడి, 'ఇదేటిది మద్దిన? ఆడెవడో నేనెరగను. నేనెవడో—'

"అబ్బెబ్బే నీసంగతి గాదు నర్సూ. దానికీ నీకూ అంటే, నాకథ కదలడానికీ, వాడిపేరు రాయుడు అవడానికీ సంబంధం ఏమిటీ అంటున్నా. అంతే."

రాయుడు వినయంగా నవ్వాడు. 'క్షమించండి సార్. నాకూ మీకథకీ ఇంతవరకూ సంబంధంలేదు. నేను కొత్తకథలో వాణ్ణి అని చెప్పాను గదండి. నాకు ఇందులో పోర్షను లేపోయినా, ఇది జరగట్లేదని, నేనే తెగించి వచ్చాను. తమరు దయచెయ్యాలి. షూటింగ్‌కి అన్ని సిద్ధంచేశాం. ఆర్టిస్టులు సెట్‌మీదకు వచ్చేసి తమరికోసం కాసుకున్నారు." అన్నాడు రాయుడు.

రాజా అద్దందగ్గరికి ఆశ్చర్యపోయి, తల దువ్వుకు వచ్చాడు.

'అయితే నాకథ ఎందుక్కదల్లేదు? ఎన్నాళ్ళనించి? ఇపుడు నేనవర్ని?' అన్నాడు సిగరెట్టు ముట్టించి.

రాయుడు మనవి చేశాడు. "రెణ్ణెల్ల క్రితం కాబోలు తమరు ఈ సోఫాలో కూర్చుని ఇది కలా ఇలా అన్నారు. "కాదు వల" అంటూ ఈ అమ్మడు గారు తమరి కంఠం చుట్టూ చేతులు వేశారు. ఆదరిమేనాతమరికి బోలెడు ఆస్తిఉందని, తమరు ప్రొడ్యూసరు

అనీ ఈ కథ రాస్తున్న పాసార్థిగారు హింటు కొట్టి పబ్లిసిటీ ఇచ్చారు."

తరువాత? తరువాత?" అన్నాడు రాజు

"తరవాతేంటండి. తరవాత, అంతే. మీ గుట్టు తెలిసిపోడంతో, మీ దగ్గర ఎంత డబ్బుందో అంత తెలివి తేట్లూ, కరేజీ, ఇంకా బోల్డుటాలంట్లూ ఉన్నాయని మేం పసిగట్టేశాం అండి. మీకు సిల్కు షరులూ, వాచీలు కోట్లు కుట్టించాం. మీ ఫాషన్ చాలా బాగుందని.మిమ్మల్ని ఇమిటేట్ చేసి,మీలాగే మేమూ కుట్టించుకున్నామండి. ఎలాగేనా మీ అంత ఫాషను మాకెలా వస్తుంది లెండి. మీరు హాలివుడ్డు, స్విజరాండూ, సోమాలీలాండూ అన్నీ టూరుచేసి, అక్కడి సినిమా ఇండష్ట్రినీ. ఫాషన్లని మాసి స్టడీచేసివచ్చిన వారు గదా...తరవాతేమో ఐదారుగురు యూరపియన్ యాక్టర్లు-ఆడ యాక్టరసమాట వాళ్ళందరూ మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటామన్నారండి. మీరేమో లక్ష్మీనరసుగారిని తప్ప ఇంకోళ్ళని పెళ్ళాడనని చెప్పి వాళ్ళని డైవర్సు చేసేశారట."

"ఓరి బాబోయ్. అంత గొప్ప వాణ్ణా నేను, విన్నావా నర్సూ"

"ఓరి బాబోయ్ అని ఇంకో రెండుసారు కూడా అనుకోవచ్చండి మీరు మేవం ధరం మీకు వినబడేలా అంటూనే ఉన్నాం వచ్చె కథలో. మీరు అక్కడికి రాః వినబళ్లేదు."

"ఎందుకు రాలేదు నేను. కారు లేదా నాకు? డ్రైవరు సెలవుపెట్టాడా. కాల్ షీటు ఇవ్వనన్నాడా?" అన్నాడు రాజు కోపంగా.

"అది కాదండి ఆ పాసార్థి తోలుకెళ్లాల మిమ్మల్ని —"

"ఏడి వాడు? ఎక్కడున్నాడు..."

"ఆవతలి కథలో ఉన్నారండి. మిమ్మల్ని తీకేసుకు రమ్మన్నారు.

"ఏం పొగరు"

"మరేండి వారికి ఒళ్ళు పొగరెత్తింది స్వల్పంగా! కానీ గటిగా అనమాకండి ఆయనేగద మీకు డబ్బుగట్రా సప్లయి చేశాడు."

"ఏడిశాడు వాడిబొంద...ఐనా మనలో మనమాట ఎంతేం ?"

"లక్షున్నర ఉంటుందని హింటు కొట్టాడండి"

"ఓరి బాబోయ్"

"మరేండి ఓరి బాబోయే. ఆఖరిమేనా తవరికి ఇంటలిజెంట్స టెయిలరింగ్ షాపులో గుడ్డలూ అవీ కుటించాం. ప్రొడక్షను పెట్టించి, బల్ల,ఫాను, బెల్లు, మరతలు పుకొని తెచ్చాం. మీరిపుడు పెద్ద ప్రొడ్యూసరు."

"ఓరి బాబోయ్. పెద్దడైరెకర్ని కావా?"

'పెద్ద డైరెక్టర్లుకూడా నండి'

'పెద్ద యాక్టర్ని ?'

'మరేండి పెద్ద యాక్టర్ని కూడా'

"ఇంకా, పెద్ద యాక్ట్రిస్సుని—అదొద్దులే. ఇంకా పెద్దవేమేంగా ఉండొచ్చు?"

'అన్నీనండి పెద్దరైటరు, లైటరు, టెలరు, పైటరు, డ్రైవరు, రైషరు, రీడరు, డీలరు, లీడరు ఎదపడితే అదేనండి.'

'సార్ వాల్యూ చాలాఉందా !'

'బోల్డు'

'అయితే, నేను రేటు పెంచొచ్చుగా,'

'ఒద్దండి- యాక్టర్లు వాళంతట వాళ్ళే పెంచేశారు.—'

'నాన్సెన్స్- వాళ్లు పెద్దవాళ్లైతే, రేటు ఎలా పెంచుతారో నేను పెద్ద ప్రొడ్యూసర్ని ఐనకొద్ది, వాళ్ళ రేటు అలాగే దించుతాను. చిన్న పొడ్యూసరు లక్షవేలిస్తే పెద్దవాడు యాభై వేలివ్వాలి- అంతేనా ?'

'అంతేనండి కాని, నెస్టు పిక్చరులో అలా బేరం చేద్దాం ఇపుడు వాళ్ళ రేట్లకే అందర్నీ బుక్ చేసేశాం. అందుకని వదిలెయ్యండి. అదేనా డిస్ట్రిబ్యూటరు ఇచ్చుకుంటాడు. మన సొమ్మేంపోయె. వాళ్ళని కూడా బాగుపడనియ్యండి."

"వెరిగుడ్ పడనీ ఈ సారికి. అయితే ఇపుడు మనం పిక్చరు తీస్తున్నాంకదు? పేరేమిటి ?"

'ప్రొడక్షన్ నెంబరు వన్ సార్'

'స్టోరీ ఏమిటి ?'

రాయుడు, రాజు కళ్లలోకి పరిశీలనగా చూసి,ఫక్కున నవ్వాడు. "పిచ్చరు తీయ్యకుండా, స్టోరీ ఏమిటండీ. మీరు మరీ వెటిగా మాటాడుతారు! భలేవారే" అనేసరికి నవ్వు పెబ్లుకిపోయింది. విరగబడి నవ్వసాగాడు.

'కట్' అన్నాడు రాజు కోపంగా.

'లైట్సాఫ్' అని గావుకేక పెట్టాడు అసిస్టెంట్ డైరెకర్ రాయుడుఅలవాటుకొద్దీ కునికిపాటుపడుతున్న నర్సు తుళ్లిపడింది.

"అబ్బ. యంత కేకేసినావు. నీజిమ్మడ. సచ్చినోడా" అని గొణుక్కుంది.

రాజు సిగుపడిపోయాడు తన తెలివి తక్కువకి "సారీ. బ్రదర్. ఇపుడే నిద్రలేచాను. అందులోనూ రాత్రి సెకండ్ షో కెళ్లాను. కాసిని అయిడియాలకోసం...ఏదో మాట జారింది ... అసలు నా అయిడియా ఊరికే కాంప్సు బుక్సకి స్టోరీ రాశారా అని అంతేగాని పిక్చరు తియ్యకుండా స్టోరీ తయారు కాదని, ఆమాత్రం తెలీదూ?"— అన్నాడు ముసిముసినవ్వులు నవ్వుతూ.

రాయుడు స్థిమితపడాడు. 'చెప్పలేండి... కాని ఓటి చెబుతా. మిమ్మల్ని పూర్వాశ్రమంలో అందరూ యూస్లెస్ అన్నారందుకే. అనుభవం లేదుగదా.'

'పూర్వాశ్రమా? అదేమిటి? వాడెవడు?' అన్నాడు రాజు.

"పూర్వం మీరు ఎవరండీ...ఉత్తిన్యూటాలంటేగదా. కొత్త యువకులు. అప్పుడు మీదగ్గిరేమున్నాయి. (రేకు) పెట్టే, (సత్తు) చేడా ఓజతచొక్కా లాగు,ఆకలూ, కాసిని ఆశయాలూ, వేస్టుపేపరూ అంతేగా. పాసార్ధి చెప్పాక నేగదా మీ మెరిటు మాకు తెలిసింది. అపుడేకదా. హారి నీఇంత 'గొప్ప' వాణ్ణి అలా అన్నామే అని నాలిక్కరుచుకున్నాం...సర్లెండికాని, స్టుడియోకి బయల్దేరండి' ఆర్టిస్టులంతా కాసుకుని వుంటారు"

రాజు గంభీరంగా ఇంకో సిగరెట్టు ముట్టించి, 'కానీ. రిహార్సల్సు పూర్తి అయేసరికి అక్కడికి చేరుకోలేమా' అన్నాడు.

విక్రమార్కుడి మార్కు సింహాసనం

రాయుడు, వులిక్కిపడి, తల పైకెత్తి చూసి పగలబడి నవ్వాడు. "ఏమన్నారు... రిహార్సల్సా?... రిహార్సల్సే నా మార్కు దిక్కా... షార్. మీరు చెప్పినట్లు ఈ రెండు అయిడియాలూ—ఏది స్టోరీ, రిహార్సిల్సు అయిడియాలు రెండూ సినిమా పేపర్లకి ఇస్తే, కళ్ళకద్దుకు బొమ్మలుకట్టి, లేదా బొమ్మలు ఇచ్చి పబ్లిసిటీ ఇస్తారు అన్ని దేశాల్లోనూ గూడా. నాకు, పదో పరకో దొరుకుతుంది. ఇవ్వమంటారా?

"ఎలా రాయొచ్చో శాంపులు చెప్తా అని గబగబ న్యూసు రాశాడు రాయుడు: హెడ్డింగు: నేటి నిర్మాతలస్థితి: దానికిందనే ఇంకో హెడ్డింగు. ఒక అమాయిక నిర్మాత బూజు భావాలు. దానికింద: ఈనాడు ఫిలిం ఫీల్డులోకి చాలామంది ప్రొడ్యూసరు ఎంటరయి పోతున్నారు వీరికి ఫిలిమ్మేకింగు గురించి ఏ బీ సీ డీలు గూడా తెలీకని షేర్ చేసి చెప్పొచ్చు. (అప్పచ్చిలాగ- ఇది హూల్మొరు లెండీ) రీసెంట్ గా ఏస్ ప్రొడ్యూసరు 'డాన్' గారు ఇచ్చిన స్టేటుమెంటులో అయిడియాలు చిత్తగించండి.

"ఈ నిర్మాత మాత్రుడికి, పిక్చరు కంప్లీటు కాకుండానే స్టోరీ ప్రిపే (తయా) రవాలిట. కనీసం పిక్చరు ఏ సబ్జెట్టు (పెసరట్టు లాగ) గురించో రఫ్ అయిడియా ఏనా ఉండాల్ట. (డాల్డాలాగా).

"ఇంతేకాదు. షూటింగ్ స్టార్ట్ కాడానికి ముందు రిహార్సిల్సు అనేవి వేస్తారని ఈ వెర్రిబాగుల నిర్మాత ఇనోసెంట్ అయిడియా - ఇలా బూజుపట్టిన భావాలవారు (అవాల్లాగ) నేటి మన నిర్మాతలు.

"ఎలా ఉందండి ఈ అయిడియా?" అన్నాడు రాయుడు ఒగురుస్తూ.

'ఏడిపినట్టుంది. ఇదిగనక ఎవడికేనా తెలిసిందో, నా కంపెనీలో నేకాదు ఏ కంపెనీలోనూ నీకు పుట్టగతుల్లేకుండా చేస్తా. కబర్దార్.' అన్నాడు వరహాలరాజు కసిగా. అని, కావలిస్తే ఆ అయిదో పదో నేనే యిస్తా. తీసుకో అని బ్రాకెట్లో చెప్పి, ఇంగ్లీషులో నవ్వాడు. ఐదో పదో కాదండీ పదో పరకో దొరుకుతుందన్నాను అని సరిదిద్దాడు రాయుడు.

తిరవాత ఇద్దరూ మరోవారం వచ్చే కథలోకి బయల్దేరారు. ★

(మరోవారం వచ్చేకథ)

న్యూఢిల్లీ లేఖ

ప్రధాని నెహ్రూ సంకల్ప వికల్పాలు

[ఈ లేఖ మీకు చేరేనాటికి ప్రధాని నెహ్రూ పదవీ విరమణ జరిగితీరుతుందేమోనని అందరూ భావించారు. కాని, సహచరుల, మిత్రుల అభ్యర్థనలను పురస్కరించుకొని వారు తమ ఉద్యోగ విరమణ ఉద్దేశాన్ని విరమించినట్లు ప్రకటించారు. —సం.]

“అలసిపోయాను — అవశ్యం కొంత విశ్రాంతి కావాలి” అన్నారు ప్రధాన మంత్రి నెహ్రూ. ఈ వారం పొడుగునా రాజధానిలో ఎవరినోటివెంట వినపోయినా ఇదే ప్రస్తావన. రాష్ట్ర ముఖ్యమంత్రులకు కొద్దివారాల క్రితం మామూలుగా వ్రాసే ఉత్తరాలలో తమ మనోగత భావం ఏవిధంగా వున్నదీ చూచాయగా తెలియజేస్తూ ఈ ముత్యమంత మాటా బయటపెట్టారు. తమలో ఒకవిధమైన విసుగూ, అలసటా బయలుదేరినట్లు వ్రాశారు. ప్రధాని నెహ్రూ వ్రాసిన ఈ విషయం పూర్తిగా బయటపడిందో లేనేలేదో చిలవలు పలవలు చేరుస్తూ పత్రికలలో రకరకాల ఊహాగానాలూ చెలరేగాయి. ఇంకేముంది రైటిస్టులు ఏదోవిధంగా భారత ప్రధానామాత్య పదవినుంచి పండిత్ నెహ్రూను త్రోసి రాజనడానికి ప్రయత్నిస్తున్నారని ఊహించేవరకూ వెళ్లాయి ఈ ఆరోపణలు! ఇంతలోనే ఏదో పుట్టిమునిగినట్లు జయప్రకాశ్ నారాయణ్ ఒక ప్రకటనచేశారు. భారత ప్రధానమంత్రి పదవినుంచి పండిత్ నెహ్రూ తప్పుకోవాలనీ ఆస్థానంలో ఆయనే తనకు ఇష్టంవచ్చిన మరొక వ్యక్తిని ఏర్పాటు చేసుకోవచ్చుననీ, ఈ ప్రకటనలో జయప్రకాశ్ సలహా చ్చారు.

కాననూర్‌లో ఏప్రిల్ 27-వ తేదీన ప్రసంగిస్తూ కార్యభారంనుంచి తప్పుకొని విశ్రాంతి తీసుకోవడమన్నది తమ విషయంలో అసంభవమన్నట్లుగా ప్రధాని నెహ్రూ విశదీకరించారు. క్లిష్టసమస్యలు ప్రజలను యథాప్రకారం ఎదుర్కొని బాధిస్తున్నంతకాలం వాటికి దూరంగా వైదొలగి



విశ్రాంతి తీసుకోవాలన్న భావానికి తాము విముఖులైనట్లు ఆ సభలో తెలియజేశారు. ఈవిధంగా విశ్రాంతి తీసుకుంటే లోగడ కొన్నేళ్ళక్రితం ప్రజలకు చేసిన వాగ్దానాలగతి ఏమవుతుందో ఆలోచించారా అని హెచ్చరిక చేశారు. ఆనాటి వాగ్దానాలు నెరవేరనంత కాలం కలలో కూడా విశ్రాంతి మాట తలపెట్టడానికే వీలులేదన్నారు. నవభారత నిర్మాణ సమరం నుంచి తప్పుకోవడం అసంభవమన్నారు.

ఆ తర్వాత, సరిగా రెండురోజులకే రాజధానిలో జరిగిన పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఇదే విషయాన్ని ముచ్చటిస్తూ ప్రధాని నెహ్రూ ఈవిధంగా అన్నారు: “నాలో ఏదో స్తబ్ధత వచ్చిందనీ, ఒకేవిధమైన విశ్రాంతీ, ప్రశాంతతా కావాలనీ ఎందుకనుకుంటున్నాను? ప్రధానామాత్య పదవిలో విశ్రాంతి అన్నది మృగ్యం. ఈ పదవీ బాధ్యతా నిర్వహణమన్నది ఎడతెరిపి లేనిది; నిరంతరమైనది; కొంతకాలం పాటైనా ఈ దైనందిన నిరంతర బాధ్యతల నుంచి వైదొలగి స్వేచ్ఛగా సాధారణ భారతీయ పౌరుడిలా వుందామని అనిపిస్తున్నది.” ముందు ముందు మహత్తరమైన కార్యభారాన్ని నిర్వహించవలసి వున్నది కాబట్టి, అపరిమితమైన బాధ్యతలతో కూడిన ఈ పదవీ కార్యక్షేత్రంనుంచీ తప్పుకుంటే, భవిష్యత్కార్యభారనిర్వహణకు అవసరమైన శక్తి సామర్థ్యాలను సమకూర్చుకోడానికి వీలుంటుందేమోనని కూడా భావిస్తున్నట్లు నెహ్రూ తమ సహచరులకు తెలియజేశారు.

దైనందిన27 వ తేదీ ప్రసంగంలో పదవీవిర అసంభవమనిస్పష్టీకరించిన ప్రధాని నెహ్రూ ఏప్రిల్ ఏప్రిల్ 29 వ తేదీ వచ్చేసరికల్లా కార్యభారంనుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లు ప్రకటించవలసిన అగత్యం ఏమి వచ్చింది? రెండంటే రెండు రోజుల వ్యవధి ప్రధాని నెహ్రూ దృక్పథంలో ఇంత పెద్ద మార్పు రావడానికి కారణమేమై వుంటుంది? కాంగ్రెస్ పార్టీలో క్రమక్రమంగా ఏర్పడుతున్న అవకతవకలూ, అయోమయపరిస్థితులు ఈ మార్పుకు ఎంతవరకు కారణమై వుంటాయి? కాననూర్ సభలో అంతకు రెండురోజుల క్రితం ప్రస్తావించిన పాత వాగ్దానాలమాట ఏమైపోయినటు?

కాంగ్రెస్ పారీ అయోమయపరిస్థితులకు తాజానిదర్శనంగా ఒరిస్సా మంత్రివర్గ వ్యవహారాలనే చెప్పవచ్చు. ప్రతిపక్ష సభ్యులు ముగురిని అక్కడ అరెస్టు చెయ్యడమూ, హైకోర్టు ఉత్తర్వుఅయ్యేవరకూ ఆ ముగ్గురినీ జామీనుమీదకూడా విడుదల చేయడానికి నిరాకరించడమూ జరిగింది. అక్కడ జరిగిన ఈ దురాగతాన్ని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమన్నారాయణ్ పూర్తిగా బలపరిచాడు. ఒరిస్సా ముఖ్యమంత్రి హరికృష్ణ మెహతాబ్‌ను టెలిఫోన్‌మీద పిలిచి ఆయన ఏవిధానాన్నైనా యథేచ్ఛగా అనుసరించవచ్చుననీ, కాంగ్రెస్ అధిష్ఠానవర్గ అండ

శ్రీకృష్ణ
[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ లేఖ

దండలు ఆయనకు పూర్తిగా లభ్యమవుతాయనీ శ్రీమన్నారాయణ్ అభయహస్తమిచ్చాడు! ఇదేలాంటి సంఘటన కేరళలో జరిగిందనుకోండి! ముగ్గురు ప్రతిపక్ష సభ్యులను (అంటే కాంగ్రెస్‌వారిని) అక్కడి ప్రభుత్వం అరెస్టుచేయించి, జామీను నిరాకరిస్తే శ్రీమన్నారాయణ్ ఏవిధంగా వ్యాఖ్యానించివుండేవాడు? జన్మతః ప్రజాస్వామ్యవాది అయిన ప్రధాని నెహ్రూకు ఈ ఒరిస్సా సంఘటనలు, కొంతమంది కాంగ్రెస్ వాదుల చేష్టలు మనోవేదన కలిగించి వుంటాయంటే అందులో ఆశ్చర్యమేముంది!

మరికొంత విశాలదృష్టితో చూసినప్పటికీ, పంజాబు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మొదలైన ఇతరరాష్ట్రాల కాంగ్రెసు వ్యవహారాలుకూడా ఏమంత సజావుగా లేవనే చెప్పాలి. పంజాబు రాష్ట్ర వ్యవహారాలు నానాటికీ శృతిమించి రాగాన పడుతుంటే, అక్కడ ఏదో ముంచుకు పోయినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు డెబర్ దక్షిణాపథ పర్యటనకు వెళ్లాడు!

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసువాది జి.పి గుప్త ఓటమికి అక్కడి కాంగ్రెసువాదులే కొంతమంది సంతోషంతో చంకలు ఎగరేశారు! ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసువాదుల నెదుర్కొన్న ఘోర పరాజయానికి కారణాలను వ్యాస్ విచారిస్తున్నారు. ఈ విచారణఫలితంగా కొంతమంది హేమాహేమీలకే దిమ్మతిరిగే దెబ్బ తగలవచ్చు.

ఇక పోతే పార్లమెంటు వ్యవహారం. పార్లమెంటులో కాంగ్రెసువాదులకే ఒకరిని చూసే ఒకరికి పడడంలేదు. ఎప్పుడెప్పుడు అవకాశం దొరుకుతుందా కొంతమంది మంత్రుల ధోరణ్ని ఎప్పుడెప్పుడు కడిగేద్దామా అని వీరు కాచుకు కూచున్నారు. అర్థిక మంత్రి పదవినుంచి కృష్ణమాచారి రాజీనామా, హెచ్. ఎం. పటేల్, జి. ఆర్. కామత్ ప్రభృతులపైసాగుతున్న విచారణ ఈ విధంగా మంత్రులను దుయ్యపట్టడం మూలాన ఏర్పడిన పరిణామాలే. ప్రతిపక్ష సభ్యులకు కండ్ల పండుగయ్యేలా కాంగ్రెస్ వాదులు పార్లమెంటులో ఒకరి నొకరు ఈ విధంగా దులిపేసుకోవడం తప్ప మార్గాంతర మేమీలేదా అన్నదే ప్రశ్న?

ఐదేళ్ల క్రితం కాంగ్రెస్‌వాదులలో ఒక విధమైన క్రమశిక్షణా, కార్యసాధనకు ఏకైక దీక్షా, పట్టుదలా వుండేవి. ఇప్పుడవన్నీ ఎలా మాయమైపోయాయో పోయాయి. ఈ వినూతన పరిణామానికి ప్రతి ఆరునెల్లకీ ఒకసారి జక్కాక తుకడీని కేంద్ర మంత్రి మంత్రిమండలిలోకి తీసుకోవడం కూడా పెద్ద కారణమై వుంటుంది. వినయ విధేయులతో కాంగ్రెస్ లక్ష్యాలకు కట్టుబడి సంచరించే కాంగ్రెస్ పెద్దమనుషులు మంత్రి పదవులకు నోచుకోరు! అదే నానాఅల్లరీచేసి, నలుగురినీ రచ్చకీడ్చే చాకచక్యం వున్నవారికి ఇట్టే ఏదో ఒకపదవి వచ్చేస్తుంది!

దేశఆర్థికపరిస్థితులుకూడా ఏమాత్రంఆశావహంగా లేవు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వ్యవహారమంతా ఒక పెద్ద గంద్రగోళంగా తయారైంది. దాదాపు 24 లక్షల ఎకరాలకు కోటకు కోట్లు ధనం ఖర్చుపెట్టి నీటి పారుదల సౌకర్యాలు కలిగిసే ఆ సౌకర్యాలను ఉపయోగించుకునే నాధుడే లేకపోతున్నాడని అధికారప్రకటనలే ఒప్పుకుంటున్నాయి. ఇంతేగాక, ద్వితీయ ప్రణాళిక వ్యయానికి గాను కేంద్రప్రభుత్వం నానా యాతనలూ పడి దాదాపు 800 రూపాయల అదనపు ఆదాయాన్ని చేకూర్చుకోగలిగితే, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థంలేని సాకులన్నీ ఏకరు పెడుతూ చేతులు ముడుచుకొని కూచుంటున్నాయి! ఈవిధంగా ద్వితీయ ప్రణాళిక జయప్రదమైతీరుతుందని గంభీర ప్రసంగాలు చెయ్యడంతప్ప క్రియారూపంలో ఏమీ సాధించలేకపోతున్నారు. ఈ కారణాలవల్ల ద్వితీయప్రణాళికను ప్రభుత్వరంగంలో మొదట రు 4800 కోట్ల ఖర్చు అంచనావేస్తే అది రూ 5200 కోటవరకూ పెరిగింది. ఏది ఏమైనాసరే ఈఖర్చు 4800 కోట్లకు మించకూడదని ఇదివరకే నిర్ణయించారు. ఇప్పుడు దీన్ని 4200 కోట్లకు మళ్లీ కుదించబోతున్నారు. ప్రజలవద్ద ఋణసేకరణ ద్వారా 600 కోట్లు, చిన్న మొత్తాల పొదుపుద్వారా 425 కోట్లు, విదేశాలసహాయంద్వారా, 1100 కోట్లు, కొత్తనోట చెలామణీద్వారా 1200 కోట్లు అదనపు పన్నులద్వారా 100 కోట్లు ద్వితీయ ప్రణాళికు సేకరించాలని మొదట అనుకున్నారు. ఒక్క కొత్తనోట్లు అచ్చు వేయటంతప్ప మిగతా అంచనాలన్నీ కేవలం అంచనాలుగానే మిగిలిపోయాయి. విదేశాలు ఇచ్చే సహాయంక్రింద ప్రణాళికలో మొదటి మూడేళ్ళకూ 443 కోట్ల ధనం లభ్యమవుతున్నది. అదనపు రాబడి అత్యవసరమైనప్పటికీ, మద్యపాననిషేధం రద్దు చేయడానికి గాని ఉప్పుపన్నును తిరిగి ప్రవేశపెట్టడానికి గాని ప్రభుత్వం వెనకాడుతున్నది. ఇందుకు కొన్ని పాతసిద్ధాంతాలుఅడ్డుపడుతున్నాయి. ఇక పోతే రాష్ట్రాలు భూమిశిస్తును పెంచడానికి నిరాకరించాయి. తక్కావీ ఋణాలను వసూలు చేయలేకపోతున్నాయి; భూమిమీద అభివృద్ధిపన్ను వసూలు మాటే తలపెట్టడం లేదు.

కేంద్రప్రభుత్వం ఇప్పటికేప్రత్యక్షపన్నుల విధింపుకువున్న పద్ధతు లన్నిటినీ దాదాపు అమలు జరిపివేసింది. ఎగుమతి దిగుమతి పన్నులను మరొకవరస పెంచాలనే ఉద్దేశం లేకపోలేదు. ఈ సుంకాలను పెంచితే, జీవ వ్యయం పెరిగిపోతుంది; అధిక వేతనాలకు ఆందోళన ప్రారంభమవుతుంది. ఈ వేతనాలను ఒక స్థాయిలో స్తంభింపజేసే నేతప్ప సుంకాల పెంపకంవల్ల ప్రయోజనం వుండదు.

ఈ గొడవలన్నిటివల్లా ప్రధాని నెహ్రూకు విపరీతమైన విసుగూ చిరాకూ వేసినవంటే ఆశ్చర్యమేముంది? స్వతంత్ర భారతదేశాన్ని వివిధ రంగాలలో సమున్నత స్థాయికి తేవాలనే పట్టుదలతో తన సర్వశక్తి సామర్థ్యాలనూ ధారపోస్తున్న వ్యక్తి ఒక పండిత్ నెహ్రూ తప్ప దేశంలో మరెవరున్నారు? తనకళ్ళముందే కాంగ్రెస్ మహాసౌధం బీటలువాసిపోతుంటే నెహ్రూమాని బాధపడకుండా వుండగలడా?

* * *

ఢిల్లీ పురపాలక సంఘానికి ప్రారంభోత్సవం జరపడానికి రాష్ట్రపతి ప్రభుత్వ లాంఛనాలతో గుర్రపుబగ్గీమీద చాందినీ చౌకు వచ్చారు. భారత రాజ్యాధిపతి ఈ విధంగా చాందినీచౌకుకువచ్చి 46 ఏళ్లయింది. 1912 లో లార్డ్ హార్డింజి చాందినిచౌకుకు ఈ విధంగా వచ్చాడు. అప్పుడే ఆయనమీద బాంబు ప్రయోగం జరిగింది. ఆనాటి సంఘటన విషయమై లార్డ్ హార్డింజి ఈవిధంగా వర్ణించాడు:

"ఉదయపు వేళ. బహు ప్రశాంతంగా వుంది. ఏనుగులు బారుతీరి ఒకదానివెంట ఒకటి నడుస్తున్నాయి. క్వీన్స్ గార్డెన్స్ దాటాము. అక్కడ జనాన్ని ఎవరినీ చేరనివ్వలేదు. మరి కొన్ని నిమిషాలలో నే చాందినీ చౌకులో ఏనుగుల బారు ప్రవేశించింది. అక్కడ జనం తండోపతండాలుగా చేరివున్నారు. మూడు వందల గజాల దూరం వెళామో లేనేలేదో, బ్రహ్మాండమైన ప్రేలుడు వినవచ్చింది. నే నెక్కిన ఏనుగు ఠపీమని ఆగిపోయింది. నా శిరోకవచం ఎగిరి రోడ్డుమీద పడిపోయింది. వెనుకకు తిరిగి నే కూచున్న అంబారీవేపు చూశాను. ఏదో పసుపుపచ్చని పొడి పడివుంది. దెబ్బలు తగలలేదుకదా అని నా భార్య నన్నడిగింది. ఎవరో వెన్నుమీద ఒక్క చరుపు చరిచినట్లు అనిపించిందనీ, కుతకుత ఉడికిపోతున్న వేడినీళ్ళు మీద కుమ్మరించినట్లయిందనీ చెప్పాను. వెనుకవేపు చూసి గాయాలు తగిలాయని నా భార్య చెప్పింది. వెనుకవేపున ఛత్రం పట్టుకొనివున్న నౌకరు చనిపోయాడు." ఇది ఆనాటి గాథ! సరిగా అప్పటికి సంవత్సరంక్రితం 1911 లో ఇంగ్లండురాజు ఎర్రకోటనుంచి పెద్ద ఊరేగింపుతో ఇదే విధంగా బయలుదేరి చాందినీ చౌకుగుండా వెళ్లాడు. అప్పుడు ఏవిధమైన దుస్సంఘటనా జరగలేదు. ఆనాటి పటాటోపమే వేరు; ఈనాడు రాష్ట్రపతి సాగించేవి అతి నిరాడంబరమైన యాత్రలు. ★

పురుష హృదయం

శ్రీ జయంతి
శ్రీ రామమూర్తి

"నీ ఉత్తరం చేరింది. మీరు డేహ్రాడూన్ వస్తున్నారని తెలిసి నేనూ, మా వారూ బ్రహ్మానందపడ్డాం. ఉద్యోగపు ఇబ్బంది గాని, ఢిల్లీకి డూను ఎంతదూరం? ఆరునెలల కొకసారా మనం కలుసుకోడం? పోనీలే, ఇప్పటికయినా అదృష్టవంతులం. డ్యూటీ పేరుమీదైనా మీ రిక్కడికి వస్తున్నారు.

మీరాక గురించి విన్నప్పటినుంచీ 'ఎప్పుడు కలుసుకుంటామా' అని ఒకే తహతహ బయలుదేరింది నా మనస్సులో. అన్నం రుచించదు. కంటికి కునుకు రాదు. ఇంకెంత? వారంరోజులు కళ్లు మూసుకుంటే ఇట్టే తిరిగి వస్తాయి. అయితే ఒక్క మాట! నువ్వు తప్పు పట్టుకోనంటే రాస్తాను తారా! ఈ మధ్య మావారికి వొంట్లో బొత్తిగా బాగుండడము లేదు. లోపలిజ్వరంతో చిక్కి శల్యమై పోయేరు. ఎన్ని మందులు వాడినా గుణం వెంట్రుకవాసికూడా లేదు. మా ఆదాయంలో సగం వారి మందులకే అయిపోతూంది. అస్తమానం వారిదగ్గరే కూర్చోవాలి నేను. గంటగంటకీ మోతాదు లందించాలి. యీ కారణాలవల్ల మీ బస శేషాచలంగారి యింటిలో ఏర్పాటు చేస్తున్నాం. వాళ్లకి మాలాగ బెంగలేమీ లేవు. పుష్టీ, తుష్టీ, పెద్దయిల్లూ, పనిమనిషీ - అన్ని హంగులూ వున్నాయి. అక్కడదిగినా మీకు మాయింటవున్నట్లే. అన్నియేర్పాట్లూ మేమే చెప్పి చేయిస్తాం.

నీ ప్రాణప్రియ
"తార"

తా॥ క॥ మీరువచ్చేటప్పుడు స్టెయిన్‌లెస్ స్టీలుది పులుసు బొప్పెళం ఒకటి తేవలెను. అది యిక్కడ దొరకదు కాబట్టి మరచిపోవద్దు."

ఉత్తరం మడిచి తిరిగి భార్య కందించేడు రామారావు.

"ఏమంటారు?" అంది లత.

"ఏముంది - సరే. శేషాచలమూ నామిత్రుడేగా. వాళ్లింట్లోనే దిగుదాం" అన్నాడు రామారావు.

"దిగవచ్చుననుకోండి, కాని తారదగ్గర వున్న చనువు నాకు కమలదగ్గరవుందా మరి? ఆమె అదోరకం మనిషి." అని నసిగింది. రామారావు దీర్ఘంగా నిట్టూర్చేడు. ఆ నిట్టూర్పులో అర్థం "ముఖప్రీతి కబుర్లు చెప్పేకంటే ముభావంగా వుండడమే నయం" అని.

రామారావు తిన్నగా ప్రక్కగదిలోకి వెళ్ళి, పేపరులో తలదూర్చేడు. విశ్వాసరావు కిచ్చిన వంద రూపాయలూ అతనికి జ్ఞాపకం వస్తున్నాయి. నిజానికి రామారావు విశ్వాసరావుని పూర్తిగా ఎరుగును. అతనికి మనసులోని మార్దవం కన్న పెదిమెలమీది తీపి ఎక్కువ. అంతకన్న రెండాకు లెక్కువ చదివింది అతని గృహిణి తార. కాని, తనభార్య లత అమాయకురాలు. ఎంత తేటతెల్లంగా చెప్పినా ఆమె గ్రహించలేదు. అందువల్లనే అడిగిన తక్షణం పెట్టెతీసి ఋణం వున్నట్లు—ఒకటికాదు, రెండుకాదు, వందరూపాయలు యిచ్చింది ఆ రూపాయలు చేజారి ఆరునెల్లయిందే గానీ, అవి తిరిగి ఎప్పుడొస్తాయో ఆ బ్రహ్మదేవుడు కూడా చెప్పలేడు! పోనీ, సంయోగవశాన ఏదో 'టూరు' తగిలింది—నాలుగురోజులు వాళ్లింటో బస చేస్తే — కాస్త కూసో సరిపోయిందని సంతృప్తి పడవచ్చుననుకుంటే, దానికి ఎదురుబందం ఈ వుత్తరం ఒకటి. రామారావు ఒక్కసారి చిటికవేసి ఆవులించేడు. అతనికి శేషాచలమూ, అతనిభార్య కమలా జ్ఞాపకం వస్తున్నారు. వాళ్ళది ఎంత హుందాతనం, ఎంత మర్యాద, ఎంత ఆత్మవిశ్వాసం! వాళ్ళని తలుచుకున్నంత మాత్రాన్నే మనస్సులో సదుద్దేశాలు ప్రవేశిస్తాయి. వాళ్ళ వాక్కుల్లో ముఖప్రీతికి తావులేదు. వాళ్ల మర్యాదలో ప్రతిఫలానికి స్థానం లేదు!!

రైలు డేరాడూన్ స్టేషను సమీపిస్తుండగానే పరుపు చుట్టేసి లత బయటికి తొంగి చూసింది. తారా, ఆమె భర్తా ప్లాటుఫారంమీద నిలచివున్నారు. దూరప్రయాణం చేసివచ్చిన వృద్ధ యాత్రికునిలా రైలు ఉస్సురంటూ ఆగిపోయింది. తార ఒక్కపరుగున సమీపించి, లతని కౌగలించుకుని, "ఎంతగా చిక్కిపోయావు-బొత్తిగా ఆనవాలు కటలేకుండా మారిపోయావు" అంది ఆప్యాయంగా. తార చూపిన ప్రేమకి లత కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగేయి. విశ్వాసరావు టాక్సీ పిలిచి, సామాను వెనక కట్టించేడు. నలుగురూ లోపల ఎక్కి కూర్చున్నారు. టాక్సీ కారుతారు రోడ్డుమీద చల్లగా జారుతూ పోతూంది. శీతాకాలపు చలిగాలి మొహాన కొట్టి హాయినిస్తోంది.

"శేషాచలం వూళ్ళో ఉన్నాడా?" అన్నాడు రామారావు. "వున్నాడు. శలవైనా ఈ వేళకూడా ఆఫీసుకి వెళ్ళేడు. మామూలేగా" అన్నాడు విశ్వాసరావు.

రామారావు తిరిగి ప్రశ్నించలేదు. టాక్సీ వచ్చి లిట్టనురోడ్డు మలుపులో ఆగింది. లోపలనుండి కమలవచ్చి స్వాగతం చెప్పింది. ఆరోజు తారా దంపతులు కూడా అక్కడే భోజనం.

డ్యూటీలోవున్న రెండురోజులూ రామారావు వూపిరి సలుపనంత పనిలో నిమగ్నుడయ్యేడు. పిమ్మట రెండురోజులు సెలవు తీసుకుని డేరాడూన్ చుట్టుప్రక్కల చూడవలసినవన్నీ చూసివచ్చేడు భార్యతో సహా. సహస్రధారవెళ్ళి స్నానంచేసి వచ్చేడు. ముసూరీవెళ్ళి వినోదించేడు. హరిద్వారం, హృషీకేశం వెళ్ళి యాత్రికుల లిస్టులో పేరు వేయించుకున్నాడు. టపకేశ్వరం, తపోవనం రాబర్సుగుహలు టాక్సీమీద తిరిగివచ్చేడు. ఈ యంత్రాస్థలాలన్నిటికీ తారా-ఆమెభర్తా కూడా కలిసివెళ్ళేరు. శేషాచలం, కమలా మాత్రం వెళ్లలేదు. ఇంటికి వచ్చిన అతిథుల మర్యాదలో ఇసుమంతైనా అప్రమత్తత వహించలేదు. పంచభక్ష్య పరమాన్నాలు సమకూర్చలేదుగాని, యథాశక్తి అన్నపానాలు అమరించేరు. అయినా, లత మనస్సులో ఎందుకో అసంతృప్తి చెలరేగింది.

"కమలకి డబ్బే ప్రధానం-ఆమె కేసరదాలేదు. మాతోవస్తే ఆమె దర్జాకి లోటువచ్చింది కాబోలు!!" అని సాగతీసింది. తార ఆభావాగ్నికి ఆజ్యంపోసింది-" చెప్పకుంటే సిగ్గు! ఓ వూళ్లో వున్నామన్నమాటే గాని, ఏ సాయమూ ఆశించడానికి లేదు. నీకళ్లతో నీవు చూసేవు గనక సరిపోయింది. ఆ మాటే నేనంటేనా?"-అని బుగ్గలు నొక్కుకుంది.

మరునాడు ఢిల్లీ తిరిగి వెళ్ళిపోడానికి ఉద

యమే భార్య సామాను సర్దుతూండగా, "ఇప్పుడే వస్తానని" రామారావు ఒక్కడూ వీధిలోకి బయలుదేరేడు. అతడు తిన్నగా విశ్వాసరావింటికి వెళ్ళేడు. అతడు ఆ వేళ శెలవు గనక ఎండలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. మిత్రుని చూచిన వెంటనే లోనికివెళ్ళి కుర్చీ తెచ్చి వేసేడు.

"తార ఇప్పుడే తనస్నేహితులతో కలిసి ఉదయపు సినిమాకి వెళ్ళింది—లే, అలా బజారుకివెళ్ళి కాఫీ త్రాగుదాం" అంటూ విశ్వాసరావు బట్టలూ, జోళ్ళూ వేసుకు వచ్చేడు. దారిలో అతడు "నన్ను క్షమించాలి రామం. నీ వంద రూపాయలూ ఇంకా తిరిగి ఇవ్వలేకపోయేను. ఇంకో నెల్లాళ్లో మనియార్డరు చేస్తాను" అన్నాడు రామారావు ముభావంగా.

"దానికేంలే. ఆరు నెలలైనా ఆ రూపాయలు నీ కింకా జ్ఞాపకం వున్నాయి—అంతే చాలు"—

"ఎంత మాట, పరులసొమ్ము పదిరెట్లుగా చూసుకోవాలి. నా అవసరానికి తెచ్చుకున్నది, నీ అవసరానికి ఇవ్వవద్దా? పిడుగుల్లా ఆపదలు ఒకదాని వెంబడి ఒకటివచ్చి పడుతున్నాయిగాని, లేకుంటే ఏనాడో పంపివుండనా?" అన్నాడు విశ్వాసరావు. రామారావు మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు. ఇద్దరూ 'ఇండియానా'కి వెళ్ళి కాఫీ త్రాగేరు. బిల్లు విశ్వాసరావే చెల్లించేడు. ఇద్దరూ ఫల్టన్ బజారువైపు వడుస్తుండగా రామారావు "నీకు తెలిసిన మంచి బట్టలకొట్టు ఒకటి చూపించు. నా భార్యకి ఈ వూరి చీరలంటే అతిమోజు" అన్నాడు.

విశ్వాసరావు "కపూర్ అండ్ సన్సు"కి తీసుకువెడదామన్నాడు.

"వాళ్ళు నమమ్మకమైన సరుకు యిస్తారు గదా"

"అదేమిటి? నేను ఏ బట్టలుతీసుకున్నా నెల్లాళ్ళకిగాని వాళ్లకి సొమ్ము యివ్వను. ఈలోగా సరుకు నాసిగా కనబడిందో, ధర విరక్కొట్టేస్తాను" అన్నాడు విశ్వాసరావు.

"అయితే నీకు ఖాతా బేరం వుందన్నమాట కపూర్ దగ్గర"—

"ఆ" నన్నట్లు తల ఆడించేడు విశ్వాసరావు.

ఇంతలో కపూర్ దుకాణం వచ్చింది. కోరడమే తడవుగా చీరలు గుటలు గుట్టలుగా వచ్చిపడ్డవి. రామారావు ఓ పట్టుచీర పసందు చేసి ధరకటించేడు. నూటపదిరూపాయలకు వాళ్లు బిల్లురాసి చేతికిచ్చేరు చీరతో సహా. రామారావు ఏదో తెల్లబోయినట్లు కళ్ళు పెటి అటూ యిటూ చూసేడు. కోటు జేబులూ, పంట్లాం జేబులూ తడుముకున్నాడు.

"అయ్యో పర్సు తేవడం మరచిపోయేను" అన్నాడు.

షాపువాడు "పోనీ, సొమ్ముకేంలెండి. ఈ బాబు మాకు తెలుసు-ఈయన ఖాతాలో రాసేస్తాం" అన్నాడు. రామం ప్రశ్నార్థకంగా చూసేడు. విశ్వాసరావు విధిలేక తల ఆడించేడు. ఆముదం త్రాగినట్లు మొహం పెట్టి ఖాతాపుస్తకంలో సంతకం చేసేడు.

ఆ రాత్రి రైలుసేమనుకి తారా, ఆమె భర్తా రాలేదు. శేషాచలమూ, కమలా వచ్చేరు. రామారావు తమకిచ్చిన ఆతిథ్యానికి ధన్యవాదాలర్పించేడు. వంటలు అద్భుతంగా వున్నాయన్నాడు. రిపబ్లిక్ దినానికి ఢిల్లీరమ్మని మరీమరీకోరేడు. ఈ ప్రశంసలన్నింటి వెనుక 'తందానతానా' అన్నా, లతమనస్సు స్టేషనుకి రాలేదేమని కొట్టుకుంటోంది. ఆఖరి నిముషందాకా ఆమెకన్నులు తారకోరకు ఆ జనసమూహంలో వెదకుతూనేవున్నాయి.

రైలుకదిలింది. ప్లాటుఫారం దాటగానే రామారావు బెడ్డింగులు విప్పిపరచేడు. ఆ కంపార్టుమెంటులో వాళ్ళిద్దరే వున్నారు. లత ఉదాసీనంగా బయటికి తొంగిచూస్తూ "తార అల్పసంతోషి. ఆపులుసు బొప్పళానికే బ్రహ్మానంద పడింది" అంది. భర్త "ఊఁ" అన్నాడు.

"ఆమెభర్త అంతకన్న ఉత్తముడు. వాళ్ల సరదాలే వేరు. వాళ్లే వేరు. వాళ్ళ చేతికి ఎముకలేదు. ఈమాటు వచ్చినప్పుడు తప్పకుండా వాళ్ళింటిలోనే దిగాలి" అంది మళ్ళీ.


"సరే, దానికేం" అన్నాడు రామారావు గంభీరంగా. రైలుస్పీడుఅందుకుంది. ఇద్దరూ ప్రక్కలమీదవ్రాలి ఆవులిస్తున్నారు. అరనిముషంలో లత నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయింది. రామారావుకి నిద్రపట్టడంలేదు. తానెన్ని విషయాలు లతకి చెప్పకుండా దాచగలడు? కున్న పునీళ్ళనే పాలుగానూ, పాలను కున్నపునీళ్లుగానూ భావించే ఆమె అమాయకత అతన్ని కలవరపరచింది. నిద్రించే ప్రయత్నంలో అతడు గట్టిగా కళ్లు మూసుకున్నాడు. రైలు చరచరా దౌడు తీస్తూ యాత్రికులకు మైకం కలిగిస్తూంది. ఆ మైకం పొరలో మూసిన అతని కళ్లలో— కపూర్ అండుసన్సువారి గూర్ఖావాడు ఖాతా పుస్తకంతో విశ్వాసరావు ఆఫీసు గుమ్మంమీద నిలబడి వున్నాడు.

"నేను మాత్రం ఏం చెయ్యను. ఒకటా, రెండా నూరు రూపాయలు! తన తీతమెంతో వాడీ అంతేగదా. ఈ సంగతి లతకి చెప్పివేస్తాను," అనుకుంటూ లేచేడు రామారావు. భార్యమాత్రం నిద్రిస్తూనే వుంది. ఆమె పెదవులమీద చిరునవ్వు పారతాండవిస్తున్నది. "తన స్నేహితురాలి తేనెమాటలు జ్ఞాపకం వస్తున్నట్లున్నాయి" అనుకుంటూ, మెల్లగా పెట్టెతీసి తాను కొన్న సిల్కుచీర ఆమె తలగడ క్రింద పెట్టి ప్రక్కమీద వ్రాలేడు రామారావు. రైలు వేగం ఇంకా హెచ్చింది. ★

కండూతి

"సీతాదేవి"

వేణుగోపాలం తిన్నగా తిని ఇంటిపట్టున కూర్చుంటే పోయేది. కాని వేణుగోపాలం కూర్చోలేదు. ఏదో వ్యాపకం లేనిదే అతనికి తోచదన్నట్లు దేంట్లోనో తలదూర్చి బాధపడ్డాడు చివరవ, ఇతరులు వద్దన్నా. ముందే చెప్పాడు వాళ్ళ తండ్రి రఘుపతి. "అబ్బాయీ! గ్రామీణ వ్యవహారాలు నీకు తెలియవు. ప్రజాసేవ అంటే కాడూ, బొంగరమూ లేని గోచీపాత రాయుళ్ళకు చెల్లిందికాని నీకూ, నాకూ కాదు. పైగా ప్రజాసేవను, ప్రజా సేవకులను అర్థం చేసుకోలేని ఈ రోజుల్లో ప్రసిడెంటుకు పోటీచెయ్యడం గ్రామోద్ధరణకట్టి సేవకుడు స్వచ్ఛంధ సేవకుడు అని ఎవరూ అనుకోరు. రత్నాలు చెట్టును దులుపుకొని, సంచుల్లోకి ఎత్తుకుందామని వచ్చాడనుకుంటారేగాని. పైగా ఈ విషయం వదిలై. మనకి ఇంతో, అంతో ఉంది. ప్రతీ చందావిషయానికీ, నీవు మార్గదర్శకుడవు కావాలి. నువ్వు చదువుకున్నవాడివి. తెలియని కుఱ్ఱవాడివి కాదు నేను చెప్పడానికి. ఒకమాట: "రంగంలోకి దూకే ముందు ఆలోచించీ మరీ దూకు," అని హెచ్చరికచేశాడు వేణుగోపాలాన్ని. తండ్రి చెప్పవలసినమాట, సందేశం పూర్తి అయ్యింది. ఇక ఏం చేయవలసింది వేణుగోపాలం నిర్ధారణ చేసుకోవాలి. వేణుగోపాలం ఆలోచించసాగాడు....



నిశ్శబ్దాన్ని పటాపంచలంచేస్తూ, రోడ్డు మీదనుంచి పుట్టిన గలగలధ్వని క్రమంగా వీధిమెట్లెక్కి కటకటాల హాలులో ప్రవేశించి ఆగింది. అది వెంకట్రామయ్యగారి నవ్వు! ఆయన ప్రతీచిన్నవిషయానికీ పెద్దనవ్వు నవ్వుతాడు. ఒకమాటు ఆయన్ని చూసినవారు ఎంత తేటతెల్లమైనవాడూ ఇట్టే చెప్పగలరు. ప్రతివిషయాన్నీ ఉదాసీనతగా స్పృశించిదూరాన వదిలేస్తారు.



ఏకాంతము

—చిత్రకారుడు: వీరిశెట్టి అచ్యుతరావు, పుల్లేటికుర్రు]

★ కండూతి ★

ఆయన చిత్రమయిన మనిషి. కాని ఆయన 'విలన్'గా కనిపించినా, కాదని తెలుసుకుంటారు ఎప్పుడో ఒకప్పుడు. గ్రామంలో జరిగే ప్రతి చైతన్యానికీ, అలజడికీ, కర్త ఆయనే. ప్రతివిషయానికీ ఆయన సంధాన కర్త. ఈ వెంకట్రామయ్యగారే ఏదో యాదాలాపంగా వేణుగోపాల్ రావుకు, ప్రసిడెంటు ఎలక్షన్ విషయం ఊదాడు. అయినా పెద్దగా వేణుగోపాలరావుని ఉండమని కోదు. బలవంతం చేయలేదు; ప్రోత్సహించనూ లేదు. ఊరికే నే అన్నాడు. "ఈసారి కూడా రామన్న పోటీచేస్తున్నాడు. ఏమిటీ ద్వంద్వప్రభుత్వం!' అని కొప్పడ్డాడు. వేణుగోపాలరావు శ్రద్ధగా వింటున్నాడు. గలగల మని నవ్వుతూ..."ఏంరా అబ్బాయి! ఏమిటాలోచిస్తున్నావ్. నువ్వు గానీ పోటీ చేస్తావేం? మాయఖర్మ!" వేణుగోపాలరావు ఏ సమాధానమూ ఇవ్వలేదు. 'ఆఁ ఆఁ' అంటూ రావిచెట్టువైపు నడిచాడు. వెంకట్రామయ్యగారు రెండుచేతులూ గబగబ ఆడిస్తూ చరచర నడిచారు.

తండ్రి చెప్పిన మాటలు ఆకళింపు చేసుకోడానికి ప్రయత్నిస్తున్న సమయంలో మళ్ళీ వెంకట్రామయ్యగారు వచ్చారు. 'ఏమిటీ బావా! విశేషాలు?' అంటూ. రఘుపతిగారు కూడా సరదాగా ఉండేవారే. వెంకట్రామయ్యగారు వచ్చారంటే. కాని ఆయన ముఖభావం వెంకట్రామయ్యగారికి అర్థం కాక "ఏమిటలావున్నావ్?" అన్నారు. అపుడు రఘుపతిగారు సావధానంగా కూర్చొని, తాటాకుముక్క చీలుస్తూ చెప్తున్నాడు. వేణుగోపాలరావు వింటూనే ఉన్నాడు వీధివానుకున్న గదిలో కూర్చొని. "మనఊరి వ్యవహారం నీకు తెలియదా! కోడిగుడ్డుకు వెంట్రుకలు లెక్కబెట్టేరకం మన ఊరి ప్రజలంతా! పోనీ అదలావుంచు. నాలుగు వేళ్ళూ నోట్లోకి వెళ్ళినవాణ్ణి చూసి అసూయపడే ఈరోజుల్లో, మనం, ఏ విషయంలోనూ తలదూర్చకూడదంటాను. ఇంకా వాడికేం తెలియదనుకో! కుఱ్ఱవాడు. ఆఁ, రామన్నతో పోటీచేస్తాట్ట మనగోపాలం!"

ఇంతవరకూ కథ అర్థంఅవక తికమకగా సందిగ్ధంగా పడిఉన్న వెంకట్రామయ్యగారికి అర్థంఅయి పెద్దపెట్టున నవ్వాడు. ఆయననవ్వు అపుడు మరీ విచిత్రంగా ఉంది. డబ్బాడుగవ్వలు గచ్చు నేలమీద ఒలకబోసినట్లుంది. రఘుపతిగారు విస్తుబోయారు. గదిలోని వేణుగోపాలం గుటకమింగాడు!

"హార్నీ! ఎంతపనిచేసాడూ! వేళాకోళానికికూడా మాట్లాడకూడదా ఏమిటీ, వాడితో?...ఊఁ! భలేవాడులే. ఊరికే అన్నాను రఘుపతీ, మనవాడితో, రామన్న మళ్ళా నిలబడుతున్నాట్ట, ఏమిట్రా, ఈ ద్వంద్వప్రభుత్వం అన్నాను. అదోలావింటున్నాడు ఆకాశంవంక చూస్తూ, ఏం నువ్వు నిలబడ్తావేమిట్రా అన్నాను. అపుడేం మాట్లాడలేదు. ఏంరా... వేణూ" అని బిగ్గరగా అరిచాడు వెంకట్రామయ్యగారు.

వేణుగోపాలరావు ప్రక్కగదిలో నే ఉన్నా పలకలేదు. "అలా బయటికి పోయాడేమో లే." అని రఘుపతి అంటే వేణుగోపాలరావు కళ్ళు మూసాడు. "బ్రతికాను అన్నట్లు. వెంకట్రామయ్యగారు సావధానంగా కూర్చుంటూ, అతి నింపాదిగా రఘుపతివంక అదోలా చూస్తూ... "కానీ, వాడు నిలబడితే నష్టమేమిటి? వాడిని నిలబడమని కాదు నేను చెప్పేది. ఏమిటీ ఈ ద్వంద్వప్రభుత్వం?...అంతే..."

వేణుగోపాలరావు చెవులు చేటలు చేసుకు వింటున్నాడు. "నువ్వుకూడా అలా అంటావేం బావా! రామన్న ఎవడితోత్తో అని వాణ్ణి తప్పించడానికి మనం బురద పులుముకుంటామా! వాడి అంతస్తులో తూగే ఇంకో వాణ్ణి పెట్టు. వాడితో పోటీ చేయడానికి బి. ఏ. చదివిన వాడికి చిన్నతనం కాదా!"

"అది వాడికి తోచవలసిన విషయం.

నీవు కాదు చేప్పవలసింది. నేనుకూడా చెపుతాను. సరేవస్తాను." అంటూ చకచక నడిచాడు వెంకట్రామయ్యగారు.

రఘుపతిగారికి ఒక్కడే కొడుకు. వారి కుటుంబానికి సరిపడే ఆస్తిఉంది. ఆ ఊళ్ళో కాస్త ఉన్నవారిలో లెక్క వారు. వేణుగోపాలరావు బి. ఏ. ప్యాసయినా ఉద్యోగం చేయవలసిన అవసరం కనపడలేదు. పైగా రఘుపతిగారు వేణుగోపాలరావునీ, ఊరినీ విడచివుండలేరు. రెండూకూడా ఆయనతో ఉండాలి. అంచేత వేణుగోపాలరావు ఉద్యోగం తలపెట్టడానికి వీలులేకపోయింది ఉద్యోగరంధి మొదట వేణుగోపాలరావుకు కలగనేలేదు. మొదటి ఒకటి రెండు సంవత్సరాలు బాగానే ఉంది అనిపించింది కాని తర్వాత క్రమంగా "ఇలా ఉండడమేమిటి?" అనిపించింది. వెంకట్రామయ్యగారు చెప్పిన నాటినుంచి ప్రెసిడెంటుగా ఉండడం తనకు కాలక్షేపం, గౌరవమూ కూడా అనుకున్నాడు. దానిమీద అప్పటినుంచీ మనసుపోయింది.

రఘుపతిగారు కొడుకును కాదని ఏపనీ చేయరు. చేయలేడు కూడా. ఆయనకు తెలుసు. పైగా వేణుగోపాలంమీద పూర్తి నమ్మకం ఆయనకుఉంది. వేణుగోపాలరావు కూడా తండ్రిని మనసులో పెట్టుకొనే మసులుతాడు.

వేణుగోపాలరావు కూడా విషయాన్ని తనలో తాను తర్కించుకున్నాడు. తన తండ్రి చెప్పినమాటలో కొంతనిజం లేకపోలేదు. కాని తను ప్రెసిడెంటుగా ఉండడంవల్ల ఏమంత ప్రమాదం ఉండదని అతను భావించాడు.

ఈ విషయాన్నే తిరిగి మరొకమాటు హెచ్చరించాడు. "ఒకమాటు తప్పటడుగు వేసే జీవితమే తల్లక్రిందు లౌతుంది. పొంగుతున్న పాలను ఊదాలి. ఊదకపోతే నష్టం నీకు తెలుసు. మిడిమిడి జ్ఞానంలో ఉన్న నీ ఆలోచనలకు కొంచెం నిదానం కల్పించడం, రూపురేఖలు దిద్దడం బాధ్యతనాది. నువ్వు ప్రజానురంజకుడవు కావడం నాకు ఇష్టమే కదా! కొడుకు గొప్పవాడు కావడం ఏతండ్రికి ఇష్టంఉండదు? కొడుకు పల్టీ కొటబోతున్నాడంటే ఏతండ్రి సహించగలడు?... దేనికైనా కాస ముందుకు తొంగిచూడ్డం మంచిది. పాతను నెమరుకు తెచ్చుకుంటూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతాన్ని ఎదుర్కొనడం మంచిది. మనమీద, ఇప్పుడు, ఈ ఊరిలో ఏఒక్కరికీ చెడ్డఅభిప్రాయంలేదు. దానికి కారణం...మనం ఉండదగిన దూరంలో ఉన్నాంగనకనే. అలా కాకుండా మనం కూడా, ఊళ్ళోవాళ్లతో ఏకమైతే... వాళ్ళకీ మనకీ తేడా ఏమిటి?... ఏముంది. ఆ గోప్యం ఉంచుకోవడంలోనే ఉంది. నువ్వి పదవికి పోటీచేయడంవల్ల కష్టాలు కొని తెచ్చుకోడమవుతుంది. ఏమయినా నేను సూటిగా చెప్పాలంటే, నాకు ఇష్టంలేదు."

వేణుగోపాలరావుకు తండ్రి మాటలు చాలా "జనరలైజ్డ్" గా ఉన్నాయిగాని సూటిగా మాత్రం లేవు. ఏదో చాదస్తంగా మాట్లాడతాడు. అంతే అనుకున్నాడు వేణుగోపాలరావు. అదే అన్నాడు తండ్రితో "నువ్వు అనవసరంగా భయపడుతున్నావు నాన్నా! ఇది ఏ విధంగా కష్టాలకు, జీవిత సమస్యలకు లాక్కుపోతుందో నాకు అర్థం కాకుండా ఉంది. అయినా ఆలోచించి ఏ విషయమూ నిర్ధారణ చేస్తాను."

రఘుపతి మామూలుగా అన్నారు. "సరే, ఆలోచించి చేయి, చెప్పవలసింది నేను చెప్పాను. తర్వాత నీ ఇష్టం."

వేణుగోపాలరావు ఈ విషయంలో చాలాసేపు బుఱ్ఱ పాడుచేసుకొన్నాడు. ఎటూ నిర్ధారణ చేసుకోలేకపోయాడు. తండ్రి చెప్పిన విషయాలు వింటే "వద్దూ" అనుకుంటాడు. వేరేగా ఆలోచిస్తే "పోయిందేముంది" అనిపిస్తుంది. అలా వీధిలోకి వెళ్లిపోయాడు.

చిత్రం!! గోడలకు చెవులుంటాయంటారు. ఇదేనేమో! ఆశ్చర్యం!! విషయం చాలా దూరం పోయిందనుకున్నాడు. ప్రెసిడెంటుకు పోటీ చేసేది, చేయనిది ఇంకా తాను తేల్చుకోకపోయినా ఊరంతా ప్రాకిపోయింది వేణుగోపాలరావు పోటీ చేస్తున్నాడని!

వేణుగోపాలరావు తప్పక నిలబడవలసిందని, అధైర్యమేమీ పడవద్దని, వేణుగోపాలరావు ప్రెసిడెంటుగా ఉండడం ఊరు అదృష్టం అని, వేణుగోపాలరావు ఎన్నికలో నెగ్గడం తథ్యమని, ఆవిషయం తమకు వదిలి చూస్తూఉండమని పదిమందీ అన్నారు. వేణుగోపాలరావు ఉప్పొంగిపోయాడు. దిగ్భ్రమతో కాస్సేపు ఉన్నప్పటికీ, రఘుపతిగారు కూడ, తమకు ఇంత అండ వెనక ఉందని అనుకోలేదు. వేణుగోపాలరావు తను ముందుకు వెడుతున్నట్లు అనుకున్నాడు. రఘుపతిగారు, క్షణం, గాలిపాటుకు ఊగి, తెప్పరిల్లి, గోపాలరావు పోటీచేయడం మంచిదికాదనే భావనను తిరిగి తెచ్చుకున్నారు.

ఉదయమే వేణుగోపాలరావు వెంకట్రామయ్యగార్ని కలుసుకున్నాడు. ఆయన, వేణుగోపాలరావును చూడ్డంతోటే గలగల మనినవ్వుతూ "అరి పిడుగా! అప్పుడే ప్రోపగెండా దాకా పోయిందే వ్యవహారం" అన్నారు. వేణుగోపాలరావు ఉత్సాహంగా నవ్వును పెదిమలతో అణిచిపెట్టుకుంటూ "ఇంకా నేను నిలబడేదీ, నిలబడనిదీ నిర్ధారణచేసుకోకుండానే, ఓటు నాకే నంటూ పోస్టర్లుఅంటించబడ్డాయి. చిత్రంగా లేదండీ! ఎందుకో నాకూ అనిపిస్తూంది భయం

★ కండూతి ★

కూడా వేస్తోంది ఈతతంగం అంతా చూస్తే!

"మొదట్లో అలానే అనిపిస్తుంది. అయినా చూడు అబ్బీ! ఇది నీ సొంత వ్యవహారం కాదు. ఒక మాటు అవును అనడానికీ; మరో మాటు అది కాదు అనడానికీ. 'పోస్టర్లు' దాకా వెళ్లిన వ్యవహారం సాగనియ్యి."

"నాన్నకు ఇష్టం లేదు."

"అది మొదటే తెల్సు నాకు... నాన్న మాత్రం ఏమంటాడులే. నే చెపుతాగా. నీవ్యవహారం నీవు చూసుకో. మరేం భయం లేదు పోరా ప్రెసిడెంటూ!" అని పకపక మన్నారు.

వేణుగోపాలరావు కూడా నవ్వుతూ వీధి మెట్లను రెండుఅంగల్లో ఉరికి వీధినపడ్డాడు.

రావిచెట్టు దాటి సందు తిరగబోతుంటే "వేణుగారూ" అని కేక వినబడ్డది. వెనక్కు తిరిగాడు. కేక వేసినది రామన్న. వేణు గోపాలరావు ఆశ్చర్యపోయ్యాడు. ఎదుటి అభ్యర్థికి తనతో మాట్లాడవలసిన అవసరం ఏముంటుంది? రావిచెట్టు క్రింద కూర్చో డానికి వీలుగా ఇటికలతో చుట్టూ దిమ్మ కట్టారు. ఆ చీడిమీద సుబ్బారెడ్డి కూడా కూర్చున్నాడు యాదాలాపంగా పొగాకు లోంచి కాడల్ని వేరుచేస్తూ. రామన్న సుబ్బారెడ్డి తొత్తు అంటాడు. ఇంతవరకూ రామన్న ఊరికే ప్రెసిడెంటు; ఏలుబడి అంతా సుబ్బారెడ్డిది. చైతన్యం, ఆట ఆడించేది, రూపకల్పన చేసేది సుబ్బారెడ్డి. రామన్న వెనకదాగిఉన్న సుబ్బారెడ్డి అను క్షణమూ బయల్పడుతూనే ఉంటాడు. ఇది అందరికీ కష్టంగానే ఉంది. సుబ్బారెడ్డికి ఎదురొడ్డి ఎవ్వరూ ఏమీ చేయలేరు. రామన్న పెద్దచెట్టు నీడను బ్రతికే చిన్న మొక్కలా ఉంటాడు. మరి సుబ్బారెడ్డి ఎందుకు పోటీ చేయరాదూ? ఈ గొడవ అంతా దేనికీ? అని డొంక తిరుగుళ్ళు తెలియని వేణుగోపాలరావు అనుకోవడం అనుకోగలిగాడుగాని అందులోని అంతరార్థం ప్రతి ఒక్కరికీ తెలుసు. బి. ఏ చదివిన వేణు గోపాలరావుకు తెలియదంటే, అతనుకు, బాహ్యవిషయాలు బాగా తెలుసు ఏమోగాని గ్రామీణ వ్యవహారం అతనికి తెలియదనే అనాలి. కాని, రామన్న సుబ్బారెడ్డి ప్రభుత్వమును సంక్షిప్తంగామాత్రం అర్థం చేసుకున్నాడు వేణుగోపాలరావు.

"ఏం.. పిలిచావు రామన్నా!" అతి నింపాదిగా అన్నాడు వేణుగోపాలరావు.

"ఏటి బాబూ! వ్యవహారం పావదూరం పోయింది. ఎవరికీ చెప్పకుండానే గోడలమీద చీటిముక్కలు అంటించబడ్డాయి!"

"నాకు తెలియదు." నిజంగా వేణుగోపాలరావుకు తెలియదు. వింతఅయిన నిజం అబద్ధంలా ఉంటుందని వేణుగోపాలరావుకు తెలియదు. సుబ్బారెడ్డి కుపుక్కున ఉమిసి, కసుక్కున నవ్వుతూ "చదువుకున్నవారి పనులు నీకూ తెలియవు, వారికీ తెలియవ్ రామన్నా...ఏం వేణుగారూ," అని కోరగా చూసాడు వేణువెపు. వేణుగోపాలరావు సుబ్బారెడ్డి చూపుల్ని సూటిగా ఎదుర్కొన్నాడు. సుబ్బారెడ్డి చూపులు ఓడి వెనక్కు మరిలాయి. వేణుగోపాలరావు సుబ్బారెడ్డిని చూసే కోపం పెల్లుబికింది. అసహ్యతను, అతని మొహాకవళికలు ప్రదర్శించాయి. కోపంతో కూడిన శాంతంతో అతి నింపాదిగా అన్నాడు రామన్నతో...

"అవును రామన్నా. నేను కూడా పోటీ చేస్తున్నాను."

"పోటీకి రాకండి. ఎందుకుబాబూ! ఇదేదో పెద్దపట్నం అనుకున్నారా? మీకున్నది చాలదా?"

"రామన్నా" వేణు బాధగా, కొక్కి, కోపంగా అన్నాడు.

"అవును. ఇదైనా...మీ నాన్నగారి మొహంచూచి... చెపుతున్నాను" అంటూ సుబ్బారెడ్డివైపు చూసాడు - సుబ్బారెడ్డి ఇదేమీ పట్టనట్టు పుగాకుపాయల్ని బొంతుగా చుట్టుతున్నాడు. కాని మెదడంతా చక చక పనిచేస్తోంది.

"అంటె ... బెదరిస్తున్నావా?" వేణు కళ్ళలో కోపం చెలరేగుతోంది!

"మా మాటలు అలానేఉంటాయి వేణుగారూ! ఒక్కమాట చెపుతాను వింటారా! బి. ఏ. ప్యాసయ్యారు. ఏదైనా పెద్దదానికి పోటీచేయండి. రైతు డిత్తోటి మీకు పోటీ ఏంటి?" అని లౌకికం, రాజకీయనీతిని వెలగబెట్టాడు సుబ్బారెడ్డి.

"పోనీలే సుబ్బారెడ్డి! నీకు చేతనైంది చేసుకో!"

"అది ముందు చెప్పడానికే కేకవేస్త. మీకుమల్లే చాటుమాటు వ్యవహారాలు మాకు కిట్టవ్" అన్న సుబ్బారెడ్డిని వేణుగోపాలరావు తీక్షణంగాచూసి, 'చట్' మని తల త్రిప్పి చరచర నడిచాడు ఇటివైపు.

వేణుగోపాలరావు మనస్సు పాడైంది. ఎన్నికలరోజు దగ్గరపా వస్తోంది. రఘుపతి గారు వస్తూ మామూలుగా "ఏంచేసావ్?" అన్నారు.

వేణుగోపాలరావు జవాబుచెప్పడానికి తికమకపడ్డాడు. ఒక మూల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంకా తను ఇదమిద్ధంగా ఏమాటా చెప్పలేని సందిగ్ధంలో ఉన్నాడు. తండ్రి చెప్పిన మాటలు స్పష్టంగా జ్ఞాపకం ఉన్నాయి. రామన్న సుబ్బారెడ్లు ఎదర నిలబడినట్లు అనిపించింది. కక్షలు కొనితెచ్చుకోవడం లేదుకదా! సుబ్బారెడ్డితో పంతం పోవడం ఏమంత మంచిదికాదు. ఒకవేళ, ఖర్మకాలి, తానే ఈ ఎన్నికలో పరాజితుడైతే, చెప్పేది ఏమీ ఉండదు ఇంక. కలిసిరాదు సరికదా కక్షలు మిగులుతాయి. నెగ్గినా సుబ్బారెడ్డి "పోనిమ్మని" ఊరుకుం

(47- వ పేజీ చూడండి)



(గతసంచిక తరువాయి)

భోజనాలు వేగంగానే తెముల్చుకొని క్రొత్త ఇంటికి కుటుంబం బయలుదేరింది. మల్లు కుక్కపిల్లను యెత్తుకొని ముందు నడుస్తూన్నాడు. కొడుకు భుజం ఒక చేతితోనూ తలమీద మూట ఒక చేతితోనూ పట్టుకుని పుల్లయ్య అడుగులు వేస్తున్నాడు. అల్లదిగో మర్రిచెట్టు అక్కడే......అప్పుడే మల్లు ముక్కు మలుపుకుంటూ "అయ్యా అయ్యా కంపు కంపూ" అంటున్నాడు. ఆ ప్రోవంతా దుర్గంధమయం. ఇల్లు చేరేటప్పటికి పొరుగింటావిడ గగ్గోలు పెట్టి యేడుస్తోంది. మొగుడు వారిసున్నాడు.

"ఏడుపుతో!" అంటూ బయట మూట దించి పుల్లయ్య చుట్టూ చూసాడు.

ఉప్పుటేరు కాలవ. ఆ కాలవలోకి వూరిలోని కుళ్ళునీటిని పెద్ద కాలవలు రెండు తీసుకవచ్చి యెల్లప్పుడూ చేరవేస్తున్నాయ్. ఎదరగా మ్యునిసిపల్ చెత్త బళ్లు వగైరా పెట్టే నివేశస్థలం. ఆ ప్రక్కనే రోడ్డు. ఆ రోడ్డు నానుకొనే ఈ వుప్పుటేరు కాలువ. ఈ కాలువ వడ్డునే యీ పాతిక యిళ్ళూ వరసగావున్నయ్. మూడేసి నాలేసి గదులుకలిసి ఒక కొంప. గదికీ గదికీ మధ్య తడికలు—ఒక గదిలో గుస గుసలు ప్రక్క గదికి స్పష్టంగా వినిపిస్తాయి—అక్కడక్కడా జల్లెడలావున్న తడికనుంచీ ప్రక్క గదిలో యేం జరుగుతున్నదీ చూడొచ్చు. ప్రతి గదికీ ముందు చిన్న వాకిలిపడుకోడానికి! పెరట చిన్న గుమ్మటంలో వంట—కాలవలు కుళ్లు నీరు హెచ్చు మోసుకొచ్చినవాడు, నీరు పెరటిగోడను తగులుంది—ఇంటిలో నీరు వూరుతుంది...ఒకోసారి మేఘాలకి నీళ్ళ మీద కోపం వస్తే ఆకుళ్ళునీరు యింట్లోనే వుంటుంది!

"అద్దెంత?" అన్నాడు పుల్లయ్య అయిమంతో!

"రెండు రూపాయలు..." అని చెప్తూ నీలి యేడుస్తున్న పొరుగింటావిడకు ఓదార్పుడానికి వెళ్లింది. ఆమె ఓదారుస్తుంటే యేడుపు ద్విగుణీకృతమై పొర్లి పొర్లి యేడుస్తోంది. ఈలోగా మల్లు అయ్యమీద ప్రశ్నలవర్షం కురిపిస్తున్నాడు. అక్కడ నుంచి పోదాం అంటాడు. ఆకంపు భరించలేక పోతున్నాడు. పుల్లయ్య వీళ్లంతా యెలా వున్నారని ఆశ్చర్యపోయాడు—రోడ్డుమీద నుంచి కార్లూ అందులో బంగారపు శృంగారాలతో వెళ్లిపోతున్న వాళ్ళు...ముక్కుమూసుకుంటున్నారు... నాగరికతకు చిహ్నాలైన యెత్తైన యెదరగా కంటికి అగుపించే మేడల్లోనివశించే నాగరికులు...యివేవీ అగుపడలేవేమో అన్నట్లు యీ గృహాలు నేలను అంటుకొనివున్నాయ్

పుల్లయ్యకు తన వూరూ యిల్లూ జ్ఞాపకం వచ్చింది. పెరట రావిచెట్టుమీద పక్షుల కిలకిలలు—పోతులు గడ్డిమేటివద్ద చేస్తున్న చప్పుడూ......చల్లగా ప్రశాంతంగావుండే ఆయిల్లూ, వాకిలీ...ఆనదీ...ఆభూములూ.. ఆశృంగారం...అంతా యీ నరకకూపంలో జ్ఞాపకం రాసాగాయ్! లేనిపోని వూహాలు పెట్టుకుంటూ విచారించుకుంటూ కూర్చుంటే మల్లు ఆ పొరుగమ్మ యేడుపుకు విసిగతేమో "అయ్యా!" అంటూ చెవులు మూసుకున్నాడు.

పుల్లయ్య యిప్పుడు ఆయేడుపు సరిగ్గా విన్నాడు విని ఆశ్చర్యపోయాడు. ఎవరో యింట్లోపోయాడేమోనన్న తలపులోవుంటే యింతకీ ఆవిడ పెంచినపిల్లి చచ్చిపోయిందని యిలా గగ్గోలుపెట్టోందేమో అని నవ్వుకున్నాడు. ఆ మొగుడు ప్రాధేయపడిచేసిన ఓదార్పులు కూడా వినిపిస్తున్నాయ్. ఆడ గొంతుకలో నీలిది ఒక్కటే వినిపిస్తోంది. ఈ చుట్టుపట్లవున్న ఆడవాళ్ళు మనుషులు కారేమోనని అనుకున్నాడు. వారిగడప నుంచే, రెండోవేపు గదిలోవున్న మనిషి "ఏవూరయ్యా మీదీ?" అన్నాడు.

"తూరుపోలం—మావూరు నవిరి."

"ఎన్నాళ్ళయిందివచ్చి?"

★ దగాపడిన తమ్ముడు ★

"నిన్నే......"

"ఎక్కడున్నా పనిఅయ్యిందా?"

"దానికే వచ్చినాను—"

"ఏంపట్నాలు! పేరేగానీ...ఆపల్లె పట్టున పైసాలేకండ బతకవచ్చు! ఈపట్నాల్లో యేంవున్నాయ్! ఈ కంపు— ఆ బొమ్మలూ..."

"బొమ్మలా?"

"అవునయ్యా...ఆసినీమాలు చూసైనా... మనలాంటోలం మనసులో సంతోష పడతాం..." తరవాత ఓక్షణం వూరుకొని వెటకారంగా "ఈసుట్టుపట్ల వూరనుంచీ జంగిలీ వోలు వచ్చిపడిపోతుంటే మాలాంటోలికి పనులెక్కడుంటాయ్!"

పుల్లయ్యకు కొదిగా మాటిగా తగలడం వల్ల "సరిగ్గా మాటరానీ అబ్బాయ్!" అన్నాడు.

"సరిగ్గానే వచ్చింది. పొద్దున్న శవం యీ యింటినుంచి కదిలింది—అప్పుడే దిగిపోడానికి వచ్చినావు—"

పుల్లయ్యకు యీ మాటలు వినగానే నీలిమీద యిలాంటి యిల్లు మంచీ చెడ్డా చూడకండా కుదిర్చిందని కోపంవచ్చింది.

నీలివచ్చి బుడ్డీతీసి దీపం ముట్టించి వుడికేలు యింట్లో పెట్టి గదిలోనికి వెళ్ళింది. ఆ మాట నీలే మోసుకువెళ్ళింది గానీ పుల్లయ్య కూర్చున్నదగ్గరనుంచి లేవలేదు. తండ్రిదగ్గరే కొడుకు కూర్చున్నాడు. గడపలో పడకవేసి మల్లును పడుకోడానికి చెయ్యిపట్టుకొని లాగితే "కంపు రాను రాను" అని కేకలు వేసాడు. ప్రక్కనున్న జంటచూసి పకపకా నవ్వుకుంటున్నారు. ఇందులో నవ్వడానికి యేంవుందని నీలి అనుకొని వెళ్ళి యింట్లో నీలమ్మతల్లినీ మామ్మని తల్చుకొని నేలచారపడింది. ప్రక్కనే పిల్ల పడుకుంది. ఒకవేపు దుర్గంధం వల్ల ముక్కు మలుపుకుంటున్నా యెక్కడలేని తృప్తి ఆనందం ఆమెలో ఆవరించి కొంతసేపటికి నిద్రపోయింది. పుల్లయ్య చాలసేపటికి గడపలో వెలకిలా పడుకోగానే, మల్లు వచ్చి వక్షంమీద పడుకున్నాడు. కొడుకు వీపుమీద మెల్లగా చరుస్తూ నిద్రపుచ్చాక ప్రక్కనే వేసుకొన్నాడు. పొరుగావిడ మూలుగు వినిపించి రాను రాను ఆగిపోయినది. రెండోవేపున్న గదినుంచి గుసగుసలు వినిపిస్తున్నాయ్:

మొగ గొంతుక: "ఇంకా దగిరకురాయే ...సినీమాలో చూడు యెలాగుంటారో..."

ఆడగొంతుక: "సిలకా గోరింకలాగ వున్నాంకాదా మావా?"

మొగ: "రాయే నీలాంటి పక్కనిమక్క యెక్కడుంది?"

ఆడ: "అలాగయితే మావాఁ నివ్వో... మొన్న పట్లాం యేసుకోని, సిగరెట్టు కాలుస్తుంటే...నిజంగా...నాగేశ్వర్రావనుకున్నాను."

కొద్దిసేపటివరకూ యీ ప్రేమఘట్టం జరిగాక కిల కిల నవ్వు వినిపించింది. తరువాత నిశ్శబ్దం!

పుల్లయ్యకు నిద్దర పటలేదు. ఆనాటి రాత్రి...చందామామో!...పసందైన పల్లె వనితలు—నీలి...ఆ సొంపు...సెంపు! గరిడీలో ఘటుకుడు...కండలు తిరిగిన మనిషతను...ఆ గెరాగిరజాలో చెయ్యి పెట్టి మొదటిరాత్రి—నీలి...ఆ ముసిముసి నవ్వు...సిగు...నిజంగా పుల్లయ్యకు యిప్పుడే అదంతా అనుభవిస్తున్నట్లుగా...ఆనంద బాష్పాలు రాలిపోయాయ్!

ఆ నవ్వులోనే...యేదో విచారం... ఆ విచారంలోనే యేదో తృప్తి..."అటువంటి నా నీలి...యీ కంపు...యింపు చేసుకొని...యెంత సుఖంగా పడుకుందో!"...వాకెందుకలాగ లేక పోవాలనుకున్నాడు—మనసు యింకా పరి పరివిధాలుగా పోయింది—నీలి అన్న మాటలే జ్ఞాపకం వచ్చాయ్ "సంతోషం వస్తే పట్టలేం—ఏడుపొస్తే ఓదార్చలేం!" అని.

పొరుగునుంచి మళ్ళీ గుసగుసలు—ఆపిల్లి కోసం యేడ్చిన మనిషిగురించి చెప్పుకుంటున్నారు......

ఆమె "అడు వచ్చాడుకాదా! అందుకే ...లోకం కళ్లు కప్పుదామని..."

అతడు. "ఇంకొకడు వచ్చాడు కాదా!"

ఆమె: "పొత్తుకుదరదా?"

అతను: "ఈడూసస్తే దేన్ని సంపి యేసుస్తాడో?"

నవ్వు...పుల్లయ్య ఒళ్ళంతా జరజర లాడింది......

ఇల్లుమార్చాల అన్న ఆలోచనలో పడి పోయాడు...ఆ ఆలోచన లన్నిటినీ—నిద్దర మింగేసింది!

29

కొద్దిగా నొప్పిగా వుండిన నుదుట తగిలిన గాయం తెల్లవారి లేచేటప్పటికి దిసట్లు సెటపాగింది. ఎదురుగా కళ్ళకి అగపడే పెద్ద పెద్ద భవనాల వేపు గోదాముల వేపు—కార్ల మీద సైకిళ్ళమీద వెళ్ళిపోయే మనుషుల వేపు ఆతృతగా చూసేవాడు. హార్బరు, ఓడలూ కంపెనీల బాకాలు బొయ్‌మని అరుస్తుంటే అవి తననే పిలుస్తున్నాయన్న ఆశతో ఆబాధను లెక్కచేయకుండా కదలాలని ప్రయత్నించేవాడు. కానీ బాధతోకుమిలిపోతూ జ్వరంవచ్చిన మనిషిలా వణికిపోతుండేవాడు. కొడుకు, భార్యదగ్గరవుండి కదలనివ్వలేదు.

ఒకరోజు గడిచింది. ఉపశమనాలవల్ల బాధతగినా రెండురోజులు గడిచాక బ్రతుకుభారం యేలామొయ్యటమనే ఆలోచనలు గుండెకు నాటుకుంటున్నాయ్. ఆ రాత్రి దీపపుబుడ్డి గదిలో వెలుగుతోంది. మల్లు కుక్కపిల్ల కనపడలేదని యేడుస్తూ నిద్దరపోయాడు. పుల్లయ్య బాధతో మూలుగుతూ దగ్గర కూర్చున్న నీలితో అన్నాడు:

"మనరోజులు బాగునే వే!" అని.

"అలాగనుకుంటే బాగులేని రోజులు బాగుపడిపోతాయా?"

పుల్లయ్య బాధతోనే ఆమె చెయ్యి తాకుతూ "సూడు! అక్కడ పొలాలు పోనాయి. ఇక్కడ కొలుపెట్టామూ— దొంగలబాగ! యీయిల్లూ......యీ..." అని పెద్దనిట్టూర్చాడు. నీలి మౌనంగా నవ్వి "కష్టాలువచ్చాయని పిరికోలమౌతామూ? రానీ! యెప్పుడూ సుకమే యేలకోరుతావు?" అంది. తరువాత మౌనంగావుండి నిద్దరపోవాలని ప్రయత్నించాడు. ఆకాశం మేఘాలమయంగావుంది. మెరుపులు...ఉరుములశబ్దం వినిపిస్తోంది. ఆశబ్దానికి ఇంటితడికెలు కదులుతున్నాయ్. నడిరాత్రిమీద వర్షం పడు

తోంది. ఇల్లు యెక్కడికక్కడే కారు తోంది. చిన్న పిల్ల యేడుస్తూనే లేచింది. మల్లును ఒకమూలకు వేసింది. పుల్లయ్యకు చలి వేయటంచేత ఒకమూలకు కాస్త సరియొత్తుగా వుంటే అక్కడ అంటుకొని గజగజలాడుతునే "ఇవి పెద్దగోజులు కావా?" అన్నాడు. పుల్లయ్యకు యీ కష్టంతోపాటు ఒకనాటి సుఖాలు జ్ఞాపకం రావటంవల్ల మరీ బాధవేసి కళ్ళు చెమ్మగిల్లాయి. ఇంట్లో కురిసిననీరు తన పాదాలదగిరికి వచ్చింది.

నీలి నీరు, గిన్నెతో పెరట పువ్వుచేటు లోకి తోడిపోసింది.

"నులక మంచమేనా లేద" న్నాడు పుల్లయ్య.

తెల్లవారూ యెవరికి సరిగ్గా నిద్దర లేదు. ఉదయమయ్యేసరికి చుట్టుపట్ల బురదమయంగా వుంది. కాలు కదిపితే బురద అంటుకుంటోంది. వర్షం ధర్మమా అంటూ కంపు అంతా కడుచుకు పోయినందుకు పుల్లయ్య సంతోషించాడు. ఉదయం యెండ కాస్తోంది—నిదర లేక పోయినా గాయంబాధ అట్టే లేకపోవటంవల్ల పని వెతుక్కోడానికి బయలుదేరాడు. మామ్మూలుగా కొడుకు వెంటబడ్డాడు. రాత్రి ఓతుణానికి యెందుకలా అయిపోయి పోయానని సిగ్గుపడ్డాడు. తెల్లవారేసరికి బాధ తగ్గింది—పరిసరాలు బురదమయమైనా కంపులేకండా వుంది. ఆమాత్రం ఓర్పు తన కెందుకు లేకపోవాలనుకున్నాడు. అలాంటి ఓర్పుతో పని సంపాదించుకొని చెమట కారుస్తానని మనసు దృఢం చేసుకున్నాడు.

ప్రొద్దు నెత్తిమీదికి వచ్చేవరకూ తిరిగాడు. హార్బరుదగ్గరకు వెళ్ళాడు. ఎందరో పనిపాట్లు చేసుకోవటం చూసాడు. వాళ్ళలో తానొక్కడైతే యెంత బాగున్ను! కూలీలు ఓడనుంచి బస్తాలు దించుతున్నారు—" అయ్యా చూడురా! అదు ఒక చిన్న బస్తా లాగుతూ మోస్తున్నాడు... నానోకి" అన్నాడు.

కొడుకు నవ్వుతూ "రెండు... రెండయ్యా"

అలా వసున్న మనిషి వాళ్ళలోనివాడే— మర్యాదగా అడిగాడు. ఖాళీలేదని చెయ్యి వూపుతూ వెళ్ళిపోయాడు. తిరిగివచ్చాక మల్లు అయ్య రెండుబస్తాలు మోస్తాడని యెంతో అట్టహాసంగా నవ్వుతూ అమ్మతో చెప్పుకున్నాడు.

పుల్లయ్య భోజనం దగర కూర్చోగానే గుండె గతుక్కుమంది. రేపటికి పనిలేక పోతే యీ భోజనం ఉంటాదా?...నాను పెద్దోడ్ని ఓకపూట లేకపోతే ఇంకోపూట. కాని నా మల్లుకి...పిల్లకి..."

— గబగబ మెతుకులు నమిలి కాలుపీకట్టున్నా లెక్కచెయ్యక ఒంటిగా సిండియా కంపెనీ



రాధాకృష్ణులు
చిత్రకారుడు: రాధేమోహన్, గుంటూరు.]

(ఓడలుకట్టే కంపెనీ)కి బయలుదేరాడు. కొడుకు అయ్యను వదలేదు. పరుగెత్తుతూ వెంటపడ్డాడు. అక్కడ పుల్లయ్య ఆతృతకు తగ్గట్టే మనుషులు జవాబులిస్తున్నారు. వేలకొద్ది పనివాళ్ళు బారా రయ్ మనగానే బయటకు వచ్చేస్తున్నారు. వాళ్ళలో యే ఒక్కరితోనైనా పొత్తు కుదుర్చుకుంటే రేపు తనని పనిలోనికి తీసుకవెల్తారనే వుద్దేశంతో ఒకాయన నుద్దేశించి అడిగితే వాడు, పక్కన నవ్వాడు.

"ఏం అయ్యా నవ్వుతున్నావు?"

"ఈకంపెనీలో పనం చేయాలనుకున్నావ్- నెల జీతం యెనభై రూపాయలకు తక్కువకే వేదు...!"

"అన్ని రూపాయలే!" కేబులో పడ్డట్టే ముఖంపెట్టి "అయ్యా! కూడుపోడ్ని! బతికి చెడినోడ్ని! నీ పుణ్యం ఉంటుంది. పిల్లలున్నారు...నీతో రేపు నన్ను తీసుకెళ్ళితే."

వాడు నవ్వుతూ "పనవసమంటే యేంటనుకున్నావ్. పుత్తి జంగిలీమనిషి లాగున్నావ్!" అన్నాడు.

"ఆనయ్యా! పడతాను...దొంగతైయ్యాకు నలుగురూ సేసిన పనికి రెండురెట్లు సెయ్యక

(41-వ పేజీచూడండి)

రాధ

గంధం యాజ్ఞవల్క్యశర్మ

'వస్తా నన్నాయ్' రైలెక్కుతూ రాధ సెలవుతీసికొంది భాస్కరం దగ్గర.

"మంచిదమ్మా...నీ ఆరోగ్యం మాత్రం బాగా చూచుకో" రాత్రితెల్లవారి కొద్దిగా జ్వరం వస్తోందని చెప్పిన రాధను హెచ్చరించాడు భాస్కరం. రాధ సూట్ కేసు బరుమీదపెట్టి ఓమూలగా ఒదిగి కూర్చుంది. ఇంకా తెల్లవారుజామున అయిదన్నా కాలేదు......భాస్కరం రాధకు కాఫీ తెప్పించి తనూ త్రాగాక, కదలాడక్కడ నుంచి, తనింక వెళతానన్నట్టు.

"ఇదిగో అన్నాయ్!..." రాధ పిలిచింది.

భాస్కరం వెనక్కు తిరిగి 'ఏం కావాలమ్మ' అన్నాడు ఆప్యాయంగా.

"మరేంలేదు...మమ్మల్ని మరచిపోకండి" అంది. రాధ కంఠం రుద్ధమైంది.

భాస్కరం నేత్రాలు చెమ్మగిల్లాయి. అలా అచేతన్యంగా వుండిపోయాడు కొద్దిసేపు. రాధంటే యెందుకో ఆ అత్యక్తాను భూతి; రాధను వదలిపోవటమంటే బాధ వేసింది! ఈవాత్సల్యం తన కెక్కడిదో...

"అదేమిటి రాధమ్మా?"...లేని నవ్వును తెచ్చి పెట్టుకొంటూ అన్నాడు భాస్కరం.

కొద్దిరోజులుగా మీరెంత బాధపడ్డదీ నాకు తెలుసు...అనవసరంగా మీరు బాధ పడ్డారు...నన్ను గూర్చి.

రాధమాటలు మధ్యలో ఆపివేశాడు భాస్కరం..."రాధా మంచిగా బ్రతకాలన్నా యెన్నో విపరీత శక్తులను యెదుర్కోవాలని నీవేగా చెప్పావు?"

రాధ కూన్యంలోకి చూస్తూ వుండిపోయింది, కొద్దిసేపలా. రైలు కూత వేసి కదిలింది.

"సెలవ్ అన్నయ్యా..." అంటూ రెండు చేతులతోనూ నమస్కరించింది రాధ.

రైలు కనిపిస్తూన్నంత వరకు చేతినూపుతూ వుండి పోయాడు భాస్కరం.

రాధ వెళ్లిపోయింది.

అయిదురోజులుగా రాధను లోకం గేలిచేస్తున్నా తనసహోయుడుగా వుండిపోవాల్సి వచ్చింది. భాస్కరం మనస్సులో యెందుకో గుబగుబమంది. తన అత్యంత ఆప్తబంధువు తన్ను వీడి పోతూన్నట్టు.

భాస్కరానికి చెల్లాయిలు లేరు— అన్నతమ్ముడు...అమ్మ నాన్నలు...ఏనాడో దూరమయ్యారు...నా అన్న వాళ్ళకు దూరమైన దుర్భరజీవితం భాస్కరానిది.

రాధ "అన్నయ్యా" అంటే భాస్కరం ఎంతటి మధుర వేదన ననుభవించాడు? జీవితములో చెల్లాయి లోటు తీర్చింది రాధ; భాస్కరం కనుకోవలనుండి కన్నీటికణాలు రాలినయ్. తన గడచిన 27 సంవత్సరాల జీవితంలో తెలియని సత్యాలను రాధ తనకు బోధించి జీవితమంటే కేవలం బ్రతకటమే కాదు అని చూపించింది రాధ.

*   *   *

భాస్కరం యూనివర్సిటీ కాలేజిలో లెక్చరరు. విద్యావంతుడు....సంస్కారంగల యువకుడు...కాలేజిలో మంచివ్యక్తిగాను, లెక్చరరుగాను పేరు గడించుకొన్నాడు.

సంవత్సరం ఆరంభంలో ఏదో జబ్బు చేయటంతో సెలవుపెటి విశ్రాంతి తీసి

అందరూ అదేదో విచిత్రంగా చూచేవారు భాస్కరాన్ని.

"ఏరా భాస్కరం, నీవు బొత్తిగా నీ పాటివాళ్ళతో కలిసి మెలసి వుండవట... వూళ్ళో అందరూ అనుకొంటున్నారు" అన్నారు భాస్కరం మేనమామ పురుషోత్తం గారు ఓ రోజు.

"పోనీ అలా మా యింటికేసన్నా వస్తూ వుండు" అనికూడా అన్నారు.

పల్లెటూరి వాతావరణాన్ని గురించి చదివిన వాడేగాని భాస్కరం యేనాడు పల్లెటూరిలో వుండి యెరుగడు; పాపం వాళ్ళనుమాత్రం చిన్నపుచ్చట మెందుకు?

అయినా వూరక కాలాన్ని వృథా పుచ్చటంకంటె తనలాంటి చదువు సంస్కారం గల యువకుడు పల్లెల వికాసానికి కొద్దో గొప్పో యెందుకు పాటుపడకూడదు అనిపించింది భాస్కరానికి.

ఆనాటినుండి నలుగురు కూడే ప్రదేశాలకు వెళ్లటం, క్రొత్తవారిని పరిచయం చేసుకోవటం చేస్తూవచ్చాడు...క్రమంగ భాస్కరం దినచర్యలో చాలా మార్పు వొచ్చింది. ప్రొద్దున్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ త్రాగి, ఏదో కొద్దిసేపు పుస్తకాలతో కాలక్షేపం చేయుటం. 9 గంటలు అయేసరికి వూరిలోకి బయలుదేరి పిచ్చాపాటి మాట్లాడి, చిన్నగా 12 గంటలకల్లా యిల్లుజేరటం— మళ్ళీ సాయంత్రం 4 గంటలకు అలా పోస్టాఫీసుకేసి వెళ్లటం అలవరుచుకున్నాడు.

ఈ కార్యక్రమంలో ఏదో మంచి సాధిద్దామనే భాస్కరం ఆశయం.

కొద్దిరోజులలోనే భాస్కరానికి విచిత్రంగా తోచింది అక్కడి వాతావరణం! ముఖ్యముగా మర్యాద, మట్టు తెలియని ప్రజలు. ఏదోపల్లెటూరుకదా అని సరిపెట్టుకొన్నాడు.

...కాని యే వొక్కరిని పలుకరించినా, మంచిగా మాట్లాడడం కాని... అభ్యుదయాన్ని కాంక్షించటం గాని కన్పించదు— ప్రతివాడూ ఏదో అనవసర ప్రసంగం చేయటం; కుతంత్రాలు పన్నటం; ప్రక్కవాణ్ణి ద్వేషించటం యివే! భాస్కరానికి పల్లెటూరంటే తనలోవున్న భావాలు చెల్లాచెదరయ్యాయి. కాని ఈ లోపం ఎక్కడుందో వెతకాలనే పట్టుదల యెక్కువైంది; ఈ అజ్ఞానస్థితి నే వికసింపజేయాలనే నిశ్చయం

కొన్నట్లు అవుతుందని స్వగ్రామం పాలెం చేరాడు.

"నీ పొలం విషయాలు, అవీ యివీ చూచుకొన్నట్లు అవుతుంది. కొంత విశ్రాంతి తీసుకోవచ్చు. ఎలాగూ ఈ సంవత్సరాంతములో ఢిల్లీలో యేదో రిసెర్చికి వెళ్లాలను కొంటున్నావాయె, సెలవు మరో మూడు నెలలు పొడిగించరాదుట్రా" అన్నారు భాస్కరం మేనమామ పురుషోత్తంగారు.

అవుననిపించింది భాస్కరానికి. సెలవు పొడిగించాడు.

పాలెం వచ్చిన క్రొత్తలో భాస్కరానికి యింటో కూర్చొని పుస్తకాలు చదువుకోవటంతోనే సరిపోయ్యేది. చిన్ననాటిమిత్రులు, ఆ వూళ్ళో చిన్నచిన్న చదువులు చదివిన మరికొందరు, భాస్కరాన్ని కాలక్షేపానికి రమ్మంటూ ఆహ్వానించినా, భాస్కరం అదోలా ఫీలయి వెళ్ళేవాడు కాదు యిల్లు కదలి. కాని క్రమంగా ఇంట్లో కూర్చుని పుస్తకాలు చదువుకోవటం విసుగనిపించాక, కొద్ది కొద్దిగా నలుగురుచేరే ప్రాంతాలకు కాకపోయినా, వొంటరితనాన్ని మేస్తూ అలా కాలువగట్టుమీదకు, పొలాలకేసి వెళ్లటం అలవాటుచేసికొన్నాడు...

ధృఢమైంది.

* * *

భాస్కరం అనుభవం అంటే యిదా అనుకొన్నాడు, తనీ రెండు నెలల్లోనూ, ఆర్జించిన అనుభవంతో! పల్లెల పురోగమనాన్ని హృదయపూర్వకంగా ఆశించిన భాస్కరం పునాది రాళ్ళు వేద్దామని విఫల ప్రయత్నం చేశాడు.

ప్రక్క వూరికి దారి వేద్దామంటూ ఓ పథకాన్ని వేశాడు...కన్పించిన ప్రతివారికీ చెప్పిచూచాడు, "ఇది ప్రజలపని, ప్రజల సహకారం, కృషివుంటే తప్పక సఫలమౌతుం దీ ప్రయత్నం-ప్రభుత్వమూ సహకరిస్తుంది అని చెప్పాడు భాస్కరం.

"కొందరు "అబ్బాయ్ నీకు అనుభవము చాలదు...ఇలాంటి కార్యాలు సాధించగలిగేది మనమేనా?" అన్నారు. మరి కొందరు "పిల్లకాకి—అనుభవ శూన్యుడు" అంటూ ఉప్పరించారు పరోక్షంగా. భాస్కరానికి ఆశ్చర్యం వేసింది. ఏవిధమైన కృషీ చేయకుండానే తీర్పిచ్చినందుకు.

మరో ప్రయత్నంగా వయోజనవిద్య—అంటూ ప్రారంభించాడు. మొదటిరోజు వయోజనులందరు వచ్చారు. భాస్కరం వారికి వయోజన విద్యాప్రయోజనాలను గూర్చి చెప్పాడు. ఉపన్యాసం అయ్యేసరికి కొందరు నిద్రపోయారు. మరి కొందరు చుట్టలు కాల్చుకోవటంలో నిమగ్నమయ్యారు. మరునాటినుండి, వయోజన విద్యాప్రయత్నం అనే నినాదం, భాస్కరం మిగిలారు—

భాస్కరం మరోసారి ఓడిపోయాడు-భాస్కరం గడించిన అనుభవంతో, ఓ నిర్ణయానికొచ్చాడు. ఈ పల్లెలలోని వయోజనులను మార్చటం తనవల కానిపని. అందుకే తనదృష్టి నొకసారి యువకలోకంవైపు త్రిప్పాడు. ఏమైనా వారిలోనే మార్పు తీసికొనిరావచ్చు' అనుకొన్నాడు—

* * *

భాస్కరానికి సాంఘిక నాటకాలంటే చాల అభిమానం. అసలు కళాశాలలో కూడ తాను నాటకశాఖలో ఉత్సాహంగా పని చేసేవాడు కూడా.

తనో నాటకప్రదర్శనకు ప్రయత్నిస్తే అనిపించింది. అందుమూలంగా యువకులను ఆకర్షించవచ్చు. సాంఘిక పరిణామాలను ప్రజలకు బోధించనూవచ్చు.

భాస్కరం తనఅభిప్రాయాన్ని నలుగురు కుర్రవాళ్ళకు చెప్పిచూచాడు—'భేష్' అన్నారు అందరూ. భాస్కరానికి ఆనందం వేసింది, తనూ ఈ నాటికి తనప్రయత్నంలో కృతకృత్యుణ్ణి కాబోతున్నానుకదా-అని.

ఓ శుభముహూర్తాన, మంచి సాంఘిక సమస్యగల నాటకాన్ని తీసికొని పాత్రల



నిర్ణయం జరిపాడు......పాత్రనిర్ణయంలో కొద్దిగా భాస్కరం ఇరుకునబడ్డా, ఎలాగో సమర్థించుకొన్నాడు. చిక్కల్లా స్త్రీపాత్ర దగ్గరే...పాలెంలోని కుర్రవాళ్ళంతా బస్తీ నుండి స్త్రీపాత్రను తీసికొనిరమన్నారు. ఎందుకో భాస్కరానికి మొదట్లో ఇష్టంలేకపోయింది...కాని తప్పిందికాదు.

స్త్రీపాత్రను తీసికొనివచ్చే బాధ్యత భాస్కరంమీదనే పడ్డది.

బస్తీలో ప్రయత్నించాడు భాస్కరం.. ఒకరిద్దరు మిత్రులను కనుక్కొన్నాడు—'నీకీ ఫీల్ యెందుకోయ్!' అంటూ తేల్చేశారు. భాస్కరానికి మనస్సు చివుక్కుమంది—అతికష్టంమీద, ఒకరిద్దరు పాత్రధారిణులను చూచాడు భాస్కరం. ఆ అమ్మాయిలు అతివ్యారంగా నాటక పరిభాషలో మాట్లాడారు. వాళ్లను వారి పరిసరాలను చూచాక భాస్కరానికి వాళ్లను బుక్ చేయటానికి మనస్కరించలేదు. చూడగా చూడగా....భాస్కరానికి అదంతా ఓ ప్రత్యేక ప్రపంచంగాతోచింది. పవిత్రమైన ఆ కళామయ ప్రపంచం స్వార్థమానవుల ప్రభావంతో కలుషితమైపోతుందా అనిపించింది.

తిరిగి తిరిగి చివరకు భాస్కరం రాధను కలుసుకొన్నాడు.

రాధ గౌరవంగా, చక్కగా, స్వచ్ఛంగా మాట్లాడింది. ఆమె ఎంతో, నమ్రతతో కన్పించింది. రాధను చూచాక భాస్కరానికి తనకు రెండు మూడు రోజులుగా యేర్పడ్డ అభిప్రాయాలు కరిగిపోయినయ్. రాధ కుటుంబ సమేతంగా వుంటోంది.

"ఇదివరలో యెన్ని నాటకాలలో పాత్రలు ధరించావమ్మా?" అన్న భాస్కరానికి "పది నాటకాలలోనండి" అని రాధ బదులు చెప్పింది. భాస్కరానికి ఆశ్చర్యం

★ రాధ ★

చేసింది. ఎవరిని కదలించినా 60, 70 నాటకాలలో వేశామంటుంటే...రాధ '10' నాటకాలే అంటుంది.

"అనుభవించాలదు" అందామనుకొన్నాడు...కాని ఆమె పరిసరాలు, పరిస్థితులు భాస్కరాన్ని అలా అననివ్వలేకపోయాయి. భాస్కరం రాధకు పుస్తకం యిచ్చి, రిహార్సలుకు 5 రోజులు ముందుగా రావాలని చెప్పి వచ్చేశాడు.

భాస్కరం రాకకు ఎదురు చూస్తున్నారు పాలెంలోని నాటక సమాజపు వారంతా! భాస్కరం రావటంతో చెయ్యెన్నో ప్రశ్నలు కురిపించారు. ఎవరిని బుక్ చేశారు? బాగుంటుందా? ఎవరు, నటుడా? వయస్సెంత? కులం ఏమిటి? ఇలా ప్రశ్నించేసరికి భాస్కరానికి చిరాకేసింది; ఏ ఒక్కరూ సుహృద్భావాన్ని ప్రదర్శించి అలా ప్రశ్నించారు కాదని వాళ్ల సంకుచిత మనస్తత్వానికి అసహ్యం వేసింది. అప్పటికి వారి కెలాగో సమాధానం చెప్పి పంపాడు.

భాస్కరం దర్శకత్వం క్రింద రిహార్సల్సు జరిగాయి. చెప్పినట్లు చేయటం మోటు కొందరికి. ఒక్కొక్కడు తనేదో సాధు పాత్ర ధరిస్తూ, మహా వికటంగాను, వికృతంగాను నవ్వుతా నంటాడు; "ఏమండి, అవచ్చే అమ్మాయి మీద చెయ్యి వేసి నటిస్తా నంటాడు" మరో పాత్రధారి...తన పాత్రకూ స్త్రీపాత్రకు సంబంధం లేక పోయినా!

భాస్కరానికి లోకం పోకడ విచిత్రంగా చూపట్టింది. సమాజం స్త్రీ కెంతటి నీచస్థానాన్ని కల్పిస్తుందో చూచి విచారపడాడు.

రాధను తీసికొనిరావటానికి భాస్కరం వెళ్ళాడు...,రాధతండ్రికి ఒంట్లో కులాసాగా లేదు;

"ఇదిగో చూడండి భాస్కరంగారు. రాధను ఒంటరిగా పంపి ఎరుగను... తప్పిందిగాదు. చిన్నపిల్ల...యిలా మా మర్యాద కాపాడతారో" అని రాధ తండ్రి భాస్కరం చేతులు పట్టుకొని మరీ మరీ చెప్పి అప్పగించాడు రాధను భాస్కరానికి.

"రాధ నా చెల్లాయి...మా యింట్లో వుంచుకొంటామనుగా...నా భార్యతో వుంటుంది" అంటూ మాటయిచ్చి బయలుదేరాడు భాస్కరం రాధతో పాలానికి. కాని తీరా దారిలో అనుకొన్నాడు భాస్కరం తను తీసికొన్న బాధ్యత బహు కష్టమైందేనని. పాలెం చేరేపాటికి భాస్కరాన్ని రాధ అర్థం చేసికొంది—"అందుకే "అన్నాయ్" అని పిలవటం అలవాటు చేసికొంది.

* * •

పాలెంలో అడుగు పెడుతూండగానే గుంపులు గుంపులుగా ప్రజలు రాధ నదేదో ఆటవస్తువుగా చూడటానికి వచ్చారు. భాస్కరం విస్తుపోయాడు...రాధ యేమనుకొంటుందో! రాధ అందరికీ ఓ నమస్కారంచేసి భాస్కరం యింట్లోకి వెళ్ళిపోయింది.

"ఇదిగో శారదా...రాధ నెలా కనిపెట్టి వుంటావో జాగ్రత్త!...వాళ్ళ నాన్న మరీ మరీ చెప్పారు" అన్నాడు భాస్కరం— "నాకు తెలియదుటండీ!" అంది శారద.

* * *

ఏ ప్రయత్నంలోనైతే తాను విజయాన్ని సాధించాననుకొన్నాడో ఆ ప్రయత్నంలోనే తా నోడి పోతున్నానా అనిపించింది భాస్కరానికి. తాను ఓడిపోవటం లేదు. సమాజం ఓడిపోతోంది. ఆ ఓటమిని తన కంటగడుతోంది. లోకం పోకడలోని విలాసం బహు వింతగా తోచింది భాస్కరానికి.

తనవారిని పల్లెత్తుమా టెవరైనా అంటే సహించలేనివాడు, పరాయి స్త్రీని, ముఖ్యంగా కొద్దిగా స్వతంత్రంగా బ్రతికే స్త్రీని మహా తేలికగా మాటలాడటం ఓకళగా ఆరాధిస్తున్నారు వీరు. అంగుళం అంగుళానా స్వార్థంతో జీర్ణించుకొన్న ప్రపంచాన్ని చూచాక తనేదో తెలిసికొన్నా ననుకొన్నాడు భాస్కరం...

నాటకంరోజు దగ్గర పడుతోన్న కొద్దీ... రిహార్సల్సు ఎక్కువ పెట్టాడు భాస్కరం. అప్పుడే కొందరు నోటితో నవ్వి, నొసలతో వెక్కిరించారు. కొందరు ప్రక్కకు వెళ్ళి పకపకలించారు.

"భాస్కరం సెలవుపెట్టి కాలాన్ని సరిగానే వినియోగిస్తున్నాడు," తన వ్యంగ్య

నటో ధోరణిని బయటపెట్టారు కరణంగారు.

భాస్కరం తనను ఎవరో కొరడాతో చరిచినట్లు ఫీల్ అయ్యాడు.

"ఈ అమ్మాయీ, బాగానే గణిస్తోందిలా వుంది" మరో బాణం వదిలారు పోష్టుమాష్టరు గారు! భాస్కరం కళ్ళవెంట నీళ్లు తిరిగాయి! పాపం రాధను వారలా అన్నందుకు...... ప్రక్కనే ఏదో చదువుకుంటూ యీ మాటలను రాధ విన్నది—భాస్కరం ఖిన్నుడయ్యాడు.

రాధముందు తామేదో పెద్ద కళాజీవుల మొనట్లు పిచ్చిగా వెర్రిగా నటించటం మొదలెట్టారు కొందరు. 'తాను చేసేదంతా నటనలో భాగమే ననుకొంటూ'—అలా కాదు యిలా అంటూ సరిదిద్దబోయిన భాస్కరం అది తనకుమించిన పని అని వెంటనే గ్రహించాడు.

పెద పాత్రధారి మొదలు—చిన్న పాత్రధారి వరకు అనవసరంగా, కల్పించుకొని రాధతో మాటాడటానికి ప్రయత్నించే వారే—రాధ ముక్తసరిగా జవాబిచ్చేది—భాస్కరంతో ఆప్యాయంగా మాట్లాడేది.

రచ్చబండమీద భాస్కరం—రా ధ--- అంటూ ప్రారంభమైన గుసగుసలు అర్ధరాత్రి వరకు అవీధి ఈవీధి పచార్లుచేసి ప్రభాత సమయానికి నీలాటిరేవుదగ్గర, కరణం గారి మంచినీళ్ల బావి దగ్గర కాలక్షేపంచేసి, తెల తెల్లవారేసరికి వూరంతా వ్యాపించాయి! "రాధా భాస్కర ప్రణయం" అంటూ పోష్టుమాష్టరుగారు పాట కట్టటం —డ మరచిపోయి - కూనిరాగాలు తీశాడు...

ఇవన్నీ భాస్కరానికి తెలియకపోలేదు—అయినా స్తబ్దుగా వూరుకొన్నాడు లోలోపలే బాధపడుతూ...రాధకు వినిపించేలా యెంతమందో మాటాడారు...పాపం రాధ యెంత బాధపడుతోందో!

వ్యక్తి స్వాతంత్ర్యం-విశాల హృదయత-సహృదయత-అన్నీ నినాదాలుగానే నిలచిపోయాయీ అనిపించింది-

రాధ ఆవూరు చేరిన కొద్ది గంటలలోనే అరంచేసికొంది-ఆ ప్రజల మన సత్వం-కాని భాస్కరం ఆపాషాణ రేణువుల్లో-ఓ ఆణిముత్యం అని గ్రహించింది-రాధకు వీరి ప్రవర్తన క్రొత్తగా యేం లేదు...తను క్రొత్తలో నాటకాలు వేసేటప్పుడు ఇలాంటి వాతావరణం బాధ కలించినా తనిప్పుడలవాటు పడిపోయింది...కాని భాస్కరం పడుతూన్న బాధకు మాత్రం విచారపడ్డది-భాస్కరంలోని నిర్మలత్వం... రాధను ముగ్ధరాలిని చేసి వేసింది.

* * *

ఎలాగైతేనేం నాటకం అయిపోయింది. రాధ నటించింది. నిర్మలంగా...నిశ్చలంగా పాత్రలో లీనమై...ఆ ఔచితి భాస్కరానికి తప్ప మరెవ్వరికీ అర్థం కాలేదు—

కొందరు తమ నటనలకు అద్భుతం, మహాద్భుతంలాంటి మారుపేర్లు తగిలించుకొని ...మహావికృతంగా నటించారు - సభ్యతకు చాలదూరంగా పరుగెత్తారు. ఇదంతా ప్రేక్షకులు, ముఖ్యంగా రాధ చూడాలని వారి అభిలాష. తనేదో సాంఘిక ప్రజాచైతన్యాన్ని తీసికొద్దామనుకొన్న భాస్కరం ప్రయత్నం బూడిదపాలైన పన్నీరయింది. తానాశించింది వొక్కటి జరగలేదు; నాటకం నాశనమైంది-రాధను గౌరవంగా చూడలేకపోయారు వూరి ప్రజలు-భాస్కరం చెప్పరాని అవమానం పొందినట్లు ఆవేదనపడ్డాడు. సంకుచిత భావాలతోనూ, స్వార్థంతోనూ, సమాజం అధమావస్థకు దిగజారిపోతోంది.

రాధను ప్రక్కవూరి స్టేషన్‌కు రైలెక్కించటానికి, బండికట్టించి, నాటకం అయిపోగానే బయలుదేరాడు భాస్కరం.

రాధ బండిలో కూర్చుంది. బండివెనకాలే నడుస్తోన్న భాస్కరం తలలో యెన్నో ఆలోచనలు దొర్లిపోతున్నాయ్.

మౌనంగా నడుస్తోన్న భాస్కరం తల పైకెత్తి "రాధమ్మా!" అన్నాడు...

రాధ భాస్కరం కేసి చూచింది. చీకటిగా వున్నా మనుషులు కన్పిస్తూనే వున్నారు.

"రాధా నీకు చాల అగౌరవం జరిగిందని నాకు తెలుసు...నన్ను క్షమించు" అన్నాడు భాస్కరం భారంగా.

రాధ నవ్వింది. "అదేమిటి అన్నాయ్! నాకేం అగౌరవం జరగలేదు. శారదక్కయ్ యెంతో ఆదరించింది. నీ వెంతో అభిమానించావు...ఇక నాకు కావాలిసింది ఏముంది? ఇతరుల మాటంటావా అది లోకం పోకడ" అంది.

భాస్కరం మాట్లాడలేకపోయాడు.

"అది కాదన్నాయ్...ఒక్క మాట చెపుతా విను...నీకన్నా తక్కువ విద్యావంతురాలినైనా ఈమార్గంలో అనుభవంగల దాన్ని నేనే...జీవిత లక్ష్యం వైపు ప్రయాణం చేసే మనం కొంత అభిమానాన్ని చంపుకోవాలి - యెన్నో విపరీతశక్తులను యెదుర్కోవాలి ... బాధపడాలి. నేనెందుకు కష్టపడాలి అనుకొంటే సమాధానం దొరకదు...జీవితం అంటే అనుభవమే" అని 18 యేళ్ళవయస్సులో వున్న రాధ చెపుతూంటే, అనుభవం మూర్తీభవించిన రాధ ముందు భాస్కరం చిన్నవాడై పోయాడు.. రాధ మాటాడుతున్న ప్రతిమాట యెంతో గంభీరంగా వుంది.


"అదికాదు రాధా ... నీలాంటి నిష్కల్మషుల నెందుకు యీ సమాజం, వినోదంగా చూస్తోంది —" భాస్కరం ప్రశ్నించాడు రాధను.

"అన్నాయ్! శిలలను కరగించే అమాయిక కోయిల ఏంచేసిందని...పలు కాకి మూకలు దాన్ని హింసిస్తున్నాయ్! అలాగే ... మంచిని చెడు యెప్పుడూ జయించాలనే చూస్తూవుంటుంది ... వీటిని ప్రతిఘటించాలని విఫలప్రయత్నం చేసేకన్న ... మౌనంగా వూరుకొంటేనే యెక్కువ ప్రయోజనం చేకూరుతుందేమో?"

"ఏమైనా రాధమ్మా...మన మెంత పవిత్రంగా బ్రతికినా ... యీ మార్గంలో ... మనలను పవిత్రంగా చూచేపాటి సహనం సంస్కారం హీనసమాజానికి లేవు" అన్నాడు.

రాధ మాట్లాడలేకపోయింది కొద్దిసేపు. ఆమె కనుకొలకులు చెమ్మగిల్లాయి. ఆ చీక

(49-వ పేజీ చూడండి)



[ఉద్యోగపర్వమునుండి]

క. అని పలికి మహారాజా, విను మని ధృతరాష్ట్రుతోడ వెండియుఁ దా ని
ట్లని చెప్పె వాసుదేవుఁడు, తనమది నఱ లేక కార్యదశ దెలియంగన్.

ఆ. వారితండ్రిపాలు వారికి నిచ్చి నీ, పాలు నీవుఁ బుత్రపౌత్రచయము
ననుభవించి సుఖులరై యుండుఁ డిది బంధు, మిత్త్రసుజనకోటిమెచ్చు తెఱఁగు.

క. ఎఱుఁగవె యజాతశత్రుని, నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నె
త్తెఱఁగున ననువర్తించెనొ, యెఱుఁగవె తగుచేవ గలుగు టెఱుఁగవె యధిపా.

వ. నీ వెఱుంగు దైనను జెప్పెద విను మింద్రప్రస్థపురంబుననుండి పాండవాగ్రజుండు నీకుం బెంపునం బేరునుం జేయం గోరి.

చ. మద మడఁగించి భూపతి సమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁ జే
యుదు నని పూని దిగ్విజయ మున్నతిఁ జేసి మహావిభూతితో
మదిమది నుండ నీసుతుఁడు మంత్రులు సౌబలు జూద మార్చి సం
పద గొని యంతఁ బోవక సభన్ ద్రుపదాత్మజ భంగపెట్టరే.

ఉ. దానికి నీ వొడంబడితి ధర్మజుఁ డంతయుఁ జూచి సత్యముం
బూని వృకోదరార్జునులు బొంగులుగాఁ బెడచేతఁ గన్న నీ
రూనఁగ నొత్తుకొంచుఁ జని యుగ్రవనంబున దుఃఖమగ్నుఁడై
దీనత నుండి పూన్కి దగఁ దీర్చియుఁ గూడి మనంగఁ గోరెడిన్.

క. తనుఁ దాన పోలుఁ గాకే, మన వచ్చు నజాతశత్రు నతిశాంతతయున్
వినయము గౌరవమును నే, జనపతులకుఁ గలవు సెపుమ సౌజన్యనిధీ.

క. ఏ నిం తాడితి నీనం, తానం బిరుదెఱఁగునకు హితము గోరి భవ
త్సూనుని మతి యతిలోభము, మానిచి పాండవులఁ దెమ్ము మనుజాధీశా.

ఉ. వారలు శాంతశూరులు భవచ్చరణంబులు గొల్వఁ బూని యు
న్నా రటుఁ గాక మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు భూవర రెండుదెఱంగులందు నీ
కారయఁ బధ్య మేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా.

చ. అనవుడు రోమహర్షణము లంగములం బొడమన్ సదస్యు లె
ల్లను బ్రియ మంది నెమ్మనములం బురుషోత్తముఁ డింత యొప్పఁ బ
ల్కనె మఱుమాట లాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం
దనువరి యెవ్వఁ డంచు నచలాకృతులై నెఱి నూరకుండఁగన్.

వ. జామదగ్న్యమహాముని సుయోధనుతో ని ట్లనియె.

సీ. వినుము దంభోద్భవుం డనురాజు దన కెదు రెవ్వరు లేరంచుఁ గ్రొవ్వి నరుఁడు
నారాయణుం డనువారలు గంధమాదన మనునగమునఁ దపము సేయ
వారిపైఁ జని యాహవమునకుఁ బిలిచిన నమ్మునీంద్రులు వల దని యనేక
విధములఁ జెప్పంగ వెండియుఁ బోకున్నఁ గుశముష్టి నుజ్జ్వలవిశిఖవృష్టి

ఆ. గురిసి నరుఁడు సేనఁ గూల్చి యాతని భంగ, పెట్టి పట్టి విడిచె నట్టియమ్మ
హాత్ము లిపుడు పార్థుఁ డనఁ గృష్ణుఁ డనఁగ వీ, లార్థ కలితజన్ము లైరి సూవె

వ. కావున నాదంభోద్భవుచందంబున నుద్ధతి వాటించుటయు నరనారాయణులతోఁ దొడరుటయు మీఁద మే లయి యుండదు పాండవులతోడి పొందు మేలనిన యనంతరంబ కణ్వుండు దుర్యోధనున కి ట్లనియె.

కణ్వుండు దుర్యోధనునితో గరుత్మంతుని వృత్తాంతంబు సెప్పుట

క. అది వోలుఁ దన్ను నెదిరిని, మది నెఱుఁగక నిగ్రహించి మద మెత్తుట యొ
ప్ప దహంకారం బొనరిం, పదె పౌరుషహానిఁ దొల్లి పక్షీంద్రునకున్.

వ. అది యె ట్లనిన.

సీ. అమరేంద్రరథసూతుఁ డైనమాతలి దనసుత గుణకేశికిఁ బతిఁ దగంగ
నారసి యార్యకుం డను భుజంగాధిపు మనుమనిఁ జికురునితనయు సుముఖు
నర్థిమైఁ గోరిన నార్యకుం దుమ్మలికంబుతో ని ట్లను గరుడుఁ డితని
తండ్రి వధించి యెంతయు నల్కమై వీని నిం కిట నెల సమయించువాఁడు

ఆ. గాఁగఁ బూని పోయెఁ గావున నే మియ్య, కొనఁగ నేర మనిన విని బలారి
నడిగి పడసి యిత్తు నాయువు రం డని, వారిఁ గొనుచు నరిగె సారథియును.

వ. వారల భాగ్యంబున నప్పు డింద్రుండును నుపేంద్రుండును నొక్కచో నుండంగని మాతలి యక్కార్యంబు విన్నవించినం గరుణించి జిష్ణుండు విష్ణునకుం జెప్పి చేయించువాఁడై వైనతేయుదెసకుం దన చాలి సుముఖుం జిరాయురుపేతుం జేసిన.

క. మాతలి పాణిగ్రహణం, బాతనిఁ జేయింపు మన్న నంతయు విని తా
నేతెంచి గరుడుఁ డతికో, పాతురుఁడై రేఁగి పలుక నమరాధిపుతోన్.

వ. వాసుదేవు సన్నిధి ని ట్లనియె.

క. విను నీ వదితిసుతుండవు, వినతకొడుక నేను విష్ణు వీఁగెడుమనకున్
జనకుఁడు గశ్యపుఁ డొక్కఁడ, దనుజుల శోధించి చంపుదమ యిరువురమున్.

క. ఏమిట నీ కేఁ దక్కువ, నామేరకు నడ్డపడితి నావుడు నింద్రుం
డీమహనీయమహిమకును, ధామము విష్ణుండు గాక తక్కొరుఁ డగునే.

వ. అనినఁ గటకటంబడి గరుత్మంతుండు.

ఉ. తమ్ముఁడ నీవు నాకొలఁది తథ్య మెఱుంగక నాకు నీచభా
వ మ్మగుభంగిఁ జేసితివి వాసవ యియ్యదితిప్రసూతవం
శ మ్మఖిలమ్ము దాల్తు నొకసన్నపుటీకన యిట్టినన్ను నీ
విమ్మెయి, దూలపుత్తె యని యీక్షణరోచులఁ గెం పెలర్పఁగన్.

వ. ఉన్నం గనుంగొని కోపించి వాసుదేవుండు వెడనవ్వు నవ్వుచు.

క. నీవేటిమోపుకాఁడవు, నావెరవున నిన్ను నడపినను గర్వం బే
లా వెడఁగ యంచుఁ దనముం, జే వీఁపున నిడ సురేంద్రజిత్తు వికలుఁ డై.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, దెఱచుచు ద్రేఁ గడరి సొగసి త్రెల్లి వివశుఁ డై
యఱచిన నోడకు మని హరి, నెఱి నక్కఁగఁ దోచి యెత్తె నెగయంగఁ గృపన్.

వ. ఇవ్విధంబున గేశవుండు గరుణించి గరుడుని ననునయించి యింక నవుదానికి సేద్దతి మాని బుద్ధిగలిగియుండు మని పీడ్కొలిపి పుచ్చినం బోయెం గావున గర్వంబు గొఱ గా దింతయు నీ మహానుభావుం డెఱుంగునని నారదుం జూపి యితండు మాతలికన్యాకార్యంబునకుఁ దోడై నడచె నడుగు మదియకాదు సర్వేశ్వరుం డగు మాధవుమాహాత్మ్యం బితనికిం గరతలామలకంబయి యుండుఁ బ్రభవిష్ణుం డగు నాదివిష్ణుఁడు గదా యీ కృష్ణుం డీతని సహాయత్వంబు గల కౌంతేయుల తోడం గూడి మనకి కార్యం బనిన నారదుండు ధార్తరాష్ట్రు నాలోకించి.

క. బలవంతులబలములు న,గ్గల మగు బల మెదురఁ గలుగఁగాఁ గీడ్పడు నే
కాలందులవారికి గర్వము, నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభంగిన్.

వ. అని వెండియు ని ట్లనియె.

ఆ. ఇదియ కాని చేయ నెద్దియే ననుచు ని, ర్బంధవృత్తిఁ దలఁపు వట్టికొనిన
నట్టివాని కెందు నలజడి వాటిల్లు, గాలవుండు గుఱియ కాఁడె మనకు.

వ. వినుము విశ్వామిత్రుపాల విద్యాభ్యాసంబు సేసి గాలవుం డను మునికుమారుండు గురుదక్షిణ యేమి సమర్పింతునని యడిగిన నతం డేమియు నేల యని యుడిపిన నుడుగక యెన్ని సెప్పిన నన్నింటికి నన్ని సెప్పి నిర్బంధించినఁ గట్టి కటంబడి యత్తపోధనవర్యుం డష్టశత శుద్ధధవళవర్ణంబు లై యొక్క కర్ణంబు నీలంబైన యుత్తమాశ్వంబు లెన మన్నూఱు దెచ్చి యిమ్మని పలికినం బోయి.

తే గాలవుం డవ్విధము ఘోటకముల నెందుఁ, బడయ లేక చింతాభర భ్రాంతుఁ డగుచు
వెడలి యాహారనిద్రలు విడిచి తా మ,హాపథముఁ బోదుఁ గాక ని యరిగి యరిగి.

వ. ఒక్కచో గరుడునిం గని బాలసఖుండు గావున నతనికిం దనవృత్తాంతంబు సెప్పిన నతండు గరుణాభరితుం డై.

క. దేవతలు గాని యిట్టివి, గావింపం జాల రీసకలదిక్కులలో
దేవేంద్రుదిక్కు బహుదివి, జావానం బందుఁ బోద మని మునిపుత్రున్.

క. అఱకడ నిడి ప్రాఙ్ముఖుఁడై, పఱచి జలధిలోనఁ జదలఁ బాఱెడునెడఁ జె
య్యాఱి దప్పి నిలువఁ జాలక, యొఱగిన గాలవుని డించె నొకగిరిమీఁదన్.

వ ఇట్లు డించి దప్పి దేర్చి యందుఁ గశ్యపనందనుండు శాండిలి యను నొక్క తపస్వి శాపంబునఁ బక్షంబులు డుల్లి యనుగ్రహంబునం గ్రుమ్మఱ వచ్చిన విషాద మోదంబు లనుభవించి యట సనుట సాలించి మగుడ మహీతలంబునకు మునికుమారుం దెచ్చి యయాతి తన నెచ్చెలి యని ప్రతిష్ఠానపురనాథుం డగు నతని కడకు నాతనిం దోడ్కొని చని యగ్గాలవు తెఱం గెఱింగించిన నతండు.

క. తన కట్టిగుఱ్ఱములు లే, కునికిని మాధవి యనంగ నొప్పెడుపుత్రిన్
ముని కొసఁగి దీనికై యే, మనుజేశుఁడు నీఁడె హయసమాజము ననుచున్.

వ. ఇట్లొసంగినం దోడుకొని.

తే. ఇట్టిహయములు గలరాజు లెవ్వ రొక్కొ, యనుచుఁ దిరిగి యయోధ్యకుఁ జని తదీయ
నాథు నిక్ష్వాకుఁ గనిన నన్నరవరుండుఁ, దనకు నిన్నూఱ కాని లే వనియె హరులు.

క. అన విని మాధవి ఋషి కి,ట్లను నొక్క మహానుభావునతులవరమునం
దనయవతి నయ్యె నేఁ గన్యన యగుదుం గాన నిమ్ము న న్నీతనికిన్.

వ. ఒక్క సమయంబు సేసికొని యిచ్చి గుఱ్ఱంబులు వచ్చినవి యెల్ల రాఁ బుచ్చి కొమ్మనిన గాలవుండు నవ్విధంబునకు సమ్మతించె నపత్యార్థియై యిక్ష్వాకుండును నయ్యంకువునకు భార్యయగుట పుత్రజన్మావధిగా నొడివి యశ్వంబుల నొసంగి కన్యకం బరిగ్రహించి దానియందు వసుమనస్సుం డను కొడుకుం బడసి గాలవునకు నమ్మగువను మగుడ సమర్పించినఁ జూచి యద్భంగిం గలచోట్ల నెల్ల నరసి తురంగంబులం గావించికొమ్మని యతనికిం జెప్పి సుపర్ణుండు సనియె మఱియు మహీతలంబునం గ్రుమ్మరి యమ్మునికుమారుండు గందువ లెఱింగిపోవం బోవ.

క. ఆ సమయంబునను దివో దాసుఁడు గాశీశ్వరుండుఁ దరుణికి నిన్నూ
ఱేసిహయంబుల నిచ్చి మ,హాసత్త్వుల సుతులఁ బడసి రథిక ప్రీతిన్.

వ ఇట్లు క్రమంబునఁ గాశీశ్వరునకుఁ బ్రవర్ధనుని భోజపురనాధునకు శిబిం గవిక యక్కన్యకం గొని వెండియు వసుంధరం దిరుగుచుండ గరుత్మంతుండు గ్రమ్మఱి వచ్చి యమ్మునితో నీ వింక జాలింబడవలవ దొక్క కారణంబున

నీరాజులు మువ్వురకు నివ్వాజులు గలిగె నంతియకాని యొండెడ నీచందంబున మొత్తంబులై దొరక నేర వియ్యాజు నూఱు గుఱ్ఱంబులను గురునకు సమర్పింపు మొక్కటి సెప్పెద విను మని యిట్లనియె.

క. ఈముప్పురు తెఱంగున దగ, నామునియుం గొడుకుఁ బడయునట్లుగ నిమ్మా
కోమలిని గొంతకు ని, శ్యామిత్రుని కట్టుమైన సంప్రార్థనతోన్.

వ. అవి తానునుం దోడు వని యత్తపస్విపాలికిం బోయి యత్తెఱం గెఱింగించి గాలవుం గానిపించి యీతండు బాలుండు నీవు దయాళుండ వితనిం గృతార్థుం జేయవలయు నవి ప్రార్థించి పక్షిరా జక్కార్యంబు చక్కంజేసిపోయిన.

క. మునివరుఁ డష్టకుఁ డనియెడు, తనయుఁ బడసి శిష్యునకు సుదతి నొప్పించెన్
వనితయుఁ దపంబు సేయం, జనియెను గాలవున కిట్టిచరితము గలిగెన్.

వ. కావున నెట్టివారికి నిర్బంధము దగదు దుర్మానంబు దుర్దశ నాపాదించు నయ్యయాతి దుర్మానంబునం గాదె పుణ్యలోక పరిభ్రష్టుండై మాధవీ పుత్రులగునన్నలువురు దౌహిత్రులకతంబున నూర్ధ్వగతి గనియె నట్లగుటం జేసి.

క. నిర్బంధము దుర్మానము, దుర్బుద్ధికిఁ గాక తగునె దుర్యోధన నీ
మార్బలమె పాండవులకున్, దౌర్బల్యము వాపు శుభము దలఁకొను నంధిన్.

వ. కృష్ణునిమాట విని నీ వికౌరవాన్వయంబు రక్షింపు మనియె నివ్విధంబున నమ్మువ్వురుమునీంద్రులు సెప్పినహితోప దేశంబులదెస ననాదరంబు సేసి గాంధారేయుండు రాధేయుం గనుంగొని చే యప్పళించి నవ్వి వీర లింతవెఱ్ఱు లగు దురే యని పలికి వారల నవలోకించి.

దుర్యోధనుఁడు నారదాదిమునుల మాటలు వినక నిరాకరించుట

క. మునులార నన్ను విధి యే, మని మును పుట్టించె నట్టు లయ్యెడుఁ గాకీ
వినఁ జవి గాని పలుకులకుఁ, బని గలదే యుడుగుఁ డింక బహుభాషణముల్.

వ. అనిన విని ధృతరాష్ట్రుం డమ్మహామునులతో ని ట్లనియె.

తే. మీరు సెప్పిన బుద్ధులు గారవమునఁ, జేయఁ గాంచినఁ బుణ్యంబు సేయ నెట్లు
నాముఖంబునఁ గార్యంబు నడవ దేమి, సేయువాఁడ నొండెద్దియుఁ జెప్ప లేదు.

క. అని యతఁడు శౌరితో ని,ట్లను నిహముం బరముఁ గలుగునట్టి విధము నీ
వనఘా చెప్పితి నాకుం, జనవు ననువు లేదు దీని నమ్మతి నడపన్.

ఆ. మందబుద్ధి నాదునందనుఁ డీవు పో, రానిచుట్టమవు మహానుభావుఁ
డవు దయార్ద్రచిత్తుఁడవు వీనిఁ దేర్పవే, యనునయించి యెట్టులైనఁ గృష్ణ

క. అనిన ముకుందుఁడు దుర్యో,ధనుతో ని ట్లనియె విమలతరవంశమునన్
జనియించి తెల్లగుణముల, ననూనుఁడవు నీకు నీ దురాగ్రహ మగునే.

చ. తులువలు గాక యిట్టిదొర దుర్ణయవృత్తికిఁ జొత్తురయ్య పు
త్త్రిలు ననుజన్ములుం జెలులు దుష్టపథంబునఁ బోవ కుండఁ జు
ట్టలుఁ దగువారుఁ దండ్రియు నొడంబడఁ జేయుము కార్య మల్పబు
ద్ధులవెడమాట లూఁకొనకు దోసము సేగియు వచ్చు నమ్మెయిన్.

క. పాండిత్యశౌర్యనిత్యులు, పాండుసుతులు వారిఁ గూడి బ్రదుకుట ధృతరా
ష్ట్రుండును బాహ్లికుఁడును భీ, ష్ముండు గురుఁడుఁగోరు తెఱఁగు సూవె నరేంద్రా.


ఆ. విను మనత్యలోభమున సిరి యగునె యాఁ, కొనిముసిండిదినినఁ గ్రొవ్వులావుఁ
గలుగునయ్య శకునికర్ణదుశ్శాసన, మంత్రితంబు గార్యతంత్ర మగునె.

శా. తోడం బుట్టినభీమపార్థులమహాదోర్దర్పముల్ లాఁతులై
తో డంచుం బెఱవారి దుర్బలుల నెందుం జొచ్చి దైన్యంబునం
గూడం బెట్టెదు నీవ పాండుసుతులం గుందింపఁగా నత్యముం
బాడిం దప్ప రొకప్పుడుం గినియ రాబంధుత్వ మే లొల్లవో.

★

బంధు

ఎంత మన



పూర్వమునుంచి దానధర్మములకు, అతిథి సత్కారములకు ఆలవాలమైదిన భారతదేశం. అడవులలో ముక్కు మూసుకొని తపస్సుచేసే మునులు, గృహస్థులు, రాజులు, నిరుపేదలు ప్రతివారు అతిథిసత్కారంఅంటే అనంతుని సత్కారంకన్న ఎక్కువనుకునే వారు.

కాలక్రమేణా దేశంలో మార్పులు వచ్చాయి. 20వ శతాబ్దం వచ్చేసరికి మనుష్యులు బాగా మారిపోయారు. లేనటువంటి దానిని వాళ్ళకు వీళ్ళకు అతిథిసత్కారము పేరిట ఖర్చుపెట్టి తమ కుతకృత్య చేసుకోవడం వెఱ్ఱితనం అనుకునేంత తెలివి వచ్చింది. భోగాలమీద, విలాసాలమీద వ్యామోహంతోపాటు ధనకాంక్ష కూడా ఎక్కువైంది. ఎంతవస్తున్నా చాలదనేతృష్ణ ఎక్కువైంది. ఈ పరిస్థితులలో అతిథిసేవకు తావెక్కడ!

అతిథిసేవ అనగానే జ్ఞప్తికివచ్చేది ముఖ్యంగా బంధువులు, బంధుమర్యాద. నిజంచెప్పాలంటే ఈ బంధుమర్యాదలో ఎన్నో రకాలు, ఎన్నో తరహాలు, ఎన్నో పద్ధతులు ఉన్నాయి. భగవంతుని సృష్టిలో ప్రతివిషయం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి మరొకదానికి పూర్తివ్యతిరేకంగా ఉంటుంది. ఈవిషయం ఎక్కువగా భార్యాభర్తలలో కనిపిస్తుంది. భర్త వితరణబుద్ధి గలవాడైతే భార్యామణి లోభి. భర్తకాని లోభి అయితే భార్యామణి దానశీలవడం తథ్యం.

ఇదేవిధంగాపెట్టి కొందరు పేరుతె
కుంటే, పెటకుండానే పేరుతెచ్చుకి
వాళ్ళు కొంతమంది. ఇంతమంది బ
లను విడిచి వెళుతామా అనిపించే బంధ
లుంటే, ఎందుకొచ్చామా భగవంతు
ఎప్పుడు బయటపడతామా అని చెం
వేయించగలిగేటట్లుచేసే బంధువులు కొ
రుంటారు. ఉన్నది కొద్దయినా ఇత
కొఱకు ఖర్చుపెట్టేబంధువులు కొంద
వచ్చినవాళ్ళదగ్గర వాళ్ళకు తమకున్న
సరిపోయేటంత పనులు చేసే బంధువు
కొందరుంటారు. ఈ భిన్న ప్రవృత్తు ంధ
లను చూస్తుంటే ఆశ్చర్యంతోపా న
కూడా వస్తుంది.

ఎం.

ఒకసారి మా బంధువుల ఇంటికి త
సరిగా వెళ్ళవలసి వచ్చింది. వాళ్ళు ఏవ
గొప్పవారు కారు. అభిమానస్తులవడ
ఒకరిదగ్గర చేయిచాచక ఉన్నదానితో
గురిలో పరువుగా కాలక్షేపం చేస్తున్నా
అనుకోకుండా 10 రో.. లుండ
వచ్చింది. మరొకచోటికి మారుదామ
వారు మీ రెంతకలవారైతే మాత్రం 10
మాకు కలిగినది పెటలేకపోతామా అని
కించపడ్డారు. 4 రో.. తరువాత ఒక
ఆ భార్యాభర్తల మాటలు సన్నగా
చాయి. ఎంత తిరిగినా సొమ్మెక్క
జతపడలేదని, రేపు కనక కట్టకపోతే
వాడిపేరు కొట్టేస్తారని ఆ గృహస్థు ఎ
ఆ వేదనతో, భార్యతో చెప్తున్నా
ఆమె విడిచిన నిట్టూర్పు నాకు స్పష్ట
వినపడింది. ఇంట్లో ఉన్నదాన్ని
బంధువును, ఆ మాత్రం నన్నడగకూ
పిలిచి ఇస్తే ఏమనుకుంటారో, ఈ ఆల
లతో రాత్రంతా నిద్దరపట్టలేదు. తెల
ఎలాగైనా వాళ్ళకు సహాయం చేయా
నిశ్చయంతో కొంత పెకముచి. అలా

...ర్యాద

...స్తత్వాలు!

ఇవ్వమన్నాను. ఆమె మతరాము ఒప్పుకో లేదు. నిన్నుండమని 4 రోజులుంచుకున్నందుకు నీదగ్గర తీసికోమన్నావా, ఎక్కడో చూస్తారులే అమ్మా అని తీసికోంది కాదు. మీకు నామీద అంత అభిమానం లేక పోయాక నేను మీ ఇంట్లో ఉండటం ఎందుకని నిష్ఠూరమాడి, బతిమాలితే తప్ప తీసికో లేదు. ఆమరునాడే సామ్మందింది. నీడబ్బు నీవు తీసికోమని బలవంతాన నా చేతిలో పెటారు. ఇది జరిగి ఎన్నాళ్ళో అయింది. అయినా ఆ అభిమానదంపతులు ఎప్పుడూ నా స్మృతిపథంలో మెలగుతూనే ఉంటారు.

ఇది జరిగిన కొన్ని రోజులకే దీనికి వ్యతిరేకమైన మరోక సంఘటన జరిగింది. మాకు

కమలాదేవి ★

కొన్ని దూరపుబంధువుల ఊరికి పనిమీద వెళ్ళాను. వెళ్ళినది పట్నమే అవుటవల్ల బంధువుల ఇళ్ళకు వెళ్ళే ఇష్టం లేక హోటల్లో దిగాను. వచ్చిన పని 4, 5 రోజులలో అయేది. వెళ్ళినమరునాడు పని చూసుకుని హోటలుకు వెళ్ళుతున్నాను. త్రోవలో మాబంధువు కనిపించారు. ఏమమ్మా ఎప్పుడు రావటం, ఏంపని, సామానేది అంటూ కుశలప్రశ్న లారంభించారు. నిన్న వచ్చానని ఫలానా హోటల్లో దిగానని చెప్పాను. ఆయన చాలానొచ్చుకుని ఊళ్ళో మేముండగా హోటల్లో దిగుతావా పద పద మని హోటల్లో నా సామాన్లు రిక్షాలో పెట్టించి ఎక్కమన్నారు. ఆయన అంత ఆదరంతో నిర్బంధిస్తూంటే వెళ్ళక తప్పింది కాదు. ఆమెకూడా ఎంతో ఆదరంగా ఆహ్వానించింది. అన్నీ అయ్యాక హాలో కూర్చొని పేపరు తిరగేస్తున్నాను. వాళ్ళ అమ్మాయి కాలేజికి వెళుతూ వాళ్ల అమ్మను చిల్లరడిగింది. ఆమెవుంది, లేదనక, "హాల్లో కమలక్క ఉంది ఒకరూపాయి నేనిమ్మన్నా [illegible] తీసికెళు" అంటూ నాకువినిపించే



★ బంధుమర్యాద ★

టట్లు అంది. పనిలోవుండి ఇమ్మంది కాబోలు అనుకుని రూపాయిచ్చాను. కాసేటికి వాళ్ల అబ్బాయి 14 ఏళ్ళవాడు వచ్చి, అక్కా అక్కా ఒక్క రూపాయుంటే ఇయ్యి సాయంత్రంఇచ్చేస్తాను. అమ్మతో చెప్పకేం, అంటూ విలవెటితీసికెళ్లాడు. ఏమిటీవీళ్ళింత చనువుగా ఎలా అడగ్గలుగుతారా అని ఆశ్చర్యపడుతూంటే, అపరకాళిలా ప్రవేశించింది పెరుగుమనిషి. వస్తానే 'ఏవమ్మా ఇయ్యాల నాడబ్బు ఇస్తావా ఇయ్యవా. ఎన్నాళ్ళు తప్పించుకుంటావు' అంటూ కేకలు పెటేంది. ఆమె లోపలినుంచి వచ్చి కళ్లనీళ్ళ పర్యంతమై, అడగలేక అడిగినట్లు 'చెల్లెమ్మా ఒక్క 5 రూ ఇయ్యి, సాయంత్రం ఇచ్చేస్తాను' అంది. ఏంచేయను? కిక్కురుమనకుండా తీసిచ్చాను. డబ్బందిన పెరుగుమనిషి 'ఎవరన్నా చుట్టాలొస్తేనే మా డబ్బులు ముట్టేది' అంటూ వెళ్ళిపోయింది.

సాయంత్రం వంట గబగబ ముగించి చెల్లెమ్మా ఇవ్వాళ సినిమాకెళ్లదాము. ఎవరయినా వచ్చినప్పుడుతప్ప మీ బావగారు పంపరు అంటూ ప్రోగ్రామ్ వేసింది. ప్రొద్దున పెరుగుమనిషి కియ్యడానికి లేదందే సినిమాకు ఎలా వెళ్ళదామందని నాలోనే అనుకున్నాను.

వెళ్లేటప్పుడుకూడా తెచ్చుకుంటే మంచిదనిపర్సుతీసికెళ్లాను. రిక్షాలుదిగగానే చిల్లర లేదు. నీదగ్గరుంటె ఇయ్యి మార్చాక ఇస్తానని నాచేత ఇప్పించింది. టిక్కట్లుతీసికు రమ్మని కొడుక్కు డబ్బిద్దామని పర్సు తెరిచి ఒకటే గాభరా పడుతున్నది. ఏమిటి సంగతని అడుగుతే ఖంగారులో బీరువాలోంచి 10 రూ తీసి ఇందులో పెట్టడం మర్చిపోయాను. అయ్యో నా తెలివా. ఏం చేస్తాం. ఇవ్వాళ సినిమాచూచె ప్రాప్తం లేదు. పదండి ఇంటికి పోదాం' అంటూంటే తీరావచ్చాక చూడకుండా పోవటమేమని నేనేడబ్బిచ్చి టికెట్లు తెప్పించాను. 'అయ్యో పాపం నీచేత ఖర్చు పెట్టించాల్సొచ్చింది' అంటూనే సినిమా చూసింది. మరునాడు కాఫీలుతాగాక ఆయన అవరాబాదరా ఎక్కడికో వెళ్ళివచ్చి 'చూడమ్మా! ఒక్క 20 రూలుంటే ఇయ్యి. రేపు సాయంత్రం నువ్వెళ్ళే లోపున ఇచ్చేస్తాను' చాలా అవసరంగా కావాల్సొచ్చింది!' అంటూ చాలా మొహమాటంగా అడిగారు. ఇంటికి తీసికు వచ్చానుకదా ఆ మాత్రం కృతజ్ఞత లేదనుకుంటారేమోనని భయం. మారు మాట్లాడకుండా 20 రూ తీసిచ్చాను. ఇంక రేపు సాయంత్రందాకా ఉంటే ఇంకా ఎంత వదిలించుకోవాలో బాబూ అనుకొని ఆ పూట బండికే ప్రయాణం పెట్టుకున్నాను. మరి 2 రోజు లుండమని ఒకటే బలవంతం చేశారు. 'అకస్మాత్తుగా ప్రయాణం పెట్టుకున్నావు. ప్రస్తుతం డబ్బులేదు. త్వరలో నీ డబ్బు పంపించేస్తామని ఏమనుకోవద్దని' పదిసార్లయినా అన్నారు. ఇంతవరకు పంపలేదు. ఇక పంపుతారని ఆశకూడా లేదు. ఇది జరిగి 2 ఏండ్లైంది. అనువైనవరుసలుకల్పించుకొని మొహమాటంతో ఉక్కిరిబిక్కిరిచేసి పనిజరవేర్చుకోవడంలో సిద్ధహస్తులైన ఆ కుటుంబచాకచక్యాన్నిమాత్రం మరువలేకపోయాను.

క్రిందటి వేసవికాలం శెలవులకి అక్కయ్యగారింటికి వెళ్ళాను. అక్క బలవంతంమీద 10 రోజు లుండాల్సొచ్చింది.

ఆ ఇంటి ఇల్లాలి భర్త ఒక మాదిరిగా సంపాదనా పరుడనే చెప్పొచ్చు. ఒకరోజు అక్క, నేను, పిల్లలు వాళ్లింటికి చూడ్డానికి వెళ్ళాము. హాల్లో సోఫాలు అవీ అమర్చి ఉన్నాయి. అక్క కూతురు వెళ్ళగానే సోఫాల్లో కూచోబోయింది. లోపలినుంచి ఆ ఇల్లాలు గబగబా వచ్చి 'అక్కడ్డొద్దమ్మా పెద్దపెద్ద ఆఫీసర్లు వాళ్లు వస్తుంటారు. మాసిపోతే బాగుండదు.' అంటూ చాప వేసింది. కూచుంటుండగానే ప్రారంభించింది. తన ఇంటికి ఎలాటి ఆఫీసరు వస్తారో, తామెలా మర్యాదచేస్తారో, తమ కెంత ఖర్చవుతుందో మొదలైనవన్నీ. తన మాటేగాని మన మాట వినే ఓపికగాని తీరికగాని ఆమెలో కనిపించలేదు. 'చూడు తాయారూ, ఎప్పుడూ ఎవరో ఒకరు వస్తూనే ఉంటారు. అసలు చుట్టాలులేని రోజు ఉండదనుకో. అందులో సామాన్య భోజనం సామాన్య కాఫీ ఫలహారాలు కావు. రెండు పూటలా ఇన్ని రకాలు అమర్చిపెట్టేటప్పటికి దుంప తెగుతున్నదనుకో. రేపు నువ్వు మీ చెల్లెలూ మా ఇంటికి భోజనానికి రావాలి. ఊళ్ళో ఉన్నా ఎప్పుడూ రానేరావు అంటూ తమ గొప్పలతో బాటు మాకు ఆహ్వానాన్ని కూడా అప్పగించేసింది. మా ఎదుట ఇంకో కళ్ళ వంటూ మనుష్యులను ఆహ్వానించే ఆమె తీరుచూస్తే ఆశ్చర్యం వేసింది. ఆ ఆశ్చర్యంనుంచి ఇంకా తేరుకోక మునుపే ఎవరో ఆమె స్నేహితురాల్లు పిల్లలువచ్చారు. ఆమె గబగబా ఎదురు వెళ్ళి చంకనున్న పిల్లను ఎత్తుకుంది. ఆ వచ్చిన వాళ్లు కాస్త సభ్యతా సంస్కారం కలవాళ్ళు కనక మా ప్రక్కనే కూచోబోయారు. 'అయ్యో అయ్యో క్రింద కూర్చున్నారేమిటి' అంటూ రెక్కపుచ్చుకుని లేవదీసి సోఫాలో కూచోబెట్టింది. వాళ్లు వచ్చినందుకు ఎంతో మురిసిపోతూ చంకనున్న పిల్లను సోఫాలో కూచోబెట్టి కాఫీలు తేవడానికి లోపలికి వెళింది. వాళ్ళకి కాఫీలు ఇస్తూ తప్పనిసరిగా మాకూ ఇచ్చింది. రామరామ అది కాఫీ కాదు సరిగదా. ఫిల్టరు కడిగిన నీళ్ళన్నా కావు. అద్రవాన్ని గొంతులో జార్చలేక మనస్సు చేసే తిరుగుబాటును ఎదుర్కొంటూ 'నిజంగానే ఆమె చెప్పినట్లు ఈ కాఫీ సామాన్యమైనది కా' దనిపించింది. కాఫీతాగిన ఆఫీసరు భార్య. 'ఏమండీ కాఫీ ఇంత స్ట్రాంగ్ గా చేశారు. రోజూ ఇలాగే చేసుకుంటారా, లేక మేమొచ్చామని చేశారా' అంటూ పుటుక్కున మొహంమీదే అడిగింది. అప్పటికి గాని తెలియలేదు ఈ సెకండ్ హాండు కాఫీ మాకిచ్చి ఆమెకు మంచి కాఫీ ఇచ్చిందన్న విషయం. మనుష్యులనుబటి, అంతస్థులను బట్టి మారే ఆమె బంధు మర్యాదను తెలుసు

(55-వ పేజీ చూడండి)

నక్షత్ర ఫలితాలు

(14-5-58 మొదలు 20-5-58 వరకు)

బి. నరసింగరావు

గ్రహ స్థితి

శు	రవి బుధ కే		
కు	14 తేదీన రవి వృషభములో ప్రవేశించును. 17 తేదీనిగురుడు కన్యలో వక్రించును. మీన, మేష, వృషభ, మిధునములలో చంద్రుడు		
శ		రాహు	

* అశ్విని [చూ, చే, చో, లా] *

ఈ వారము మీకు యోగప్రదము. అధికారుల సహాయము, మీ ఫలుకుబడికి బుద్ధి బలము తోడుచేసి గతములో కలుగుతున్న ఆటంకములు గడచి కార్యసిద్ధిని పొందుతారు. బంధుసహాయముకూడా కలుగుతుంది. ఆర్థికస్థితి మెరుగుగా వుంటుంది. కవులు నూతన రచనలు ప్రారంభిస్తారు. 14, 15 తొందరలు తగి కార్యక్రమం ఒకరూపమునకు వస్తుంది. 16, 18, 19 చాంచల్యము అనిశ్చితస్థితి 17, 20 లలో మిత్రలాభము, కార్యానుకూలము, ధనలాభము. కవులకు గణితశాస్త్రజ్ఞులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము.

* భరణి [లీ, లూ, లే, లో] *

మీకు ఈవారము యోగదాయకముగా వుంటుంది. ధనాదాయము బాగుంటుంది. పండితగోష్ఠివల్ల నూతన గ్రంథపఠనమువల విజ్ఞానాభివృద్ధిచేసుకుంటారు. పిల్లలఅభివృదికి యేర్పాటుచేసిన పథకాలు ఫలిస్తాయి. కోరు వ్యవహారములు మీపరముగా తీర్పు అవుతాయి. ఉద్యోగసులకు హోదా పెరుగుతుంది. ఉపాధ్యాయులకు, పండితులకు, న్యాయవాదులకు మేలుకాలము. 14, 15 పండితగోష్టి, విజ్ఞానవృద్ధి, ధనలాభము. 17, 20 లలో కార్యసిద్ధి, విద్యార్థులకు పరీక్షలలో జయము.

* కృత్తిక [అ, ఈ, ఉ, ఏ] *

ఈవారము మీరు మాట నేర్పరితనంవల్ల కార్యసాధన పొందుతారు. ధనాదాయము వృది అవుతుంది. ఉద్యోగస్థులకు అనుకూలం. వెండి నగల వ్యాపారస్తులకు ప్రయాణమువల్ల లాభము. నూలు, బట్టలు, బియ్యము వరకులకు మేలుకాలము. కవులకు, గాయకులకు, నటీనటులకు యోగకాలము. 14, 15 ప్రయాణము, బంధుసమాగమము, మృగు మధుర పదార్థములతో నూ దధిక్షీరములతో నూ భోజనము. 17 న ధనలాభము. 20 న కార్యసిద్ధి.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈవారము మీకు శుభయోగము. బంధుమిత్రులను కలుసుకుంటారు. శుభకార్యాలో దనలో పాలొంటారు. ధనాదాయము వృద్ధి అవుతుంది. యత్నకార్యలాభం, వాహనయోగం వుంటాయి. పరోపకారముచేసి తృప్తిపొందుతారు. దూరప్రయాణం చేయవలసి వుంటుంది. బంగారము, నూలు, బట్టల వ్యాపారస్తులకు లాభము కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. 14, 15 ప్రయాణము, శుభకార్యాలోచన, విందు, వినోదము. 17 ధనయోగము 20 న కార్యసిద్ధి.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈవారము మీ ఆర్థికస్థితి అంత తృప్తికరముగావుండదు. కార్యభారము ఎక్కువ. తలపెట్టిన పనులకు ఆటంకములు, త్రిప్పట. అకాలభోజనమువల్ల ఆరోగ్యం చెడే సూచనలు కనబడగా నే గ్రహరాజగు రవికి శాంతి చేయించుటవల్ల ఔషధసేవవల్ల మేలుకలుగుతుంది. ఉద్యోగసులకు, రాజకీయవాదులకు యోగకాలము. కోరు వ్యవహారములు వాయిదా పడుతవి. 16 న కార్యవిఫలత, గృహకలతలు. 17 న స్వల్పధనలాభము, పితృవర్గ సహాయము. 18, 19 అనారోగ్యము, మనోవ్యథ, 20 న కార్యసిద్ధి.

* ఆరుద్ర [కూ, ఖ, జ, ఛ] *

ఈ వారము అంతయోగకరము కాదు మిత్రులవల్ల ఆటంకములు కలిగినా, ఎవరయితే సహాయపడరని అనుమానించేరో వారి సహాయముతో నే కార్యసిద్ధి పొందుతారు. ఉద్యోగసులకు మొదట్లో ధనలోపమువల్ల ఒత్తిడివున్నా వారాంతమునకు కుదుటబడుతుంది. వ్యాపారస్తులకు మాంద్యము. 14, 15 నిశ్చయములేని కార్యక్రమము. 16 న ఆటంకములు. 17 న ప్రయాణము. 18, 19 త్రిప్పట, శ్రమ. 20 న అన్యదేశీయులతో మైత్రి కార్యలాభము. విచిత్రవస్తుసంపాదన.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈ వారము యత్నకార్యములకు ఆటంకములు కలుగుతాయి. బంధువుల రాకపోకలవల్ల ఖర్చులుఎక్కువ. ఆర్థికముగా ఇబ్బంది. ఈశ్వరానుగ్రహమువల్ల కలతలుతగి, మనశ్శాంతి, శరీరబలము కలుగుటచే వచ్చిన ఆటంకములను గడిచి కార్యలాభము పొందుతారు. 14, 15 తీరికలేని కార్యక్రమము. 16 న గృహకలతలు, మనోవ్యథ. 17 న ధనలాభము. 18, 19 ఆటంకము. 20 న కార్యసాధన, మనశ్శాంతి, కోరు వ్యవహారములలో మీపరముగా తీర్పు.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

ఈ వారము మొదలు పెట్టేన పనులు ఫలించక, కార్యభారము, ఖర్చులు ఎక్కువగును. ఇతరులకొరకు వ్యర్థముగా కష్టపడి వివాదములకు లోనాతారు. కోర్టు వ్యవహారములు మీపరముగా తీర్పు అవుతవి. ఉద్యోగస్తులకు మొదట్లోవున్న ఒత్తిడి క్రమముగా తగ్గుతుంది. అపరదినుసులు, మినుములు, నువ్వులు, ఉప్పు, నూనె వ్యాపారస్తులకు లాభము. 16 న కార్యలాభము త్రిప్పట. 17 దావాలలో గెలుపు. 18, 19 ఆటంకములు, వివాదము, అధికఖర్చులు, భార్య అనారోగ్యమువల్ల ఆందోళన. 20 న ధనలాభము, కార్యలాభము, శాంతి.

* ఆశ్రేష [డి, డూ, డే, డో] *

ఈ వారము కార్యాచరణలో కలిగే ఆటంకములను గడిచిందికి పట్టుదలతో ప్రయత్నించి జయము సాధిస్తారు. ధనలోపము తీర్చుకుందికిఋణము చేస్తారు గాని అంతలో నే మీకు రావలసిన సొమ్ము వచ్చుటచే వెంటనే తీర్చివేసారు. అగ్నివలగాని, యంత్రములవల్లగాని, ఎత్తైన స్థలమునుండి పడుటవల్లగాని కలిగే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, భూసాస్వాములకు, పోలీసు, ఇంజనీరింగు శాఖలలో ఉద్యోగులకు లాభయోగము. 14, 15 తేదీలలో కార్యాచరణకు ప్రయత్నము, 16 న ఆటంకములు మనోవ్యథ, ఋణము. 17 న ధనాదాయము, అప్పు తీర్చుట. 18, 19 ఉద్యోగస్తులకు బదిలీ అయే సూచన, ప్రమాదము. 20 న కార్యలాభము.

★ నక్షత్రఫలితాలు ★

* మఖ [మా, మీ, మూ, మే] *

ఈవారము మాట్లాడుటలో మీకుగల యుక్తివల్లనూ, అధికారములోవున్న వారి ఆదరణవల్లనూ, గత వారము మీకు కలిగిన ఆటంకములను గడిచి కార్యలాభమును పొందుతారు. కొత్తవారితో పరిచయము కలుగుతుంది. జ్యోతిష విద్యాగోష్ఠిగాని, కవితాగోష్ఠిగాని జరిపి ఆనందము పొందుతారు. ఈశాన్య దిక్కున వున్న బంధువుల వల్లను తెలియుటచే కొంతకాలమునుండి వున్న ఆరాటం తీరుతుంది. కవులకు, గణితశాస్త్రజ్ఞులకు, చిత్రకారులకు, వైద్యులకు యోగకాలము. 14, 15 తీరికలేని కార్యక్రమము. 16 న చాంచల్యము. 17 న ధనలాభము. 18, 19 అనిశ్చిత స్థితి. 20 న కార్యసిద్ధి, శుభయోగం.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
మో, టా, టీ, టూ

ఈవారము మీకు ధనయోగము. ఇదివరకు కలిగిన కష్టములు తీరుతవి. నష్టము వస్తుందనుకున్న వ్యవహారము లాభకరముగా ముగుస్తుంది. సంతానమువల్ల సంతోషము కలుగుతుంది. ఇంట్లో వున్నవారి ఆరోగ్యము బాగుపడుతుంది. శుభకార్యాలోచనలు చేస్తారు. ఉపాధ్యాయులకు, పండితులకు, న్యాయవాదులకు మేలుకాలము. ఉద్యోగస్థులకు హోదా పెరిగే సూచనలున్నవి. 14, 15, ధనయోగము. 16 న అలసట, బద్ధకము. 17 న భాగ్యవృద్ధి. 18, 19 చాంచల్యము. 20 న వైద్య, జ్యోతిషశాస్త్ర గోష్ఠి, విజ్ఞానార్జన.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
[టే, టో, పా, పీ]

గతవారము పూర్తికాకుండా వుండిపోయిన పనులు ఈ వారము లాభదాయకముగా పూర్తి అవుతవి. బంధుమిత్రులతో కలిసి కవితాగోష్ఠి, గానసభలవంటి వినోదములతో పాల్గొంటారు. ఉద్యోగస్థులకు బాధ్యతలతోపాటు ఆదాయముకూడా వృద్ధి అవుతుంది. ఇంట్లో వున్నవారి ఆరోగ్యము బాగుపడుటచే కొన్నాళ్ళనుండి వున్న మనోవ్యథ తీరుతుంది. వెండి, బియ్యము, ప్రత్తి, దూది, నూలు, బట్టల వ్యాపారస్థులకు లాభయోగము. కవులకు, గాయకులకు, కళాకారులకు మేలుకాలము. వ్యవసాయదారులకు లాభము. 14, 15 తేదిలలో ప్రయాణము, ధనయోగము. 16 న చాంచల్యము. 17 న కార్యలాభము. 18, 19 న నిలకడలేని స్థితి. 20 న బంధుదర్శనము, మృష్టాన్నభోజనము వినోదము.

* హస్త [పూ, ష, ణ, ఠ] *

ఈ వారము మీకు ఉద్యోగములో హోదా, ఆదాయము ఎక్కువవుతాయి. పోయినవారము పూర్తికాకుండా నిలిచిపోయిన పనులు ఈవారము లాభకరముగా పూర్తి అవుతవి. పరోపకార కార్యములవల్ల కీర్తిపొందుతారు. కోర్టు వ్యవహారములు మీ పరముగా తీర్పుఅవుతవి. మీకు వాహనయోగము. ఇంట్లోవున్న ఆడవారికి అలంకారప్రాప్తి. విలువగల వస్తువుల క్రయవిక్రయముల లోవర్తకులకులాభము కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలం. 14, 16 తేదిలలో ధనలాభము, ఉద్యోగులకు ప్రమోషను. 16 ప్రయాణము. 17 కార్యలాభము. 18, 19 కార్యరంగములో తొట్రుపాటు. 20 న పరోపకారము, శుభకార్యాలోచన, విందు, వినోదము.

చిత్త [పే, పో, రా, రీ]

ఈ వారము డబ్బుకు ఇబ్బంది యెక్కువగుటచే అశాంతిని కలిగిస్తుంది. వ్యవహారపు చిక్కులు వచ్చిపడతవేమోనని భయము. ఆదాయముకన్నా ఖర్చులు ఎక్కువ. ఉద్యోగములోనూ, వ్యాపారములోనూ అభివృద్ధి వచ్చే అవకాశాలు కనబడవమేకాని, అనుకున్నంత తృప్తికరముగా కలిసిరాదు. త్రిప్పటచే శ్రమ ఎక్కువై, అకాలభోజనమువల్ల ఆరోగ్యము చెడినా ఔషధసేవ చేయుటవల్ల నయమవుతుంది. 14, 15 గొప్ప మేలు కలుగగలదనే సూచనలు కనబడతవి. 16 చాంచల్యం. 17 కొద్దిగా కార్యలాభము. 18, 19 అనారోగ్యము, అధిక ఖర్చులు. 20 న పితృవర్గము నుండి సహాయము.

* స్వాతి [రూ, రే, రో, తా] *

ఈ వారము ధనలోపము ఎక్కువ. ఇతరులవల్లనుంచి రావలసిన డబ్బు రాదు. ఉద్యోగస్థులకు అధికారుల ఒత్తిడి, వ్యాపారస్థులకు నష్టము వస్తుందేమోననే ఆందోళన. ఇంట్లోవున్న వారి ఆరోగ్యము సరిగావుండదు. సహాయపడతారని ఆశించినవారు తటస్థముగా వుండిపోతారు. అనుకోనివ్యక్తి సహాయమువల్ల వారాంతమున మేలుకలుగుతుంది. 14, 15 అనిశ్చిత కార్యక్రమము. 16 న ధనాభావము, వంచన, ఆందోళన. 17 ప్రయాణము, అన్యదేశీయుల పరిచయము, విచిత్రవస్తు సంపాదన. 18, 19 ఆరోగ్యచింత. 20 న మిత్ర సహాయము.

విశాఖ [తీ, తూ, తే, తో]

ఈ వారము మీకు యోగముతక్కువ. చిక్కు ఆలోచనలతో మనస్సు ఉడికిపోతూ వుంటుంది. దీనితో ఆరోగ్యము చెడే అవకాశమువుంది. దేవుని దయవలన ఈవారము రెండవభాగములో అనుకూలమైన పరిస్థితులు ఏర్పడుతాయి. బంధుమిత్రులకు మీ రనుకున్న దానికన్నా ఎక్కువ సహాయము చేసారు. వ్యవహారపు పేచీలు వారాంతమునకు తీరుతాయిగాని అంతవరకూ అశాంతిగానే వుంటుంది. ఉద్యోగస్తులకుకూడా అనుకూలత కలుగుతుంది. 14, 15 రూపొందని కార్యక్రమము. 16 ఆటంకములు. 17 న బంధుమిత్రసహాయము. 18, 19 ఆరోగ్యము చెడే సూచనలు. 20 న కార్యానుకూలము.

అనూరాధ [నా, నీ, నూ, నే]

ఈ వారమంతా కార్యభారముతో నలిగిపోతారు. డబ్బు ఇబ్బంది ఎక్కువవుతుంది. ఏవేవో ఆశలు పెట్టుకొని, అనుకున్న పనులు చేసిందికి చేతకాక వివాదాలు పడవలసివస్తుంది. కోర్టు వ్యవహారములలో జయము లభిస్తుంది. భార్య ఆరోగ్యము కలవరపెడుతుంది. 14, 15 లలో

—ధరలు :—

నూనెలు, వస్త్రములు, : వారాంతమున కొంచెము చురుకగును.

నూనె దినుసులు: సులభమగును.

బెల్లము, పంచదార, చింతపండు: మార్పులేదు.

ఆహారధాన్యములు: నిలబాటుగా వుండును.

పప్పుదినుసులు : సులభమగును.

వెండి, బంగారము: స్వల్ప తేడాలో వుండును.

ఎండలు మెండుగా వుండును. అప్పుడప్పుడు అచ్చటచ్చట గాలితో కూడిన వర్షములు పడును.

* * *

జన్మనక్షత్రము బట్టిగాని, జన్మనక్షత్రము తెలుగనివారు నామనక్షత్రము (వారి వారి పేర్ల ననుసరించి పేరు మొదటి యక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకొనునది. కృష్ణుడను పేరునకు మృగశిరా నక్షత్రమును, హృషీకేశుడను పేరునకు స్వాతియు, శ్రీధరుడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలకుడనే పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకొనునది.

ఉద్యోగస్థులకు ఒత్తిడివున్నా తోటివారి సహకారమువల్ల తట్టుకుంటారు. 16 వ కార్య విఘ్నము, నిందలు. 17 వ ధనయోగము. 18, 19 ఆరోగ్యచింత, మనోవ్యథ. 20 వ కార్య లాభం.

జ్యేష్ఠ [నో, యా, యి, యూ]

ఈ వారము గౌరవమర్యాదలకోసం శ్రమ పడతారు. ఈ సందర్భములో ధనవ్యయము కూడా ఎక్కువగా వుంటుంది. అవాచ్యము లకు దెబ్బలుతగిలే సూచన లున్నా జాగ్రత్త వల్ల నివారణకావచ్చును. పిల్లల ఆరోగ్యము విషయములోకూడ శ్రద్ధ చూపాలి. కార్యా చరణ సందర్భములో అవసరమైన మనుష్యుల సహాయము లభించదు. చుట్టాల తాకిడి తెలియకుండా వచ్చిపడుతుంది. ధైర్యముతో వ్యవహరించి అన్ని రంగాలలోనూ తుదకు జయముపొందుతారు. గనుల యజమానులకూ లోహపుసామానుల వర్తకులకు కష్టముతో కూడిన లాభము. 18, 19 తేదీలలో ప్రమాద సూచన. 20 వ కార్యలాభము.

* మూల [యే, యో, బా, బి] *

ఈ వారము మీకు యోగప్రదం. కొత్త వారితో పరిచయము కలుగుతుంది. శుభవార్త వింటారు. మీ ప్రజ్ఞవల్లనూ, అధికారుల సహాయమువల్లనూ అనుకున్న పనులు నెరవేరు తవి. అందువల్ల ధనాదాయము వృద్ధిపొందు తుంది. దగ్గర బంధువుల ఆరోగ్యము బాగు పడుతుంది. కవులు కొత్త రచనలు మొదలు పెడతారు. డాక్టర్లకు లాభం. చిత్రకారుల లకు, నటీనటులకు మంచికాలము. 14, 15 విరామములేని కార్యక్రమము. 16 వ నిలకడలేని స్థితి. 17 వ ధనలాభము, శుభవార్త. 18, 19 ప్రయాణము. 20 వ మిత్రసహాయము, కార్యసిద్ధి.

పూర్వాషాఢ [బూ, ధ, భా, ఢ]

ఈ వారము మీ ఆలోచనల ప్రకారము కార్యనిర్ణయము చేసుకొని లాభం పొందు తారు. ఆరోగ్యం బాగుపడుతుంది. ఆర్థిక లాభమువల్ల భాగ్యవృద్ధి, మానసికోత్సాహం కలుగుతాయి. పిల్లల మేలుకొరకు కొన్ని ఏర్పాట్లు చేస్తారు. వర్తకులకు ప్రయాణము వల్ల కొన్ని లాభములు కలుగుతాయి. ఉపా ధ్యాయులకు, పండితులకు, న్యాయవాదు లకు యోగకాలం. 14, 15 కోర్టువ్యవహార ములు అనుకూలముగా తీర్పుఅవుతవి. 16 ఆటంకములు, 17 ధనలాభము, భాగ్యవృద్ధి. 18, 19 నిలకడలేనిస్థితి, ప్రయాణము. 20 పండితగోష్ఠి, విజ్ఞానార్జన, విద్యార్థులకు పరీక్షలలో జయము.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

గత వారముకన్నా యీ వారము యోగ ప్రదం. పూర్తికాకుండా ఉండిపోయిన పనులు లాభకరముగా ముగుస్తాయి. కవులు, గాయకులు మొదలగు కళాకారులతో వినోదముగా గడుపుతారు. బంధువులతో శుభకార్యాలోచన, మృష్టాన్నభోజనము. దూరమందున్న ఆత్మీయుల క్షేమము తెలిసి సుఖము పొందుతారు. వెండి, బియ్యము, ప్రత్తి, నూలు, బట్టల వర్తకులకు లాభ యోగము. కవులకు, గాయకులకు, కళా కారులకు మేలుకాలము. 14, 15 కార్య నిర్ణయము. 16 ఆటంకములు. 17 కార్య లాభము. 18, 19 ప్రయాణము, శ్రమ. 20 వ బంధుదర్శనము, శుభకార్యాలోచన, విందు, వినోదము.

శ్రవణము [జూ, జే, జో, ఖా]

ఈ వారము మీకుయోగదాయకము. ధనా దాయం బాగుంటుంది. యత్నకార్యాలు ఫలి స్తాయి. పరోపకారంచేసారు. పుణ్యకార్యా లో పాల్గొంటారు. శుభకార్యాలోచనలు చేస్తారు. వాహనయోగము గలదు. ఉద్యోగ స్థులకు ప్రమోషను కలుగుతుంది. బంగారము వజ్రములవంటి ఖరీదయిన వస్తువుల క్రయ విక్రయములలో వర్తకులకులాభము. 14, 15 ధనలాభము, పరోపకారము, 16 వ ప్రయా ణము, 17 వ శుభకార్యాలోచన, 20 విందు, వినోదము.

* ధనిష్ఠ [గా, గీ, గూ, గే] *

ఈ వారం మీకు యోగదాయకం కాదు. మీరు తలపెట్టే పనులకు మీకు తెలియకుండ కొందరు ఆటంకములు కలుగజేస్తారు. కార్య భారమువల్ల, అకాలభోజనమువల్ల శరీరస్థితి చెడకుండా శ్రద్ధ తీసుకోవడం మంచిది. ఉద్యోగస్థుల హోదా పెరగడముతో కొత్త బాధ్యతలు కలుగుతవి. రాజకీయవాదులకు మేలు. ఆటవికఫలసాయముల, గోధుమ వంటి ఆహారధాన్యాల వర్తకులకు లాభము. 14, 15 కొత్తపనుల ప్రారంభము, 16 కార్య భారము, త్రిప్పట. 17 బంధుసహాయము, 18, 19 అనారోగ్యము, 20 స్వల్పలాభం.

* శతభిషం [గో, సా, సీ, సూ] *

ఈ వారము కార్యాచరణకు పూనుకొని ధనలోపమువల్ల అనుకున్నపనులు చెయ్యలేక పోతారు. మిత్రులని నమ్మినవారే సమయము నకు సహాయము చెయ్యరు. అప్పటివరకు తటస్థముగా వున్న వ్యక్తి సహాయమువల్ల వారాంతమునకు కార్యసిద్ధి పొందు తారు. వర్తకులకు వారాంతమున లాభిస్తుంది. ఉద్యోగసులకు మొదట్లో దూర ప్రదేశములకు బదిలీ అయే సూచన లున్నను వారాంతమున అధికారుల ఆదరణ లభిసుంది. 14, 15 నిశ్చయములేని కార్యక్రమము 16 వ ధనలోపము, ఆటంకములు, త్రిప్పట 17 వ మిత్రసహాయము 18, 19 ఇంట్లోవున్న పెద్ద వారి ఆరోగ్యచింత 20 వ ధనలాభము, అన్య దేశస్థుల మైత్రి విచిత్రవస్తుసంపాదన.

పూర్వాభాద్ర [సే, సో, దా, దీ]

ఈ వారము యత్నకార్యములకు ఆటంక ములు జరుగుతాయి. కాని దైవముపై భారమువేసి కార్యసిద్ధిని పొందుతారు. ఆత్మీయుల ఆరోగ్యముగురించి కొంత ఆందోళన కలుగుతుంది. ఉద్యోగస్థులకు అస్థిమితముగా వుంటుంది. వ్యాపారస్థులకు సంకోచము 14, 15 కార్యాలోచన. 16 ఆటంకములు 17 ధనలాభము, కార్యసిద్ధి 18, 19 ఆరోగ్యచింత 20 వ సాధు సాంగత్యము, ఆధ్యాత్మికచింత.

* ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, థా] *

ఈ వారము అనుకున్న సొమ్ము చేతికిరాక ఖర్చులు ఎక్కువగుటచే అశాంతి కలుగు తుంది. మీ పనులేకాకుండా పరులకొరకు శ్రమపడి మాట దక్కక నిందలపాలౌతారు. కోర్టు వ్యవహారములు అనుకూలి స్తవి. ఉద్యో గస్థులకు బదిలి అవుటగాని శలవు పెట్టవలసి వచ్చుట వంటి కొత్త సమస్యలు కలుగుతవి. మినుములు, నువ్వులు, మూసె దినుసులవంటివస్తు వుల వ్యాపారస్థులకు లాభము. వ్యవహారము పట్ల తగాదాలుకలుగుతవి. భార్య ఆరోగ్యము సరిగా వుండనందున ఆందోళన. 14, 15 కార్యభారము, త్రిప్పట. 16 ఆటంకములు, నిందలు, 17 వ కొంత కార్యలాభము 18, 19 ఆరోగ్యచింత, తగాదాలు, 20 వ దావాలో జయము.

* రేవతి [దే, దో, చా, చీ] *

ఈ వారము మీరు ఆశించిన పనులు జరగవు. ధనభావమువల్ల యత్నకార్యములకు విఘ్నములు కలిగినా పట్టుదలగలవారగుటచే సాహసముతో ప్రయత్నించి తుదకు జయమును పొందుతారు. వారాంతమందుగల ప్రమాద సూచన జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, లోహపు సామానుల వర్తకులకు, భూస్వాములకు కష్టముతో కూడినలాభము. ఇంజనీరింగుపోలీసుశాఖలలో వారికి మేలుకాలము. 14, 15 కార్యక్రమా లోచన. 17 వ ఆటంకములు. 17 వ కార్య లాభము 18, 19 ప్రమాదసూచన. 20 వ అధిక ఖర్చులు, సోదరసహాయము. ★

మీ సౌందర్యమే మీకు భూషణము...


మీ ముఖమును మృదువుగా మరియు మనోహరముగా ఉంచుకొనుటకు **పాండ్స్** వ్యానిషింగ్ క్రీమును వాడండి!



తెలికైన మరియు మంచువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ చర్మమునకు రక్షణనిచ్చి దానిని చక్కగా మరియు మనోహరముగా ఉంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీము జిగురుగా ఉండదు. అది రాసుకొన్న మరుక్షణములోనే కనపడకుండా పోతుంది మరియు దానిని పౌదరు అద్దుకొనే ముందు వాడుతే పౌడరును గంటల తరబడి అంటుకొని ఉండేలా ఉంచుతుంది.

చర్మమును శుభ్రపరచే క్రీమ్

ప్రతి రాత్రి మీ ముఖమునకు పాండ్స్ కోల్డ్ క్రీమను రుద్ది రాసుకోండి. అది చర్మమును పూర్తిగా శుభ్రపరుస్తుంది మరియు చర్మములోని సూక్ష్మ రంధ్రములు పొడిగా అగుటను అద్దుటయే కాక చర్మముయొక్క మృదుత్వము పోకుండా కూడ కాపాడుతుంది.



ఉచిత పుస్తకము

"Lovelier with Pond's" అనే సౌందర్యమును గురించిన ఇంగ్లీషు పుస్తకము కావాలని వ్రాయండి. దానిలో ముఖవర్చస్సు మరియు సౌందర్య రక్షణను గురించి ఎన్నో ఉపయోగకరమైన సలహాలు ఉన్నాయి. పుస్తకము పంపుటకయే 25 నయా పైసల తపాలా బిళ్లలు పంపుతూ ఈ ఎడ్రసుకు వ్రాయండి: పి.ఓ. భాక్సు 1812, డిపార్టుమెంట్ 28వి, బొంబాయి 1.

చీస్‌బ్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపింపబడినది)



వనితాలోకం

ఏడుపు

ఇవటూరి శ్యామలాదేవి

మూడు నెల్ల పసిపాప ముద్దుగా 'ఉంగా, ఉంగా' అని ఏడుస్తుంటే కన్నతల్లికేగాక, పరిసరాల్లో వుండేవాళ్ళకి కూడా ఒకలాంటి అనుభూతి కలుగుతుంది. పసిపాపల ఏడుపంటే చాలా మందికి ముద్దు. పైగా 'బాలానాం రోదనం బలం' అన్నారు. కాని ఈ ఏడుపు వయస్సుతో బాటు మార్దవం తగ్గి కొంత లిమిట్ దాటే సరికి, ఏహ్యభావం కలుగుతుంది. ఐదారు సంవత్సరాల బాలబాలికలు తమకు కావలసిన ఆటవస్తువు లభించలేదనో, అంత మిఠాయీ తమకే పెట్టలేదనో చేతిలోని వస్తువు క్రింద గిరాటేసి కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ నేలమీద దొర్లి ఇలదిరిపోయేట్లు ఏడుస్తారు. ఇటువంటిసందర్భాన్నే మనం తరుచు 'మారాం' అంటూవుంటాము. ఈ మారాం తగుస్థాయిలో వుంటే బాగానే వుంటుంది. కాని కొన్ని ప్రత్యేకపరిస్థితుల్లో పెరిగిన పిలలు అంటే, లేక లేక పుట్టిన పిల్లగాని ఒక్కగా నొక్క పిల్ల అయితేగాని అతి గారాబంచేత మారాం విపరీతమయిపోయి పెంకితనంగా పరిణమిస్తుంది! పెద్దవాళ్ళు ఏడుపు భరించలేక అడిగినవన్నీ ఇస్తారు. ఇల్లా పెరిగిన పిల్లలు ఇక పెద్దయిన తరుణంలో ప్రతిదానికి ఏడిచి సాధిస్తారు!

అబలకి ఆయుధం కన్నీరంటారు. ఆ కన్నీటిని భర్తగాని తల్లిదండ్రులుగాని కొన్ని పరిస్థితుల్లో అర్థం చేసుకుంటారు. అల్లాకాకుండా, ఆ స్వభావం అన్నిటికీ ఏడిచే వాళ్ళకు విలువుండదు. అతిగా ఏడ్చేవాళ్ళని అతిగా నవ్వేవాళ్ళని నమ్మకూడదంటారు. 'అతిసర్వత్ర వర్జయేత్' అని మనసామెత.

ఈ ఏడుపుల్లో అనేక రకాలుంటాయి. స్త్రీగాని, పురుషుడుగాని వాళ్ళలో వుండే 'జనరల్ వీక్ నెస్' వల్లదుఃఖాన్ని అణుచుకో లేక పైకి ఏడ్చేస్తూ వుంటారు. ఈరకం వాళ్ళు పైకి ఏడ్చేస్తేగాని, హృదయ భారం తగ్గి మామూలు మనుష్యులు కాలేరు. వీళ్ళే గనుక ఏడుపు అణుచుకుంటే అనేక రకాల వ్యాధులు చేజేతులా తెచ్చుకున్న వాళ్ళవుతారు!

పోతే, మరో తెగకు చెందినవాళ్లు ఒకళ్లు బాగుంటే ఓర్వలేక ఏదో మిష పెట్టుకుని ఏడుస్తారు! దీన్ని ఏడుపని బదులు "అక్కసు" అంటే బాగుంటుం దేమో! వీళ్లల్లోనే మరోరకం వాళ్లు ఎదటివాళ్లు ఏదైనా శుభకార్యం చేసుకుంటుంటే వాళ్ల గత సంఘటనలు జ్ఞప్తికివస్తాయి కాబోలు ఏడ్చేస్తారు!

ఒక సంగతి స్వానుభవంలోదే వ్రాస్తాను ఓసారి మూడేళ్ల పాప పుట్టినరోజు పేరంటానికి వెళ్లవలసి వచ్చింది. పాపకి హారతి ఇస్తుంటే ఒక పేరంటాలు భోరున ఏడ్చేసింది! కారణం విచారిస్తే, ఆవిడ ప్రథమ సంతానం అట్లాగే మూడేళ్ళు పెరిగి పుట్టిన రోజు పేరంటచేసిన నాలుగు రోజులకు చచ్చిపోయిందిట! ఆ ఘటన జ్ఞాపకంవచ్చి పాపం ఆమెగారు అల్లా దుఃఖించిందట! ఇల్లాగే పెండ్లిండ్లలాంటి శుభసమయాల్లో కొంతమంది, పెళ్లికూతురు రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన తమకూతురిలా వున్నదనో, లేక, తన చచ్చిపోయిన కుమారుడు బాగుంటే ఈ పాటికి ఆ పెండ్లికొడుకు వయస్సు వచ్చేదనో, లేక, తన కోడలే బాగుంటే ఈ పాటికి పెండ్లికుమార్తె అప్పగారికి మల్లే ఇద్దరుముగ్గురు పిల్లలు పుట్టివుండే దనో ఏవేవో తలుచుకుని నలుగురూ ఆనందంగా వుండే శుభ సమయాలో అమాంతం భోరున ఏడుస్తారు! వీరిని నేను తప్పుగా ఎంచటంలేదు. ఆయా శుభ సమయాల్లో ఆయావ్యక్తుల్ని చూస్తుంటే, గత సంఘటనలు స్మృతిపథం లోనికి రాకమానవు; వాటిని తల్చుకుని దుఃఖాన్ని అదుపు చేసుకోలేకపోనూవచ్చు. ఎటొచ్చీ చూసే వాళ్ళకు అటువంటి శుభ సమయాల్లో ఏడ్చినందుకు కొంచెం ఎబ్బెట్టుగానూ, జుగుప్సాకరంగానూ వుంటుంది. అందేత వాళ్ళు అటువంటి సందర్భాల్లో దుఃఖాన్ని దిగమింగుకోడానికి ప్రయత్నం చేయాలి; లేకపోతే, సాధ్యమయినంతవరకు అటువంటి శుభకార్యాలకు వెళ్ళకుండా తప్పించుకోవాలి.

ఆడపిల్ల ఏడిస్తే ఇంటికి అరిష్టమంటారు. కొంతమంది అయినదానికీ, కానిదానికీ ఏడుస్తూవుంటారు. ఇటువంటి ఏడుపుకి కారణం 'జనరల్ వీక్ నెస్' కాదు 'అశక్త దుర్జనత్వం'.

ఓసారి మా బంధువు లింటికి వెళ్లాము. హాల్లోకూర్చొని మేమంతా మాట్లాడుకుంటుంటే వాళ్ళమ్మాయి కాలేజీనుంచి దూకుడుగాను, విసురుగానూ వచ్చింది. వచ్చీ రావటంతోనే పుస్తకాలు ఓ మూలకు గిరాటేసి వుయ్యాల మంచంమీద (క్లోజప్ లో వున్న సినిమా స్టార్ లా) బోర్లా పడుకుని ఇల్లదిరిపోయేలా రాగాలాపన మొదలెటెంది! మేమంతా నిర్ఘాంతపోయాము! తరువాత మెల్లగా సంగతి కనుక్కుంటే తేలిందేమిటంటే, అమ్మాయిని కాలేజీలో ఎవరో పోకిరి పిల్లలు ఏదో అన్నారుట. దీని కింత రభస చేసిందా ఇంటర్ చదివే అమ్మాయి! యుక్తవయస్సు వచ్చి తగిన విద్యాబుద్ధులు కలిగిన అమ్మాయి పరిస్థితులు అర్థంచేసుకుని, సావధానంగా యోచించి ఆ అన్నవాళ్ళకి తగినట్లు బుద్ధిచెప్పాల్సింది పోయి, అల్లా ఏడిస్తే ఏమనుకోవాలో ఆలోచించండి? ఇటువంటి అమ్మాయిల సంగతి తెలియనివాళ్లు అతిశయోక్తి అని అనుకుంటారు.

ఇంకో తెగకు చెందినవాళ్లు ఎదుటవాళ్లను కవ్వించి ఏడిపిస్తారు. ఓసారి మేమంతా భోజనం చేస్తున్నాము. ఇంతలో అయ్యో కోడలా! ఎంతపనిచేశావే అంటూ పెద్ద

(39-వ పేజీ చూడండి)

[illegible] పోవాలి!

అనాథల అగచాట్లు

ఏది చూసినా సమస్యగానే వుంది ఆడదానికి! ఇందుకు ముఖ్యమైన కారణం ఆడదాని మనోదౌర్బల్యం. తన సుఖంకోసం యెంత దౌర్జన్యానికయినా తెగిస్తున్నాడు మగవాడు! మంచికోసం, మర్యాదకోసం యెంత త్యాగమైనా చెయ్యడానికి సిద్ధపడుతుంది ఆడది! దౌర్జన్యానికి లొంగిపోతూంది సంఘం. అందుకే మగవాడిది పైచేయిగా చెలామణి అవుతూంది. మంచితనాన్ని అర్థం చేసుకోడం, ఓర్పుని మెచ్చుకోడం సంఘానికి చేతగాదు. మంచివాళ్ళని వెర్రివాళ్లగా చూడ్డం, ఓర్పుని చేతకానితనంగా చూడ్డం, మంచివాళ్ళ జీవితంతో చెలగాట మాడ్డం, సంఘానికి బాగా తెలుసు. అందుకే ఆడది అబలగానే వుండిపోయింది. పరిస్థితుల మధ్య బడి నలిగి నాశనమైపోతూంది. ఈ సమస్య యెప్పటికప్పుడే పరిష్కారం కాకుండా పోయిదా పడుతుంది. సమస్య సమస్యగానే మిగిలిపోతూంది. సమస్యా పరిష్కారానికి కావలసింది వేదికమీద వుపన్యాసాలూ—పత్రికల్లో సంపాదకీయాలూ—రోడ్ సైడ్ లెక్చర్లూ—వంటింట్లో పోసుకోలు కబుర్లూ కావు. ఆడదాని మనోనిబ్బరం! పరిస్థితుల్ని యెదుర్కొని బ్రతకగలగటం! మారుతున్న రోజులతో తన దృక్పథంకూడా మార్చుకుని పరిస్థితులకీ లోకానికీ లొంగిపోకుండా ధైర్యంగా బ్రతకటం అలవర్చుకుంటేనే ఆడదానికి ముక్తి.

ఉన్నవాళ్ళ ఇంట పుట్టి గారంగా పెరిగిన ఆడదానికి జీవితం వడ్డించిన విస్తరిలా కనిపించవచ్చు. బ్రతుకు పూలపాన్పుగా తోచవచ్చు. సంఘం వాళ్ళజోలికి ఎప్పుడూ పోదు. లేనివాళ్ళకి మర్యాదలూ, అంతస్థులూ అడ్డం రావు. కనక, వాటికోసం వాళ్ళు ఆదేపనిగ ప్రాకులాడరు కనుక, ఇంటిల్లిపాదీ ఒళ్లు దాచుకోకుండా కష్టపడి సంపాదించుకుంటారు. కనక, వున్నదానితో తృప్తిపడి బ్రతుకుతారు కనక, వాళ్లకి జీవితం తేలికగా కనపడవచ్చు. వీళ్ళు నోరువున్నవాళ్లు కనక, సంఘానికి వీళ్లజోలికి పోయేందుకు దమ్ము లుండవు! అటు ఉన్నవాళ్ల స్థాయిని అందుకోలేక, ఇటు లేనివాళ్ల స్థాయికి దిగిరాలేక, త్రిశంకు స్వర్గంలో బ్రతుకీడ్చే, మధ్యతరగతి కుటుంబాలకు మాత్రం జీవితం అతుకుల బొంతగానూ, గతుకుల బాటగానూ కనిపిస్తుంది. వీళ్లకి అడుగడుగునా సమస్యలే యెదురవుతాయి. సంఘానికి ఆడుకోడానికి పనికివచ్చే బొమ్మలు - యీ మధ్య తరగతి సంసారాలు. అటువంటి మధ్యతరగతి కుటుంబంలో ఆడదై పుట్టడంకంటె మహాపాపం మరొకటిలేదు. ఆమెను పెంచడం ఒక సమస్య. చదివించడం ఒక సమస్య. పెళ్లి చెయ్యటం ఒక సమస్య. ఖర్మంకాలి వైధవ్యం ప్రాప్తించిందా! ఇక ఆమె బ్రతుకు మరింత దుర్భరంగా తయారవుతుంది. ఆ జీవితం ఘోరం. అదిమాటలకు అందని అనుభవం.

వివాహమనేది ఫక్తు భౌతిక వాంఛలు తీర్చుకోడానికీ, పిల్లల్ని కని సంసారాన్ని పెంచడానికీ కాదు. తన జీవితానికి తోడుగా, జీవితాంతం తనకు ఆసరాగా,

మజుందార్ కమల

ఒకవ్యక్తిని నమ్ముకుని ఎంచుకోడం అవ్యక్తి జీవితాంతం నీడలా అంటిపెట్టుకుని వుంటే, పరస్పరసహకారంతో వారి జీవితం సాగిపోతే, ఆ వివాహం సుఖాంతమే. ఆపెళ్లి జయప్రదమైనట్టే. ఆ వివాహ ఆశయం ఫలించినట్టే. కాని ఆ వ్యక్తి మధ్యలోనే తప్పుకుంటే? జీవితం చాలిస్తే! ఇక్కడే వస్తూంది ఆడదానికీ మగవాడికీ తేడా! దాన్ని అదృష్టమనాలో లోకం తీరు అనాలో! మన అసమర్థత అనాలో!

భార్యను పోగొట్టుకున్న మగవాడినిచూసి ఎంతో జాలిపడుతుంది లోకం. ఎన్నోవిధాల అతడిని ఓదారుస్తుంది. అతడికి పిల్లలుంటే "అయ్యో! తల్లి లేని పిల్లలు!" అని సానుభూతి చూపిస్తుంది. అతడిని మళ్లీ పెళ్లిచేసుకోమని ప్రోత్సహిస్తుంది. భర్తను పోగొట్టుకున్న ఆడదానికి ఆ సానుభూతి లభిస్తుందా? ఆమెను ఓదార్చి ప్రోత్సహించేవాళ్లున్నారా?

"అయ్యో! బాలవితంతువు!" అనిగాని, "అయ్యో! పిల్లలున్న వితంతువు!" అనిగాని, "అయ్యో! తండ్రిలేని పిల్లలు!" అనిగాని జాలిపడుతూందా లోకం?


భార్యపోయినంతమాత్రంచేత, మగవాడు శుభ్రంగా వుండటం మానేస్తున్నాడా? షోకుగా తిరగటం మానేస్తున్నాడా? ప్రకృతి సహజమైన కోరికలు చంపుకోగలుగుతున్నాడా? పునర్వివాహం చేసుకోకుండా వుంటున్నాడా? అతడిని ఏమైనా అనగలుగుతూందా లోకం? అతడిని ఏనియమాలతోనైనా బంధించగలుగుతూందా లోకం? భర్తృహీనయైన స్త్రీమాత్రం శుభ్రంగా వుండటానికి వీల్లేదు! అసలు తిరగటానికే వీల్లేదు! ఆమెకు కోరికలు వుండటానికే వీలేదు. ఆమె మళ్ళీ వివాహంచేసుకోడానికి వీల్లేదు. ఎందుచేత? మగవాడు లోకాన్ని లెక్కచెయ్యడు కనక. అతడు స్వతంత్రంగా బ్రతుకుతున్నాడు కనక. అతడు తనసుఖం కోసం యెంతకైనా తెగిస్తాడు కనక అంతేగా? అదే చెయ్యలేకపోతూంది ఆడది. అందుకే ఆడది లోకానికి లోకువయిపోయింది! అందుకే లోకం ఆడదాని జీవితంతో చెలగాటమాడుతూంది.


మరణంసహజం! ప్రకృతిసిద్ధం! ఎవరైనా ఎప్పటికైనా మరణించక తప్పదు. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. బిడ్డను పోగొట్టుకున్న తల్లి బ్రతకటంలేదా! అన్నను పోగొట్టుకున్న చెల్లెలు బ్రతకటం లేదా? అట్లాగే భర్తని పోగొట్టుకున్న ఆడదికూడా బ్రతుకుతూంది. బ్రతకాలి. ఎవరైనా ఏదోఒక ఆశతోనూ, ఆధారంతోనూ బ్రతుకుతారు. అట్లా బ్రతకటానికి, భర్తృవియోగంతో వైధవ్యం ప్రాప్తించి కుమిలిపోయే వితంతువుకు అవకాశం యెంతవుందన్నదనేది సమస్య.


వితంతువు! వైధవ్యం! భర్తృవియోగం! అంటే? ఏవ్యక్తిని తనజీవితానికి తోడుగా ఎన్నుకుందో, ఏవ్యక్తిని జీవితాంతం తనకు ఆసరాగా వుంటాడని నమ్ముకుందో, ఏవ్యక్తికి తనసర్వం అర్పించి అతనిమీద ఆధారపడి బ్రతుకుతూందో, ఆవ్యక్తి ఆమెను చుక్కానిలేని నావలాగ నడిసముద్రంలాంటి ప్రపంచంలో ఒంటిగా వొదిలిపెట్టి వెళ్లిపోవడమే ఆమెను దిక్కులేని దాన్ని చెయ్యటమేగా? అప్పుడు ఆమె పరిస్థితి యెట్లావుంటుంది? ఆమె లేతమనసు యెంతబాధ పడుతుంది? కుహానుల్లో

(39-వ పేజీ చూడండి)









★ తల్లిదండ్రులు పెట్టని సొమ్ములు ★

రకరకాలుగా కేశాలంకరణ చేసుకొన్నంత మాత్రాన రాదు అందం; పూలుకూడా ఓరీరుగా అందంగా అమర్చుకొన్నప్పుడే అందం రాణిస్తుంది. నాకు తెలిసిన కొన్ని రకాలు యిస్తున్నా, మీకు ఉపయోగపడి నట్లయితే మరి కొన్ని రకాలుయిస్తా, ప్రయత్నించి చూస్తారుకదూ.?

1. ఈ రకానికి తలలో బంతి (తలలో పెట్టుకోడానికి ప్రత్యేకంగా బజార్లో అమ్ముతారు) పెట్టుకొని జుట్టుని మెలికలు తిప్పుతూ చుట్టుకోవాలి. పూలుకూడా బొమ్మలోలా పెట్టుకొంటే చక్కగా ఉంటుంది. జడ అలుకొనికూడా చుట్టుకో వచ్చు కానీ ఈ రోజుల్లో చాలా మంది మెలికలు తిప్పే చుట్టుకొంటున్నారు.

2. దీనికి రింగుపెట్టి చుట్టుకోవాలి. పూలు దండిగా ఉండాలి ఈ రకానికి. చుట్టూ చామంతి మొదలయిన రకాల్లో ఏవైనా వాడవచ్చు కానీ మధ్యనిమాత్రం తప్పకుండా పెద్ద గులాబి పువ్వు పెట్టుకోవాలి. గులాబి క్రిందుగా కాలర్ లా ప్రేలా లేట్టు మల్లెలో, మొల్లలో గుత్తిలా కట్టిపెట్టుకోవాలి. బొమ్మని పరిశీలనగా చూస్తే అర్థం అవుతుంది. పూలు పై విధంగా పెట్టుకోడం









వల్ల క్రొత్తగా ఉండి చాలా అందంగా ఉంటుంది.

౩. ఇది అజంతా స్టయిల్. నొక్కునొక్కుల జుట్టు వత్తుగా ఉన్న వాళ్ళకి ఈ పద్ధతి బాగుంటుంది. తలంటు పోసుకొన్న రోజున యిలా చుట్టుకొంటే జుట్టు వత్తుగా ఉండి, కెరటాల్లా మెడమీదకి జారుతూ అజంతా శిల్పాల్ని గుర్తుకు తెచ్చేట్టు ఉంటుంది. కొంత మీదుగా తలలో బంతి పెట్టుకొని జుట్టు సగంవరకూ మెలికలు తిప్పి ఆ బంతి చుట్టూ తిప్పాలి. మెడమీదకి సరిగా సరి పడేట్టు చుట్టుకొని పిన్నులు జాగ్రత్తగా పెట్టుకోవాలి. ఈ పిన్నులు పెట్టేటప్పుడే కొంత మెలకువతో, జుట్టు మెడనంతటనీ

సి. ఉత్తర (షోలాపూర్)

కప్పేట్టు చూసుకోవాలి. చదువుతూంటే కొంత కష్టంగా ఉన్నా, యిది చాలా సేలిక, అందానికి అందంకూడాను. మోడరన్ స్టయిల్సులో దీనిదే ఫస్టు.

(4) ఈ రకానికి జుట్టు మెలికలు తిప్పి చేతిమీదుగా వేసుకొని చుట్టుకోవాలి. జడ అల్లుకొనికూడా యిలా చుట్టుకోవచ్చు. ఇష్టమయినవాళ్ళు నెట్ కూడా వేసుకోవచ్చు. ఇది నాజూగ్గా ఉంటుంది. రోజూ వేసుకో డానికి తేలిగ్గా, హాయిగా ఉంటుంది.

(౫) ఈ రకానికి రింగుపెట్టుకొని కొంత మీదుగానే చుట్టుకోవాలి. కొంత నాజూగ్గా ఉన్న పొడవాటి వాళ్ళకిది చాలా నైస్ గా







‘తలిదండ్రులు పెట్టని సొమ్ములు’

ఉంటుంది. వయసు పైబడకన్నా ఓ చుట్టు పెద్దదిగా జొట్టు పెట్టుకొని చెవులకి రింగులుకూడా పెట్టుకొంటే చాలా చక్కగా ఉంటారు.

(6) ఈ రకంకూడా కాస్త నాజూగ్గా ఉన్నవాళ్లకి అయితే చక్కగా ఉంటుంది. పూలుకూడా బొమ్మలోలా పెట్టుకొంటే చూడ ముచ్చటగా ఉంటుంది.

(7) దీన్ని తోకజడ అంటారు. రింగు పెట్టుకొని, వేసుకోవాలి. ఈరకం యింకా అంత వ్యాప్తిలోకి రాలేదు. అదీకాక వత్తుగా పెద్ద జుట్టున్నవాళ్లకే యిది వీలుగా ఉంటుంది. చెప్పుకోవలసినంత అందంగా ఉండదు ఈ రకం.

(8) ఈ రకం చూసి, జుట్టు కత్తిరించుకోవాలేమో నని బుజాలెగురవేయకండి. కత్తిరించుకొనే మాటయితే నేచెప్పేదేమిటి. అదేమీ అక్కరలేదు. ఎంత జుట్టుంటే అంతమంచిది. తలంటుపోసుకున్నరోజయితే ఈరకం చక్కగా వత్తుగావుండి అందంగా వస్తుంది. దీనికికూడా నొక్కుల జుట్టయితేనే బాగుంటుంది. ముందు జుట్టుని మెడనంతటినీ కప్పేట్టు మడిచి చూసుకొని మిగతా జుట్టుని గట్టిగా జడఅల్లుకొని చివర నల్లటి ఊలో, దారమో వేసుకుని, ముడివెయ్యాలి. చెంప పిన్నులు కాస్త పెద్దవిగా ఉన్నవి నాలుగు తీసుకొని, జుట్టు మడిచి, జడకి, మడుళ్లకి కలుపుతూ పిన్నులు పెట్టాలి. జడ మడుళ్ళకి గట్టిగా పట్టుకొనేట్టు నేర్పుగా, జాగ్రత్తగా పెట్టాలి. ఈ పెట్టుకొనేప్పుడే జుట్టుని మెడమీదకి చక్కగా ఉండేట్టు సరిదిద్దుకోవాలి. తరువాత బొమ్మలోలా పూలు పెట్టుకోవాలి. పెద్దపువ్వు ఒక్కటే ప్రక్కన పెట్టుకోవచ్చు కానీ లోపలి పిన్నులు ఒకోసారి తొంగిచూస్తూంటాయి, మాల గుచ్చిపెట్టుకొంటే ఆ బాధఉండదు. జడ కత్తిరించుకోడానికి మనస్సు ఒప్పకోక, ఈరకం అంటే మోజుగా ఉన్నవాళ్లకిది మాష్కంలో మోతుంలా ఉంటుంది.

పోతే మిగతా 9,10,11 రకాలు రెండు జడలు వేసుకొని చుట్టుకోవాలి. ఈ రకాలు ముప్పైఏళ్ల లోపువాళ్లకైతేనే చక్కగా ఉంటాయి.

★ అనాథల అగచాట్లు? ★

(36 వ పేజీ తరువాయి)

దీపం లాగ రెపరెపలాడవలసిందేగా ! గట్టునపడ్డ చేపలాగ తన్నుకోవలసిందేగా ! ఆమె కట్టుకున్న గాలిమేడలు కూలిపోవలసిందేగా ! ఆమె కలలూ, కోరికలూ, ఆశలూ, ఆధారంలేని సముద్ర తరంగాలలాగ విరిగిపడిపోవలసిందేగా ! ఆమె బ్రతుకు దారి-తెన్ను లేని ఎడారి బ్రతుకేగా !

"బొమ్మ చేసిన బోసిపనికి
కొమ్మలోపల కుములుతుంటే..."

ఆమెను ఓదార్చి ఆదరించటానికి బదులు, ఆమెను మరింత బాధపెట్టి ఏడిపించి హేళనచెయ్యటం న్యాయం కాదు. చచ్చిన పామును కొట్టడం ధీరత్వ మనిపించుకోదు. పలుకు లేని రాయిలాగ, పగలు లేని రేయిలాగ, బ్రతుకంతా ఒంటరిగా, భర్తృహీనగా బ్రతుకవలసి వచ్చినందుకు కృంగి కృశించిపోయే ఆమెను కోరేది ఒక చల్లని మాట !

భర్తృవియోగంతో బాధపడే ఆడదానిజీవితాన్ని సానుభూతితో పరిశీలిస్తే, ఆ జీవితం ఎంత దుర్భరమైనదో, ఎంత హృదయ విదారకమైనదో ఎవరికైనా అర్థం కాకపోదు. జీవితంలో సుఖపడాలని కోరటం అపరాధం కాదనుకుంటాను. చిన్నతనంలోనే భర్తను పోగొట్టుకున్న అభాగ్యురాలి వయసు అడవిగాచిన వెన్నెలలా వృథా అయిపోవలసిందే కదా ! భర్తమీదనే సంపూర్ణంగా ఆధారపడి బ్రతుకుతున్న నలుగురు పిల్లల తల్లికి, క్రూరవిధి వైధవ్యం కల్పిస్తే, ఆ స్త్రీ ఆ పిల్లలతో సర్వనాశన మయిపోవలసిందేనా ? తరుణోపాయం లేనట్టేనా ?

వితంతువును పురుగును చూసినట్టు చూడ్డం ప్రయోజకత్వం కాదు. అసలే చితికి చెదిరిపోయిన మనసుతో, దిక్కుతోచక తన్నుకునే ఆడదాన్ని, హేళన చెయ్యటం న్యాయం కాదు. మొగుడు చచ్చాడనే ఏడుస్తుందా? ఆధారం పోయిందనే ఏడుస్తుందా; భవిష్యత్తు అంధకారమయ మయిపోయిందనే విలపిస్తుందా ? లోకం నీచంగా చూస్తుందనే ఖేదిస్తుందా ? ఆధారం లేని ఆడదాని జీవితంతో చెలగాట మాడటం దారుణం. భర్తృవియోగంతో భరింపరాని మనస్తాపానికి గురై, గిలగిలలాడిపోయే ఆడదాన్ని, కేశఖండనాది ఘోరకృత్యాలతో వికృతంగా తయారుచెయ్యటం, ప్రపంచంతో ఆమెకేమీ సంబంధం లేదన్నట్టుగా, ఒక మూలకి విసిరి పారెయ్యటం, అర్థంలేని ఆచారాలతోనూ, ప్రయోజనం లేని పాత అలవాట్లతోనూ, పుండుమీద కారం చల్లినట్టు, మరింత ఏడిపించుకుతినటం, మానవత్వానికే, విరుద్ధం. మానవధర్మానికి వ్యతిరేకం. మన అంతరాత్మని మనమే మోసగించుకోడం. ఇది రాక్షసత్వ మనిపించుకుంటుంది కాని ఆచారమనిపించుకోదు.

ఐదుగురుభర్తలతో కాపురంచేసిన ద్రౌపదిని పతివ్రతగా చూడగలిగిన లోకం, బాల వితంతువుల్ని వివాహం చేసుకోమని యెందుకు ప్రోత్సహించదు? కుంతికి కేశఖండనం జరిగిందా? ఏమిటి లోకం సమాధానం? శ్రీరామచంద్రుడిలా ఏకపత్నీవ్రతులుగా వుండమని మగవాళ్ళని నిర్బంధించదేంలోకం? ఆడవాళ్ళుమాత్రం పురాణస్త్రీలని ఆదర్శంగా తీసుకుని బ్రతకాలా! ఆ ఆదర్శం మగవాళ్ళకి అక్కర్లేదూ? ఏమిటీ న్యాయం? ఆచారాలూ, పురాణాలూ అనే వాళ్ళకి ఒక్కటే సమాధానం. అవన్నీ కల్పితాలు. ఈ నాడు పతివ్రతలు అనసూయలాగ కుష్ఠ విప్రుని వహించగలరా? అంతమాత్రంచేత వాళ్ళు పతివ్రతలు కానట్టేనా? ఈ నాడు ఆడవాళ్ళు యముడనే వాడెవడైనావుంటే వాడివెనక పరుగెత్తగలరా? పరుగెత్తలేనంత మాత్రంచేత పతివ్రతలు కాకపోతారా? ఈ పురాణాలూ, ఈ ఆచారాలూ, ఈ నమ్మకాలే నిజమయితే, ఈ నాడు ఒక ప్రతివ్రతని మంటలో దూకమనండి. ఏమవుతుందో చూద్దాం! కాలి బూడిదవుతుంది! ఈ పాత ఆచారాలను వదిలిపెట్టాలి.!

ఈ మూఢనమ్మకాలను వదిలి పెట్టాలి! కనిపించే మనుషులు, కంఠంమీద కాలేసి, తొక్కిపెడుతుంటే, కనిపించని భగవంతుడి మీదా, గ్రహబలంమీదా భవిష్యత్తును వదిలిపెటడం అవివేకం. మూర్ఖం. మనంఆదర్శంగా తీసుకోవలసింది మనకి కనిపించే మనుషుల్ని. శ్రీమతి దుర్గాబాయి వివాహం చేసుకోలేదా? ఆమె సుఖంగా లేదా? అల్లాంటి వాళ్లని ఆదర్శంగా తీసుకుని, ధైర్యంగా ముందడుగు వెయ్యకపోవటం శోచనీయం. చుట్టూ వున్న చీకటిని తిట్టుకుని యేం లాభం? వీలైనంత చిన్న దీపాన్ని వెలిగించాలి.

లోకానికి కష్టసుఖాలు అవసరం లేనప్పుడు, లోకానికి మనకి గౌరవం ఇవ్వవలసిన అవసరం కనపడనప్పుడు, ఆలోకానికి భయపడవలసినఅవసరంగాని, ఆలోకాన్ని లెక్కచెయ్యవలసిన అవసరంగాని మనకెందుకు? ఆ లోకానికి లొంగకుండా మన పని మనం చేసుకుంటే బాగుపడతాం. ఆ లోకానికి లొంగిపోతే మన గమనం గజం కూడా సాగదు.

ధైర్యంచేసి ముందడుగు వేసే ఆడదానికి బ్రతకటానికి తగిన ఆధారం లేకపోవచ్చు. అందుకే ఆడది చదువుకోవాలి అని మొత్తుకోవడం. చదువు ఉపయోగం చిన్నతనంలో కనపడకపోవచ్చు. ఉన్నవాళ్ళకు దాని అవసరం లేకపోవచ్చు. స్వతంత్రంగా బ్రతకవలసిన అవసరం వున్నవాళ్ళకి దాని ఉపయోగం కనిపిస్తుంది.

"ఉద్యోగం చెయ్యాలా! ఊళ్ళేలాలా! ఆడదానికి చదువెందుకు!" అనే వాళ్ళకి ఒకటే సమాధానం. ఆడది చదువుకోవడం ఉద్యోగం చెయ్యడానికీ, ఊళ్ళేలడానికీ కాదు. ప్రపంచాన్ని అర్థంచేసుకోవడానికీ, పరిస్థితుల్ని సరిగా అర్థంచేసుకుని ప్రవర్తించడానికీ, అవసరం వచ్చినప్పుడు తన కాళ్ళమీద తను నిలబడి స్వతంత్రంగా బ్రతకగలగడానికీ. ప్రతిఆడది చదువుకోవాలి. అక్షరాలు వచ్చివుంటే, ఎక్కడో ఒకచోట ఏదో ఒక విధంగా బ్రతకొచ్చు. 'ఆడది' 'ఆడది' అని ప్రత్యేకించి, ఆకాస్త ఆసరాకూడా లేకుండా చెయ్యటం అన్యాయం. కట్నమనీ, వేడుకలనీ తగలేసే డబ్బుతో ఆడ పిల్లలకు చదువు చెప్పించి ఒక దారి చూపించటం, తల్లిదండ్రుల కనీస ధర్మం. ★

ఏడుపు

(35 వ పేజీ తరువాయి)

పెట్టున ఏడుపు వినవచ్చింది. ఖంగారుగా బయటికి వచ్చి చూస్తే మా ఇంటి పక్క ముసలమ్మ, ఈవిడ మా అమ్మని కోడలని సంబోధిస్తూ వుండేది. మా అమ్మ మా చిన్నతనంలోనే చచ్చిపోయింది. ఈవిడ-అంటే ఈ ముసలమ్మ తరువాత మా యింటిపక్క నుంచి మరోవూరు వెళ్ళిపోయింది. దరిమిలాను ఈ విడ మావూరు వచ్చినప్పుడల్లా ఈవిధంగా మమ్మల్ని చూసి పెద్దపెట్టున ముక్కు చీదేసి చుటుపక్కల వున్న వాళ్ళంతా వచ్చేటట్లు చేస్తుంది! ఈవిడకి అభిమానం వుంటే వుండవచ్చు. కాని ఈ రకంగా 10, 12 సంవత్సరాల క్రితం చనిపోయినవాళ్ళను గూర్చి ఇవాళే పోయినట్లు ఏడిస్తే ఎల్లా వుంటుందో యోచించండి! ఈ విడ వెళ్లిపోయిన వారం రోజుల వరకు మనస్సంతా వికలమయిపోయి మాకు ఏ పనీ చేయాలనిపించదు.

ఇంకా కొంతమంది సరదాగా నవ్వుతూ, అంతసేపూ మాట్లాడి అంతలోనే బావురుమంటారు. మనం నిత్యం చూసే మరో సంఘటన ఏమిటంటే, ఎదటివాళ్ళని వాళ్లపై కసి తీరేవరకు తిట్టేసి ఆపిమ్మట ఏడుపు లంకించుకొంటారు-మొగుణ్ణికొట్టి మొగసాల కెక్కినట్లు! కొంతమంది ఏకకాలంలోనే ఏడుపూ నవ్వూ ప్రదర్శిస్తూ వుంటారు!

'కలకంఠికంట కన్నీరొలికిన సిరియింట నుండ నొల్లదు' కాబట్టి సాధ్యమయినంత వరకు అనవసరంగా కన్నీటికడలి ప్రదర్శింపకుండా వుండేటట్లు చూసుకోవాలి. ★

వనితా వాణి



మగువలు - మగవారు

16-4-58 వ తేదీ వారపత్రికలో శ్రీమతి హీరా వ్రాసిన "మగువలు—మగవారు" అన్న వ్యాసం సహజంగా ఉన్నది. ఆమె అనుభవం మీద వ్రాశారు గనుక చదువుతుంటే ఆ సంఘటనంతా కళ్ళకు కట్టినట్లుంది.

ఒంటరిగా ప్రయాణంచేసే యువతుల్ని చూస్తే, చదువుతున్న యువకులకి ఎక్కడలేని చులకనభావం ఏర్పడి, వారి వెంటపడి నానాబాధలు పెడతారు. హీరాలాటి ధైర్యశాలిని అవుతే వాడికి తగినట్లు బుద్ధి చెప్పి పంపించ గలుగుతుంది. పిరికి వనితలవుతే, భయపడుతూ, రైలు పెట్టెలో ఒక మూల వదిగి కూర్చుని, ఎవరన్నా చూస్తున్నారేమోనని సిగ్గుతో వ్యధ జెందుతారు.

ముఖ్యంగా యిలాటి సంఘటనలు ప్రయాణాల్లోనే, సంభవిస్తుంటాయి. బస్సు ప్రయాణాల్లో చోటులేక ఆడువారి సీటు దగర మధ్యలో యినుపచువ్వలు పట్టుకుని గంభీరంగా నిలబడతారు. యువతుల్ని రెప్ప వాల్చకుండా చూస్తూ. బస్సు కుదుపులకి, సమయంకోసం వేచివుంటారు గనుక ఆడువారిమీద పడి, చాలా బాధపడినట్లుగా 'సారీ' అంటూ అభినయిస్తారు. రైలు పెట్టెలో కూర్చుని వుంటామనుకోండి. ఎదుటి సీటులోని ఈ బుద్ధిమంతులు ఏదో సామాను సర్దుతున్నట్లుగానో, ఎటో చూస్తూ పరధ్యానంగా నటిస్తు, యిటు ఎదుటి సీటులో కూర్చున్న యువతుల పాదాలకో, మోకాళ్ళకో, తమ కాళ్ళు తాకిస్తుంటారు. ప్రక్కన తనకి సబంధించిన ఆడువారున్నా సరే గ్రహించరు. వారు ఆవిధంగా ప్రవర్తించినంత మాత్రాన తమకి వచ్చినలాభం ఏమిలేదు. కాబోతే పదిమందిలో దేహశుద్ధి చేయించుకోవటం తప్ప. శ్రీమతి హీరాగారిని తిప్పలు పెట్టిన ఆ "గ్లాస్కో లాల్చీ వాలాకి" ఏమయిందో చూడండి. పదిమందిలో అవమానంపాలైనాడు.

ఇలాటి వారిలో చదుకొనే యువతులు, యువకులే కాదు. సంసారం చేస్తున్న స్త్రీలు, పురుషులుకూడా వున్నారు. స్త్రీలు కొంతమంది తమ భర్తలయొక్క స్నేహితులతో చనువుగా నవ్వుతూ పరాచికాలు ఆడుతూ వుంటారు. అలాటప్పుడు పరాయి పురుషులకి వారియందు తేలికభావం ఏర్పడి, తమాషాగా నవ్విస్తుంటారు. ఆ మగవారి తాలూకు ఆడువారు ఇది చూచి చాలా అసహ్యించుకుని బాధపడతారు. పరాయి మగవాడితో ఏమిటా పకపకలూ, ఛీ! ఆడజన్మ ఎత్తిన తరువాత మగవారికి వెరవాలి అని చూచేవారికి అనిపిస్తుంది.

—పి. సీతాదేవి గుంటూరు]

* * *

వనితావాణిలో "వ్యత్యాసం" అన్న ఉత్తరం చూచినాము. అందులో ఆమె "ఇక్కడి విద్యార్థినులు ఎంత ఫాషన్‌గా అలంకరించుకున్నా అలాంటి ఇబ్బందులు వుండవు" అని వ్రాశారు. ఇక్కడి విద్యార్థినులు అట్లా అలంకరించుకుంటే కదా ఇబ్బందులు పడేది. శ్రీమతి లీలగారు వ్రాసినట్లు అలంకరించుకునేది మామూలు స్త్రీలేగానీ విద్యార్థినులు కాదు. ముఖ్యంగా కాలేజీలకి స్కూల్సుకి వెళ్ళి చదువుకునే స్త్రీలు ఎంత నిరాడంబరంగా వుంటారో చూసేగాని తెలియదు. ఇక్కడ మన వయిపుకిమల్లే "ఫాషన్ పెరేడ్స్"కి వెళ్ళినట్లు అలంకరించుకు స్కూల్సుకిరారు. నిజంగా వారి అలంకరణ చూస్తుంటే ముచ్చటవేస్తుంది. సాధారణంగా అన్ని స్కూల్సులోను చిన్నపిల్లలకి యువతులకి కూడా "యూనిఫారమ్" డ్రెస్ లే వుంటాయి. ఇంకా కాలేజీలకివెళ్ళే వారయితే చక్కటి నేత చీరలో, వాయిల్ చీరలో కట్టుకువస్తారు. చేతికో చిన్న వాచీ, మెడలో చిన్న నెక్లెస్, లేకపోతే వంటిపేట గొలుసో వుంటాయి. ఎంతో నమ్రతగా, మర్యాదగా వుంటారు. రోడ్లమీద వెర్రి చేష్టలు, సినిమాలలో చూచి నేర్చుకున్న

(49-వ పేజీ చూడండి)

★ దగా పడిన తమ్ముడు ★

(19-వ పేజీ తరువాయి)

పోతే నివ్వేసిన కిచ్చపడాను!"

"ఓరి పిచ్చన్నా" అని పెద్ద నిట్టూర్చి "మొన్న మొన్న అయిదొందలమందిని పనిలే దనితీసేసినారు! ఏసుకుంటే యీ రోజుల్లో పెటెలు మొయ్యడానికి సదువులుకావాలట! ఏదో కూలీనాలీ సేసుకుంటే బతుకుతావుగానీ —యెందుకిలా తిరుగుతావు?"

వాడు గబగబ ముందుకు లెఖ్ఖ చెయ్యకుండా వెళ్ళిపోయాడు.

తిరిగి ఇంటికి వచ్చేటప్పటికి ప్రొద్దుక్రుంకిపోయింది. ఈ వేళ కాసిన యెండవల్ల ఇంటి పరిసరాలు అంత అధ్వానంగాలేవు. కొడుకూ తనూగడపలో కూర్చున్నారు. మల్లు యీ వేళ యే పదిసార్లయినా కుక్కపిల్లను గురించి పలవరించాడు. పుల్లయ్యకు యింకా ఆ సిండియా కంపెనీయే తలలో తిరుగుతోంది. అందులో దొరికిపోతే తన తిని నలుగురికీ పెట్టేవోడ్ని అనుకున్నాడు. "కూలీ నాలీ చేసుకోమన్నాడు. అందుకో సమాతను పట్నం వచ్చాడు......ఏదో నెలజీతం పని దొరికితే... కొడుక్కి సదివించనా? నా కొడుకు..." ఈ ఆలోచనలకు అంతులేకపోయింది - మళ్ళీ రాత్రి...

గడపలోనే పడక వేసాడు. మల్లు అలసి న్నాడేమో అయ్య చెయ్యి పట్టుకొని నిద్దర పోయాడు...పది గంటలు దాటింది. ఆకాశాన నక్షత్రాలు మిణుకుమిణుకు మంటున్నాయి. యెదురుగుండా చెట్టుకు ఉత్తర వేపున్న యెలక్ట్రిక్ స్థంభానికి వున్న వీధి దీపపు వెలుగు చెట్టుక్రిందకు పడుతోంది. చెట్టుక్రింద పిల్లలు ఆడుకోవటం పరిపాటి కాబట్టి చుదునుగావుంది. మిద్దెలూ మేడలూ అగపడుతున్నాయ్‌గాని అక్కడ వాగే రేడియో యింతవరకు వినిపించలేదు.

గడపలో పుల్లయ్య యిటూ అటూ అవుతుంటే నీలి కొన్నేపు కాలుపట్టి పిల్ల యేడుస్తుంటే గదిలోనికి పోయి ఓదారుస్తూ నిద్దర పుచ్చి తను కూడా పడుకుంది. ఆలోచనలతో పుల్లయ్యకు నిద్దర రాలేదు. కుక్కపిల్ల అరచినచప్పుడై చప్పున రోడ్డు వేపు చూసాడు—చెట్టుక్రింద కుక్కపిల్ల...మల్లుదిలానే వుంది...ఆ పట్టుకున్న మనిషి యెవడు? అక్కడే కూర్చున్నాడే...నిదానించి చూసాడు...వాడి చేతిలో నుంచి తప్పించుకోడానికి కుక్కపిల పురకలు వేస్తోంది...కానీ వాడు వదల్లేదు.

పుల్లయ్య లేచి కూర్చున్నాడు...కుక్కపిల్లకు యేదో తినడానికి పెట్టినట్లుంది... కుక్కపిల్లను అడిగి తీసుకుందామని మెల్లగా లేచి పుల్లయ్య వెళ్లాడు. ఆమనిషి దానివేపే చూస్తూ పుల్లయ్య ఆ దరిదాపుల్లోకి రావటం గుర్తించనట్లుంది—అంతా ప్రశాంతంగా వుంది......

ఆ చెట్టుక్రింద కూర్చున్న మనిషి ఆ కుక్కపిల్ల వేపు చూస్తూ మాటలు మొదలుపెట్టాడు. ..."మీజాతి కెంతవిశ్వాసం? విశ్వాసంతోనే పుట్టారు...దానితోనే బ్రతుకుతారు ...ఏ పరిస్థితిలోనూ ఆ విశ్వాసం విడిచిపెట్టరు......మరి మానవజాతి??...హాఁ హాఁ...అంతా నటనే...ఆ జాతికి అందం, డబ్బుతో అంతామడి...నాతో యేకీభవిస్తావు కదూ?" అంటూ దానిని మళ్ళీ ఒడిలో పెట్టుకొని ఒకముద్దు పెట్టుకున్నాడు.

దాని తలనిమురుతూ "విన్నావా? విన్నావా నాగోడు నిజ్జైనా? రెండురోజులయి నాతోవుంటూ నా కష్టాలని పంచుకుంటున్నావే...నాకు దొరికినదానితో నీ కడుపు నింపకపోతే...నాకు విశ్వాసం యెక్కడుంటుంది?......రెండు రోజులయినా నాకు తిండేలేదు...కానీ...నాకు డబ్బులేదనా? ఎంతవుండేది...నా పెళ్లాం...నన్ను ద్రోహం చేసిందని అనుమానం వేస్తే—నేనెక్కడ బంగారం పాతర వేస్తానో తెలుసా? అదంతా నీకు చెప్తాలే..." అంటూ ఆ కుక్కపిల్లను యెత్తుకున్నాడు. ఒక్కసారి కట్టలు తెంచుకొని వచ్చే దుఃఖంతో "నాలో సగం అనుకున్న పెళ్ళాం, నమ్మిన స్నేహితుడు కలిసి ద్రోహం...చేసారే—విశ్వాసం...యెక్కడుంది ఆ జాతికి?..."

బోలాబోలా యేడ్చేస్తున్నాడు. పుల్లయ్య నివ్వరపోయి అలా చూసునే వున్నాడు—ఆయేడుపు అలా చాలసేపటి వరకూ తనకు వినిపిస్తూనే వుంది.

తెల్లవారి లేచేసరికి చెట్టుక్రింద మనిషీ లేడూ కుక్కపిల్లా లేదు.

ఈ వేళ మల్లు వెంటపడితే యెంత వారించినా వీలులేక పోయింది. మీదకు యెగబ్రాకి అయ్య మెడపట్టుకొని విడిచిపెట్టలేదు. వెళ్లవలసిన ప్రతిచోటికి వెళ్ళాడు. ఎక్కడా పని పేరెత్తితే ముఖావం చూపించేవారే! నీలాంటి వాడి కెక్కడ దొరుకుతాదని కొందరన్నారు. తను ఇది వరలా కండలు తిరిగిన మనిషి, గూటాల్లాంటి దండలతో వుంటే యెంత బాగుండేదనుకున్నాడు. పాత మార్కెటుకు వెళ్లాడు. అక్కడ ముసలమ్మలు, కుర్రకుంకలు బుట్టలు పట్టుకొని కూలిచేసుకుంటున్నారు. వాళ్లూ వాళ్లే పోటీ పడి దెబ్బలాడుకుంటున్నారు. ఛా! వాళ్లతో చేరడమేమిటనుకున్నాడు. ఈకూలి యెక్కడ దొరకదు? ఐనా తనలాంటి మనిషి చెయ్యవలసిన పనా యిది? మలునాయుడు కొడుకు. అంత ఘనంగా పదివూళ్లకి మొనగాడనిపించుకున్న వాడు యీ బజార్లలో పడికాపులు కాని తిరగవలసివచ్చింది కదా అని నొచ్చుకున్నాడు.

మధ్యాహ్నం అయినా ఇంటి కేదో పని కుదిరితేగానీ వెళ్లనని భీష్మించుకొని వెళ్లలేదు. మల్లుకు ఉడకబెట్టిన సీమ పెండలం ముక్క ఒక ముసలమ్మ దగ్గర కొని అక్కనే కూర్చొని తినిపించాడు. తల బాగా పండివుంది. పళ్లన్నీ రాలివున్నాయ్.

"ఏవూరు నాయనా?" అంది.

"తూరుపోలం—మావూరు నవిరి."

"ఏం వచ్చావు బాబూ?"

"పనికోసం?"

"ఎక్కడ నూసినా కరువే నాయనా— ఇంతపట్నం! ఎక్కడా బతుకు తెరువు నేదు"

"అవ్వా! నీకెవరు నేరా?" అన్నాడు.

"ఉన్నారు బాబూ— ఇద్దరు కొడుకులు—ఆడపిల్లలు లేరు—పెద్ద కొడుక్కి సిండియా కంపెనీలో నెలజీతమే ...నాకు కోడలు తిండిపెట్టదు. రెండోవోడికి ఎక్కడా పనిలేదు—ఒకనాడు ఘనముగా బతికాం—కూలి సేసుకోడానికి మన సొప్పదు. నేను ఇలాగ పైసాపరక తెస్తే ఇంట్లో గంజి...అడికి పెళ్లాం యిద్దరుపిల్లలూ ...ఒకోపూట పిల్లలు ఆకలికి...కటకటలాడి పోతారు...ఏంసెయ్యడం! ఆతండ్రి ఏనాడు కరుణిస్తే ఆనాడు..."

పుల్లయ్య యీమాటలు వింటుంటే తన పిల్లలే ఆకలికి కటకటలాడి పోతున్నట్లనిపించింది. ఈలోకంలో కష్టాలన్నీ తనొక్కడికే కావు—ఎవరికి తగ్గవి వాళ్లకి వుండనే వున్నయ్. ఈ ముసలమ్మ యీ కష్టాల్లోనూ ఇంతధైర్యంగా ఎలాగుండగలిగింది. ఆమెకు దేనిమీదో పెద్ద విశ్వాసంవుంది. ఆ విశ్వాసం

★ దగాపడిన తమ్ముడు ★

తోచే ఆమె ఇన్ని కష్టాల్లోనూ సుఖంగా బ్రతుకుతోంది? తనకెందుకలా లేకపోవాలి అనుకున్నాడు.

తన విసులుబాటుపోయి విశ్వాసం తనలో చొచ్చుకోవటం వల్ల మళ్ళీ ముందుకు బైలుదేరాడు.

ఒక కొట్టుదగ్గర పదిమంది మూగివున్నారు. తొంగిచూశాడు. రెండే సైకిలు రిక్షాలు కొత్తవి వున్నాయి.

ఒకటి తనకిస్తే వాళ్లకి రోజుకు దొరికింది సగం ఇచ్చి మిగతా సగంతో తను బ్రతికేసును. మళ్ళీ సంశయించాడు. ఒకప్పుడు నలుగురిచేత పని చెయ్యించుకొనే వాడ్ని. మను షుల్ని మోసే గుర్రంలా తయారవుతానా? ఆ పనిచేసే...తనవూర్లో తెలిస్తే...అచుట్టుపట్టునుంచి యెవుడు ఆసుపత్రి పనిమీద వచ్చినా చూస్తే...తన్ను కులంనుంచి వెలివేసేరా?...మళ్లా ఆ వూరు ముఖం చూస్తానా? ఇదేం పని అనుకున్నాడు...

మరికొంతసేపు వీళ్లనీవాళ్లనీ కలుసుకొని గతిలేక తిరిగి అక్కడికే వచ్చాడు...ఆయజమానిని కలుసుకున్నాడు.

"రోజుకు రెండు రూపాయలు అద్దె!" అన్నాడు.

"రెండు రూపాయలే..."

"ఏరోజు నైనా పది రూపాయలు దొరికితే...హెచ్చునాకిస్తావా...రెండు రూపాయలే అంటున్నావు."

"తూరుపోడ్ని బాబూ-నాకు తెలీదు-అంతిడబ్బు వస్తాదా?"

"ఓడలమీద దొరలు దిగారంటే.... అందులో తాగుంటారేమో .... పోబుదారి గల్లీకి తీసికెళ్లావంటే ఒకటేంటి - రెండు రూపాయల కాగితా లిసిరేస్తారు!"

"పోబుదారి గల్లి యేంటి బాబూ?"

"అది తెలియనోడివి - విర్వేం రిక్షాలాగుతావ్?- అక్కడవున్న అడోలకేసి సూపావంటే కళ్లు జిగేల్ మని పోవా?"

పుల్లయ్యకీమాట లేవి నచ్చలేదు. ఒకప్పుడు యెవరైనా తన కపానికి మించియిస్తే తనెందుకు పుచ్చుకోవాలి? అగల్లీకి అసలే వెళ్లను అనుకున్నాడు. అప్పుడే త్రొక్కి డబ్బు సంపాదించుకుందామని యజమానితో!

"సరే! గాడీ యియ్యండి... రోజుకు రెండు రూపాయలకి ఒప్పుకున్నాను," అన్నాడు.

ఈ మాటలు తెగించి అనేసాడు—ఏదో ఖూనీ చేసేడానికి వుపక్రమించిన వాడిలా! ఆయజమాని "అయితే డిపాజిట్టు పాతిక రూపాయలూ తే" అన్నాడు.

"డిపాజిట్టు అంటే?"

"తూరుపోలకి యేమీ తెలీదులే.... అందులో వాళు వుత జంగిలీవోళ్లు—దొంగతనంచేసి పారిపతరు...'

'ఈ యెత్తిపొడుపు పుల్లయ్యకి కష్టం అనిపించినా సహించి: "పాతిక రూపాయలా?" అన్నాడు.

"చూసావా? రిక్షాలు యెక్కడ దొరకలేదు. ఒకదానికి పదిమంది తగుల్తుంటే మేం యేం సెయ్యటం? నివ్వు యెప్పుడు మానిస్తే అప్పుడు పాతిక తిరిగీ యిచ్చేస్తాం."

పుల్లయ్య తనదగ్గర డబ్బులేదని యెలాగైనా కనికారం చూపించమని బ్రతిమాలాడు. కానీ లాభం లేకపోయింది. ఆతృత కొద్దీ యెలాగో తెస్తాను. గాడీ యింకొకరికి యివ్వొక అన్నాడు.


"నీలాగ పదిమంది వచ్చారు. రేపు తెల్లారే వరకే వరకు. అప్పటిలోగా రాకపోయావంటే యింకెవరికైనా యిచ్చేస్తాను".

సరేనని యింటివేపు బయలుదేరాడు. "ఒక్కసారి పాతికరూపాయలే...యెక్కడనుంచి తేను? ఇంట్లో ఒక కానీలేదు. రాతిరికి యెలాగనుకుంటుంటే పాతిక రూపాయ లెక్కడతేను?...ఎవర్ని అప్పు యిమ్మని అడగలను? అక్కడ చెక్కముక్క వుండేది. ఆరాజిగాడికి తాకట్టు యెట్టేసాను...యిక్కడేముంది? సన్నెవడు తాకట్టుపడాడు?"

నడుస్తున్నాడేగానీ మనసు మనసులో లేదు. నీలితో చెప్పినా వూరుకుంది. మధ్యాహ్నం వుంచిన గంజి త్రాగాకకూడా అలా వాకిట కూర్చొని రోడ్డువేపు చూస్తున్నాడు. కొందరిజేబులు యెతుగా వున్నాయ్-అందులో డబ్బుంటాది-ఒక పాతిక అప్పిస్తే... ఆయమ్మ మెడనిండా బంగారం...అటువు మొయ్యలేకపోతోంది. వాకు వడ్డీకి పాతిక రూపాయలిస్తే...ఆతృతతో లేచి అడగాలనుకున్నాడు. కానీ జవాబు తనే వూహించి నోరు కదపలేకపోయాడు. రాత్రి యీ చెట్టుక్రింద వున్న మనిషి-బంగారం యెక్కడ దాచాడో చెప్పే-అందులో పాతిక రూపాయలకు సరిపడ్డది తీసుకొనేవాడినే...మళ్ళీ వాడికి యిచ్చేదును?

నిముషం గడుస్తున్నకొద్దీ ఆతృత హెచ్చిపోతుంది. ఆతృత హెచ్చుతున్నకొద్దీ ఆలోచనలు ఒకమార్గం పట్టలేదు—ఏగమ్యం చేరకండానే చీకటిపడిపోయింది. యేమో రోడ్ల మీద దీపాలు వెలగలేదు. బహుశః పాడైవుంటాయేమో!

అలా ముడుకులుమీద తలపెట్టి దైన్యంగా కూర్చున్నాడు. ఇంట్లో పిల్ల ఏడుస్తుంటే



డా॥ ఎస్. కె. (శ్రీపాద కామేశ్వర) పావనరాం, ఎం. ఎస్. సి., డి. ఎస్. సి., మార్చి 26 న జ్యూరిచ్ (స్విట్ జర్లాండ్) వెళ్లారు. అక్కడ ప్రొ॥ హాన్స్ ష్మిట్ వద్ద 'ఆర్గానిక్ కెమిస్ట్రీ'లో పరిశోధనలు చేస్తారు.

నీలి ఓదారుస్తోంది-అది కొంతసేపయ్యాక యిటువేపున్న యావ్వని, మొగుడు యింట్లో లేదని సినీమాపాట కూనిరాగం తీసుకుంటోంది. పిల్లలు యేదో అడుగూమడుగూ వండగా తిన్నారు. నీలిమొగుడిని గంజి త్రాగడానికి రమ్మంది.

సగం త్రాగి ఒకసారి భార్యముఖం ... మిగతా సగం ఆకలివేస్తున్నా విడచిపెట్టేసాడు.

చీకటిరాత్రి—చిన్న చలివేస్తోంది. పినాతండ్రీ కొడుకూ గడపమీదనే వున్నారు. నీలి గదిలో పిల్లను వేసుకొని పడుకొంది. పదిగంటలు దాటి పదకొండు దగ్గరగా అయ్యింది. మల్లు అయ్యవక్షుంమీద పడుకున్నాడు. పుల్లయ్యకు ఆతృతతో ఆవేదనతో నిద్దరపట్టలేదు. తలనిండా ఆలోచనలే-ఈ రాత్రి యెలాగైనా పాతిక రూపాయలు సంపాదించాలి...దీనితో తనకు బ్రతుకు తెరువు దొరుకుతుంది-అడుక్కుంటే దొరకదు—దొంగతనానికి వెళ్తే ధా ధా అనుకున్నాడు...

నీలమ్మ తల్లిని, దాసయ్యని భక్తితో తలచుకున్నాడు. ఇలాంటి ఆపదలో సాయం చెయ్యమని విన్నవించుకున్నాడు. కొద్దిగా, కదితేసరి మల్లుకు తెలివి వచ్చేస్తోంది... ఇంతలో ఆ చీకటిలో ఎవరో వచ్చిన చప్పుడైంది...దాసయ్య ఈ రూపంలో వచ్చాడా? లేక అదెవరు?...రాత్రి వచ్చిన మనిషా?... వీళ్లెవరూ కాదు-పాగుగుయువకుడు ఇంట్లోకి వెళ్ళిపోయాడు. ఓక్షణం పోయాక గుసగుసలు వినిపిస్తున్నాయి...

"నూ డే!"

"హా....."

"నిన్ను ఇలాగ వుస్తానా? గొబ్బోడి పెళ్లాం లాగ పిల్కు బట్టలతో ఉంచనా?"

"ఎక్కడ దొరికివాడి?"

"దొరుకుతాడా? వాళ్ళేరు లేపినుకొడ... జేబు కొలేప ను..."

"పట్టుకో వేదా?"

"టిక్కెట్టుకోసం...రద్దీ...ఆ మందలో యెంత సులువనుకున్నావ్..."

పుల్లయ్యలో అదోలాంటి ఆవేశం వచ్చేసింది. తన బతుకోసం ఒక్కసారి తనూ ఆ పనెందుకు చెయ్యకూడదు? "మళ్ళీ ఈ జన్మలోను ఆ పని సెయ్యను. ఆ డబ్బుకు పదిరెట్లు పేదోలకి ఆ తెలియని మనిషిపేర దానంసేస్తాను"...వెళ్లాలని లేవబోయాడు.. మల్లుని ప్రక్కను వేస్తే కళ్లునులుపుకుంటూ లేచి కూర్చున్నాడు..."యీడితో సాలా సిక్కు..." అనుకొని మళ్ళీ వక్షం మీద వేసుకొని బుజ్జగిస్తున్నాడు...

అదిగో వూలవేసింది—రైలు వస్తుంది... టిక్కెట్లు కొనటానికి అంతా తయారవుతారు... రద్దీ...ఆ జనంలో తను త్రోసుకొని వెళ్ళినట్లు జేబులో పర్సు కొలేసినట్లు. ...వూహించాడు.

మళ్ళీ మెల్లగా మల్లుని పడకమీద వేసి లేచి నాలుగడుగులు ధైర్యంతో వేసాడు. కొడుకు యేడుస్తూ లేచి గబగబ వెంట పడ్డాడు. పుల్లయ్యకు యెక్కడలేని విసుగూ, కోపం వచ్చింది. మళ్ళీ పడక మీగ వేసి మొత్తుతున్నాడు. కాస్సేపటికి ...ల్లు నిద్దర నభినయించటంతో మెల్లగా చప్పుడు కాకండా బయలుదేరాడు. అయ్య చెయ్యి వీపు మీద లేకపోవటంతో మల్లు తలెత్తి చూసాడు. అయ్య మెల్లగా రోడ్డు మీద కదులుతున్నాడు. ఆ చిన్ని మనసుకు ఓ విషయంతటేంది. వెంటపడితే అయ్యతనని రానివ్వడు. కొట్టాడేమో...దూరదూరంగా అయ్య పోల్చుకోకండా...దాక్కొని... మెల్ల మెల్లగా వెంట పడ్డాడు!

పన్నెండు గంటల రాత్రి...వూరు నిద్దర పోయింది...అక్కడక్కడ రిక్షా వాళ్ళు అగుపించారు. పుల్లయ్య పెద్ద పెద అంగలు వేసుకొని వాల్తేరు స్టేషను వేపు వెళ్లాడు. దూరదూరంగా రోడ్డు ప్రక్కనుంచి మల్లు అయ్యని అనుసరించాడు...

స్టేషను చేరేటప్పటికి నిజంగా మూడవ తరగతి బుకింగు అఫీసు దగ్గర రద్దీ యెక్కువగా వుంది. పుల్లయ్యకు సంతోషం భయం రెండూ ఆవరించాయ్! శరీరమంతా యెందుకో గగుర్పాటు జెందసాగింది. ఐనా తన బ్రతుకు తెరువుకోసం యీ పని చేసి తీరాలనే మొండి పట్టుదల, అలా వస్తున్న మనిషిని చూడగానే మరింత నాటుకుంది."

"ఈ బాబుదగ్గర డబ్బుంది-ఊరడుగుతాను-పేరడుగుతాను.పాతికతీసుకొని.మళ్లా అందులో యేనాడో పాతిక కలిపి... అబాబుకు యిల్లియిచ్చేసాను-నిజం చెప్పి బతుకొక్కవం సేసానని బతిమాలు కుంటాను...దేముడు కూడదా?"...

"ఏవూరెల్తారు బాబూ?"

"పాందూరు"

సమాధానం చెప్పాడు, మంచి బాబులాగే వున్నాడని "అవూరేనా బాబూ తమరిది?"

"అవును..."

"తమపేరు..."

"నాగభూషణం..."

"చిత్రం చిత్రం..."

మనసులో తను చెప్పినవి మరచిపోకుండా మళ్ళీ మళ్ళీ అనుకున్నాడు...మల్లు ఆస్తంభం చాటున నిల్చుని అయ్యవేపు తదేక దీక్షతో చూస్తున్నాడు...

అదిగో నాగభూషణం టికెటు తీసుకోడానికి జనంలో దూరాడు. మరెవరిది దొరికినా మనకక్కరలేదు_ఆ ఖద్దరు బెంగాలీ షర్టు పక్క జేబూలో పర్సు కనిపిస్తోంది... పుల్లయ్య ఆటువేపు చేతులో టిక్కెట్టు డబ్బు వున్నట్లు బుకింగ్ ఆఫీసువేపు నడిచాడు... ఆజనంలో తనూ దూరాడు—కాళ్లు గజగజ వణికిపోతున్నాయ్... ఒళ్ళంతలా బరువై పోతోంది....మనస్సంతా మహాసముద్రమై అల్లకల్లోలం చేసేస్తోంది— ఆకలి...గబగబ ఆచేతిని ఆజేబులో చెయ్యి పెటేంచింది...పర్సు దొరికింది...అయ్యో! తెలుసుకున్నాడు_దొంగ-దొంగ కేకలు... పరుగెత్తుతున్న దొంగ దొరికిపోయాడు. ఆ జనమంతా యిటువేపు తరలారు...మనిషో మాట...ఒకడు ఒకవాడు జవ్వనులు మురిసిపోయిన గిరాగిరజాలు జాత్తుగట్టిగా పట్టుకొని దించుతున్న తలెత్తాడు ...గుంపులో యెవరికితోచినట్లు వాళ్ళు పడపడా వాయించేస్తున్నారు. పుల్లయ్య సిగూ... బలహీనంతో క్రుంగిపోయి క్రింద కూర్చుండి పోతుంటే యెవరో తాపు తన్నారు ... పోలీసులని పిలండీ అని నాగభూషణంకు సలహాలిస్తున్నారు...

ఈ కోలాహలంచూసి కొడుకెంతసేపో చాటున వుండలేకపోయాడు. అయ్యను అంతా కొట్టుంటే నిల్చున్న వాళ్ళమధ్యనుంచి సందుచేసుకొని లోనికి ప్రాకి కొట్టున్న పెద్ద మనిషి కాలు రెండు చేతులతో పట్టుకొని ఒక్క కాటువేసాడు. కోపంతో పుల్లయ్యను కొట్టున్న మనిషి అమ్మో అని ఒక్కసారి అన్నాడు. అని వెనుకకు తిరిగి ఆ పిల్లవాడిని ఆకాలితోనే ఒక్క తాపు తన్నాడు. పిల్లడు క్రిందపడి దొర్లి పోయాడు...మోటుగావున్న గచ్చు కనికరంలేకండా ఆలేతచర్మానికి రాపాడి రక్తం తెప్పించింది.

నిస్సహాయుడై పుల్లయ్య కొడుకువేపు చూసాడు - కళ్ళంట నీరు జలజల రాల సాగినాయ్.

ఇంతలో నాగభూషణంగారన్నారు:

"వాడ్ని విడిచిపెటండి..."

"పిచ్చిపటేందయ్యా - ఈ వేళ నిన్నూ రేపు యింకోకర్ని - వీళ్లబతుకులింతే - జేబు కొటు లేదా ఖూనీలు చేసేస్తారు ... పోలీసులకు అప్పచెప్పవలసిందే..."

"నే నాకేసుల్లో తిరగలేను. నాడబ్బు నాదగ్గరేవుందికదా — విడిచిపెటండని" తనే ముందుకువచ్చి పుల్లయ్యను విడిపించి చెయ్యి పటుకొని లేవనెతాడు. తలదాచుకొన్న పుల్లయ్య వెళ్ళిపోమనగానే కొడుకుదగ్గరకు వెళ్లి యెత్తుకొని మాటాడకండా ఇంటివేపు అడుగులు వేసాడు.


త్రోవలో కొడుకు తనప్రతాపంచెప్తుంటే మరింత యేడుపు వచ్చింది. కానీ ఒక్క మాటా ఆడలేదు. ఇంటికి వెళ్లేసరికి నీలి యేడుస్తున్న పిల్లను ఓదారుస్తూ "యెక్కడికెళ్లా"వంది. పుల్లయ్య మాటాడకండా గడపలో చారబడ్డాడు. మల్లు తన ప్రతాపం అమ్మ తెలుసుకోవాలని యిదివరకుంటే ధోరణిలోనే "అమ్మా అమ్మా- అలు అంతా కలిసి అయ్యనిదబ్బుడు దబ్బుడు యేసేస్తుంటే ...యెల్లి కరిసేసాను..."

ఈ మాటలు నోటనే వున్నాయ్. పులయ్య మల్లూ అని అరిచాడు. అంతా గ్రహించిననీలి "దానికి వెళ్లావా?..." అని పెద్ద నిట్టూర్చింది. పుల్లయ్యకు యెడతెగని అభిమానం, కోపం వచ్చి కొడుకు వీపుమీద గట్టిగా చరిచాడు. అయిదేళ్లూ అంటుకపోయాయి. యేడుస్తూనే అమ్మదగ్గరకు వెళ్లకండా "అయ్యా" అంటూ గడపకు పుల్లయ్యదగ్గరకే వచ్చేసాడు. నీలి మాటాడలేదు. దీపం ఆర్పి పిల్లనువేసుకొని చారబడింది. ఆమెకు తెల్పుకున్నకొద్దీ....దిగులుతో నిద్దరపట్టలేదు.

పుల్లయ్య వెల్లకిలా పడుకుంటే మల్లు మామూలుగా వక్షంమీద పడుకున్నాడు. చీకటి! అంతా నిశ్శబ్దంగా వుంది. ఆకాశం నుంచి చుక్కలు తన వేపు చూస్తున్నాయ్— ఏవగించుకున్నట్లున్నాయ్—మధ్య మధ్యను కొడుకు వెక్కుతున్నాడు...

మెల్లగా తన చేతులు కొడుకు వీపుమీదకు వెళాయి...అభిమానంతో తలనుంచి ఒళ్లంతా తాకాడు....కొడుకు రాల్చిన కన్నీరు వక్షంమీదపడి చల్లగావుంది...... ఒక్కసారి పుల్లయ్యకు అంతులేని దుఃఖం వచ్చేసింది. కొడుకును గటిగా నొక్కిపట్టకొంటూ "నామల్లూ...నా నాయనా?" అంటూ వలవల యేడ్చేసాడు...

[ఇంకావుంది]



ప్రత్యక్ష పురాణం

చేసిన పాపం చెల్లాలంటే
  కాశీగంగలో మునగాలంటూ
తనతో రమ్మని దయతో పిల్చిన
తల్లికి వేమన తెలిపె నిట్లుగా:

"పెచ్చుగ నూటా ఎనిమిదితిరుపతు
లెన్ని తిరిగినా ఫలితము సున్నా.
పుణ్యనదుల్లో మునుగుటచేతను
పవిత్రు లెవరైనారమ్మా?

"చిత్త శుద్ధిగల శివార్చకులకా
శివుడులేని చోటుదీ లేదే
పోగిని కాశీరానుగాని ఈ
రాగి డబ్బులను గైకొమ్మా,
"కాశీగయా ప్రయాగ జలముల
కలిపివచ్చుటకు కాపీ డబ్బులు.
ఆ యానదుల పవిత్ర జలాల్లో
నామారుగ స్నానాలాడింపుము."

అని ఇచ్చిన ఆ డబ్బులు గైకొని
ఆమె చేసినది పిన్న యాత్రలు
కొడుకు కోరికను కొనసాగించెను.
కొంతకాలమున కింటికి చేరెను.

అమ్మరాగ వేమన్న ముందుగా
తానిచ్చిన ఆ డబ్బుల నడిగెను.
తల్లియు సంతోషముగా వాటిని
స్నానాలాడించానని ఇచ్చెను.

చూసీ చూడకమునుపే డబ్బులు
చేరీ చేరకమునుపత డిట్లనె:
"రాగిడబ్బు బంగారము గాకను
రాగిడబ్బుగనె ఉందేమమ్మా"??

అతని పలుకులకు అక్కడివారలు
పకపకన నవ్వెరి పళ్ళిగిలించీ,
కన్నతల్లి ఇట్లనెను వారితో
కన్నకొడుకుపై గురి ఉంచి;

వేమన చెప్పిన వేదార్థములో
వివరము లేదనుకున్నారేమో!
నమ్మి నమ్మని నాయనమ్మలే
నవ్వేదు తెరుగక నిజా నిజాలు." ★

నాగవోలు వెంకటఅప్పారావు

పశ్చాత్తాపం

అరేబియా దేశంలో చాలా భాగం ఎడారి. ఆ ఎడారి గుండా ప్రయాణం చేయడం కష్టంగా వుండేది. ఎడారుల్లో ప్రతిచోటా నీరు లభించదు. అచ్చటచ్చట మాత్రం ఒయాసిస్సు లుంటాయి! అందులో నీరు బాగా వూరుతూం టుంది. అచటి ప్రజ లానీటిని ఆధారంగా జేసుకొని ఖర్జూరము మొదలైన ఫలవృక్షాలను పెంచుతూ వుంటారు. అచటనే వారి నివాస మున్నూ!

అటువంటి ప్రదేశంలోనే, ఓ చల్లని తోటలో షేక్ సులేమాను అను వాడు నివసిస్తూ ఉండేవాడు. అతనికి దైవభక్తి మెండు. న్యాయశీలుడూ, దయాళువు. మానవసేవయే మాధవసేవ యను ఆర్యోక్తికి నిదర్శనముగా ఆ త్రోవను వచ్చిపోయే బాటసారుల నతడు ఆదరించి ఆతిథ్యమిస్తూ చుట్టుప్రక్కలవారికి చేదోడు వాదోడుగా ఉండేవాడు.

అరబ్బులకు అశ్వములన్న ప్రీతి! సులేమానుకడ ఓ గుఱ్ఱం వుండేది. అది చాలా చక్కనిది, చురుకైనదిన్నీ. ఆ చుట్టుప్రక్కల దానికి సాటి మరోటి లేదని ప్రతీతి. ఆ గుర్రంకోసం యెందరెందరో ప్రయత్నిస్తూ ఉండేవారు. కాని వారు యెంత ధనం సులేమాను పాదములకడ గుమ్మరించినను అతడు దానిని అన్యుల కిచ్చుటకు యిష్టపడలేదు. క్రమంగా ఆ అశ్వం ఖ్యాతి అరేబియా దేశమంతటా వ్యాపించింది.

అదే రోజులలో బీబీ ఫతిమా అను కన్య అరేబియా దేశంలో వెలసిన ఓ ఇంద్ర ధనుస్సు! ఆమె ఒకనాడు సులేమానుకడ గుఱ్ఱాన్ని జూచి ముచ్చటపడి తన కమ్మమని కోరగా సులేమాను నిరాకరించాడు. పరాభవంతో యెలాగైనా ఆ గుఱ్ఱాన్ని తనదిగా జేసుకోవడానికి పాచిక వేయసాగింది ఫతిమా.

బీబీఫతిమా నవయౌవన మోహనాంగియే గాక అగర్భశ్రీమంతురాలు. అందుచేతనే ఆమెను చేపట్టడానికి యెందరెందరో అహర్నిశలు ప్రయత్నిస్తుండేవారు. అందులో మజీద్ ముఖ్యుడు. మజీద్ అందగాడు, నవయువకుడు, సాహసి! ఓనాడు బీబీఫతిమాను సందర్శించి తన గాఢ ప్రేమను ఆమెకడ వ్యక్తం చేశాడు. ఫతిమా అలాగైతే సులేమాను వద్దనుంచి హయాన్ని తెచ్చి తనకిస్తే తప్పక పెండ్లిచేసుకొంటానంది అతడిని. ఆమెకోసం ప్రాణాల్ని సహితం తృణంగా త్యజించగలడు మజీద్.

తానే స్వయంగా సులేమాను వద్దనుండి గుఱ్ఱాన్ని తీసుకరావడానికి ప్రయాణం కట్టేడు మజీద్! కాని న్యాయసమ్మతంగా ఆగుఱ్ఱాన్ని తనకు విక్రయించమంటే సులేమాను తప్పక నిరాకరిస్తాడు. లాభం లేదు. అందుకై వేరే ఉపాయం అన్వేషించాడు. ప్రతిరోజూ సాయంసమయంలో సులేమాను తన అశ్వమెక్కి షికారుపోవటం అలవాటని కనుగొన్నాడు మజీద్.

ఓనాడు సులేమాను షికారు ముగించి వస్తూవుండగా త్రోవలో అడ్డంగా మోకాళ్లు కడుపులో దూర్చుకొని యేదో తీవ్రమైన బాధ ననుభవిస్తున్న వాడిలా మూలుగుతున్నాడు మజీద్.

సులేమాను అతనిని జూచి జాలిపడి "నీ బాధకు కారణ మేమిటి నాయనా? అని ప్రశ్నిస్తూ గుఱ్ఱం దిగాడు: "నేను కడుపు నొప్పితో బాధపడుతున్నాను. దయచేసి ప్రక్క ప్రదేశానికి నన్ను చేర్చండి" అని బ్రతిమాలాడు మజీద్. సులేమాను అతడిని తన గుఱ్ఱంపై నెక్కించి నాలుగడుగులు వేశాడు.

పశ్చాత్తాపం

"బాబూ! నా దుప్పటి అచ్చటమర్చిపోయాను" అన్నాడు మజీద్. కపటమెరుగని సులేమాను దుప్పటి తేవడానికి మజీద్ నా గుఱ్ఱంపైనే విడిచి వెనుకకు పోయాడు. అదే సమయమని గుఱ్ఱాన్ని విదిలిస్తూ మజీద్ "నీవు నాకియ్యకపోయినా దైవవశం చేత నీగుఱ్ఱం నాకుచిక్కింది. పట్టుకుపోతున్నా" అని గట్టిగా అరిచాడు.

సులేమాను యిసుమంత కూడా చలించలేదు. పైగా "ఓయీ! గుఱ్ఱంపై స్వారీ చేసి నీవు అనతికాలంలో నానుండి తప్పించుకుపోగలవు. కాని చిన్నమాట! ఏవరైనా గుఱ్ఱాన్ని చూచి యెక్కడిదని ప్రశ్నిస్తే సులేమాను యిచ్చినాడని చెప్పు. కాని నన్ను మోసగించి పట్టుకు వచ్చినట్లు చెప్పకు. మోసం అనేది మహమ్మదీయునికి తగనిపని. అలా చేసేవాడు ఆ జాతికే కళంకాన్ని తీసుకువస్తాడు. పవిత్రమైన మన ఖురాన్‌కే ద్రోహం జరుగుతుంది. జాగ్రత్త! పో!" గంభీరంగా అన్నాడు.

సులేమాను మాటలకు మజీద్ చలించిపోయాడు. వెంటనే పశ్చాత్తప్త హృదయంతో పరుగెత్తుకొని వచ్చి సులేమాను పాదాలను గట్టిగా పట్టుకొన్నాడు. "పాపపంకిలాన్ని కడుక్కోవటానికి పశ్చాత్తాపంకంటే వేరే సాధనంలేదు" అని సులేమాను మజీద్‌ను లేవనెత్తి ఆశీర్వదిస్తూ యిష్టపూర్వకంగా తన గుఱ్ఱాన్ని మజీద్‌కు బహూకరించాడు. ★

★ కండూతి ★

(16 వ పేజీ తరువాయి)

టాడా? ఈ సాధారణ గ్రామపంచాయితీ ఎన్నికలుకూడా ఎంతదూరంపోయేమో అనుకున్నాడు. తనకు తెలియకుండా పేలవమైన చిరునవ్వు చిలికింది తన పెదాలమీద. రఘుపతిగారు ఇంకా అలా వేసుంచున్నారు. రఘుపతి వెళ్ళిపోబోతున్నారు. "ఎందుకు ఈ బెడద" అనిపించింది వేణుగోపాలరావుకు. వెంటనే తండ్రితో "నేను వదులుకుంటున్నాను" అని చెప్పేద్దామనుకున్నాడు. పోబోతున్న తండ్రిని... "నాన్నా" అనిపిలిచాడు వేణుగోపాలరావు మాట్లేడేలోగా మైకుబ్రద్దలయ్యేలా అరుస్తోంది రోడ్డుమీద "సోదరులారా...వేణును గెలిపించండి" రఘుపతి వెళ్ళిపోయారు. వేణుగోపాలరావు చెప్పదలుచుకున్న విషయం చెప్పలేక పోయాడు. ఒకమూల ప్రచార సంరంభం, ఒకవైపు ప్రత్యర్థి బెదిరింపు, తండ్రి అయిష్టత. ఈ మూడింట మధ్య నలిగిపోయిన వేణుకు ఏం తోచక విధినిబడి వెంకట్రామయ్యగార్ని కలసుకున్నాడు. వెంకట్రామయ్యగారు కూకలేసారు "వ్యవహారంలో ఇరుక్కున్నావు ఇప్పుడు. నడుస్తోంది. నడవనీ. ధైర్యంగా ఉండు. ఇప్పుడు వదిలేస్తే సుబ్బారెడ్డి రామన్నల ప్రతాపం చెప్పనలవి ఉండదు.

"అవును" క్షణంలో వేణుగోపాలరావుకు పట్టుదల వచ్చింది. నిజం! తానిప్పుడు మానితే విపరీతార్థాలు తీస్తారు. జరిగిందింతవరకూ ఎలానూ జరిగింది. ముందు కర్తవ్యం ఆలోచించాలి. రామన్న రాకూడదు! ఈమాట అనుకుంటూంటే వేణుగోపాలరావు శరీరం గగుర్పొడిచింది. పౌరుషంతో మొహం కందగడయ్యింది. క్షణంలో మారిపోయాడు. ఏమిటి మరీ ఇదైపోతున్నాను అనుకున్నాడు. మొన్నటితనేన ఇప్పటితను? తన తండ్రి ఎంత అనుభవంతో అన్నాడు! ఎందుకు తనకింత పటుదల? లోకమే అంత. తనేమో, ఈ ఎన్నికలు సాఫీగా జరగాలని అనుకున్నాడు. తనకు ఆ మంచిభావం ఉంటే సరా? ఎదుటి అభ్యర్థికి కూడా ఉండాలిగా. అలాంటిది లేనపుడు తను ఒక్కడు మాత్రము ఏం చేయగలడు?

ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఊరి ప్రజ రెండు పక్షాలయ్యాయి. బళ్ళోకుర్రాడు మొదలు, ముసలమ్మవరకూ వేణు, రామన్నల కబుర్లే. ఎవరు ఎన్నిక అయ్యేది ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు. ఇరుపక్షాల వారికి ఆశ్రితులు, ప్రోత్సాహకులు, పోషకులు, ఆసాడభూతులు ఉన్నారు. ఇటు, అటూ చెప్పుకోవడానికి సావకాశాలు ఉన్నాయి.

వేణుగోపాలరావుకూడా రంగంలోకి దిగాడు. రాత్రిళ్లు నిద్రలేదు. ఇవే ఆలోచనలు. తాను ఓడిపోతానేమోనని భయంకలిగినప్పుడల్లా అభిమానంతో కుమిలేవాడు. తానే కనక ఓడిపోవడం సంభవిస్తే ఆ ఊరు వదలడం ఖాయం అనుకున్నాడు. జీవిత సమస్యలకు ఈ ఎన్నికలు ఎలా లాక్కువెడతాయో ఇప్పటికయినా అర్థం అయింది వేణుగోపాలరావుకు! ప్రచారం తక్కువ మోతాదులో జరుగుతున్నట్లు అనుకొన్నాడు. స్నేహితులను అదలించాడు. హెచ్చరిక చేసాడు. ఉత్సాహం ఇచ్చిరంగంలోకి త్రోసిన తమకు అశ్రద పనికి రాదు అన్నాడు. రాత్రిళ్ళనక, పగలనక, ఇంటింటా తిరిగి తనకు మాట దక్కించమని కోరాడు. ఆశ్రయించాడు. వేణు తనలో తానే నవ్వుకున్నాడు. ఏమిటి తను ఇలా దిగజారి పోతున్నాడు? ఎక్కడో చదివిన గుర్తు వేణుగోపాలరావుకు. మానవుడు పతనానికి పోయే క్రిందమెట్టుమీద కాలుపెట్టకూడదు. అది తటస్థిస్తే...చివరవరకూ... అట్టడుగు వెళ్ళిపోతాడు, శిలాగ్రంమీద నుంచి దొర్లి సముద్రపు అడుగుభాగం తాకిన రాతిముక్కలా! అభిమానం చంపుకొని చేయిచాపకూడదేగాని...అది చాచిన రోజున...ఎంతని కొలబద్ద ఉండదు!

రఘుపతిగారు చాలా నిండైన మనిషి అని చెప్పాలి. వేణుగోపాల రావునే చకితుణ్ని చేసింది ఆయన నిండుతనం. ఈ విషయం పట్టనట్లే మసలసాగాడు. ఆయన ముభావాన్ని భరించలేకపోయాడు కూడా!

ఎన్నికలు అయ్యాయి. ఫలితాలు తెలిసాయి. అనుకున్నట్లుగానే వేణుగోపాలరావు నెగాడు. స్నేహితులకు విందు చేశాడు. ఆఊరిలో పెద్దపండగగా ఉత్సవం జరిగింది. బ్యాండు మేళాలు ఊరేగాయి. వేణుగోపాలరావు మెడలో చేమంతిదండలతో, ఆ ఊరేగింపులో ఠీవిగా ముందుకు నడిచాడు అందరి బలవంతం మీదా. ఇంటింటా ఆగి హారతులు అందుకున్నాడు. తనకు ఇంత గౌరవం ఉందనిగాని, ప్రజ ఇంత ఆదరం చూపుతారనిగాని తాను అనుకోలేదు. ఆ ఊరి ప్రజలో మొత్తానికి సగంపైనే ఆనందించారు. లేకపోతే వేణుగోపాలరావు ఎలా నెగ్గగలుగుతాడు? ఆసాఢభూతులు పొగిడారు వేణు చుటూ చేరి. వేణుగోపాలరావు వాళ్లని సంతోషపెట్టాడు. సలాం పెట్టి తుర్రుమన్నారు.

ఆ ఉత్సవాలు ఒక ఎత్తు. తండ్రి ఒకెత్తు. రఘుపతిగారు విషయమేమీ ఎరగనట్లు ఉన్నాడు. తండ్రితో అన్నాడు వేణుగోపాలరావు, తండ్రి "ఫీలింగ్స్" తెలుసుకోవాలని కోరిక గలిగి, "నేను నెగ్గా నాన్నా" అని.

"విన్నాను." రఘుపతిగారు యీ విషయముపై మాట్లాడడం నచ్చనట్లున్నారు. ఆయన ఎపుడూ కొడుకుతో ఇలా త్రుంచి మాట్లాడి ఎరగడు. తండ్రి తీరు అర్థంచేసుకొని వేణుగోపాలరావు అంతతో ఆపితే బాగుండేది.

"నువ్వెందుకు నన్ను ఇలా బాధ పెడ్తావు నాన్నా! నేనంటే ఇష్టం లేదని చెపితే పోయేదిగా!" తీవ్రంగానూ, బాధగానూ, అన్నాడు వేణుగోపాలరావు. రఘుపతిగారు చాలా మామూలుగా, పొడికళ్ళతో, వేణుగోపాలరావు కళ్ళలోకి చూస్తూ అన్నారు.

"ఎందుకని...? ఎన్నికలో నీకై చేయెత్తలేదనేగా. నువ్వంటే ఇష్టమే. నువ్వు ప్రెసిడెంటుగా ఇష్టం లేదు. నాకిష్టం లేని వస్తువును నేనుమాత్రం సహించగలనా? నువ్వు సహించగలిగావా పోటీవద్దన్న నాన్నను?"

కండూతి

వేణుగోపాలరావు బాధపడ్డాడు. తాను కూడా అనుకున్నాడు ఈ రొంపిలోకి దిగకూడదని. కాని పరిస్థితులే దింపాయని అనుకున్నాడు. ఇదే ఎవరితోటయినా అనిఉంటే జాలి పడకపోవడం పోగా, నవ్వుతారు కూడాను. వేణుగోపాలరావు కంఠం పూడిపోయింది తండ్రి కష్టపడుతున్నాడని తెలిసి. గాద్గదస్వరంతో మాటలను తెచ్చుకుంటూ, ఎట్లాగో అవస్థపడి అన్నాడు "క్షమించు నాన్నా! నీ కిష్టంలేని పని చేసాను. ఇంకెప్పుడూ చేయను"

రఘుపతిగారు అన్నారు "క్షమించవలసిన తప్పేమీ చేయలేదు వేణూ! ఏదో ఉత్సాహం అలాఉంటుంది. ఇదికూడా మాడు. అనుభవం ఉండడం మంచిదే. పదవిమీద, పేరుమీద కండూతి పనికిరాదు. అది ఎంతపనైనా చేస్తుంది. నీ, నా, అనే భేదం లేదు దానికి. జరిగిందానికి మధనపడకు. ఒక సలహా — ఖాతరుచేస్తే సంతోషం. ప్రతివిషయం ఆలోచించి, తర్కించి, మరీ ఒకనిర్ధారణకి రా. పదవిలోఉన్నవాడికి..పదిమందీ చుట్టాలే పదిమందీ అపుతే అంతావిరోధులే. నీకంటికి అందరూ చెడవాళ్ళలా తోచడం మంచిది అంటే...ఈఆప్తులన్నవాళ్లు అంతా!"

వేణుగోపాలరావు తాను ప్రెసిడెంటుగా వున్న కాలంలోనే, ఎలాగయినా ఊరుని మరమ్మతు చేయ సంకల్పించాడు. ఊరు ఎంతో వెనకబడి పాతగావుంది. ఎన్నో అవసరాలు కోరుతోంది. నిల్వచూస్తే తక్కువ. తక్కువేకాదు, లేనే లేదు. మూడుకానుల నిల్వతో వచ్చింది పద్దుపుస్తకం. ఊరికోసం ఏ ఖర్చు చేసేవారో ఒకగురుకూడా మిగల్చకుండా మాయం చేస్తారు. ఏడాదికి ఆరు వేలువచ్చే ఆదాయం గల గ్రామం అది. ఏమిటీ మాయ అనుకున్నాడు. దీనికి సమాధానంగా వచ్చిన వెంకట్రామయ్యగారి గలగల నవ్వును అర్థం చేసుకోగలిగాడు వేణుగోపాలరావు.

ఊరిని తీర్చిదిద్దడం మాటలతో కాదు. ఆదాయాన్ని పెంచాలి. పెంచేమార్గాలు అన్వేషించాలి. విరాళాలు ఇస్తేమంచిది. దాతలెవరు? తనతండ్రే అంగీకరించడాయె! తానే లేనపుడు ఇతరుల నెట్లడగగలడు? బాగుంటుందా? ఆదాయాన్ని పెంచడం కోసం, అనువైనమార్గాలను యోచించడానికి సభ్యులను పిలిచి సమావేశపరిచి చర్చిస్తుండేవాడు. ఇది ఒక కొత్తపద్ధతిగాను, వింతగాను వుంది ఊరికి. సుబ్బారెడ్డి, రామన్నలు 'వెనక గోడవ' సాగిస్తూనే ఉన్నారు. ఒక నిర్ణయానికి వచ్చింది సభ్యసమితి. గ్రామములోపన్నులు వేసి ఆదాయ పెంపుదలకృషిని జరపాలని నిర్ణయించారు. ఇంటి పన్ను, బండిపన్ను, సైకిలుపన్ను ఇలాంటిపన్నులు ఎన్నో వేయబడినై. ఇది మరీ విడ్డూరంగా వుంది. ఇది పాలకొల్లా? రాజమండ్రియా? కాకినాడా? అనుకున్నారు అంతా. ఆ పాలెంకు ఉందా? ఈ ఊరికుందా? ఈ ఆచారం ఎక్కడా చూడలేదన్నారు.

వేణుగోపాలరావు ఈ 'పన్నులవ్యాపారం' అవసరం, ఊరిపెద్దల్ని సమావేశపరిచి విడమర్చి చెప్పాడు. గ్రామాల అవసారాల కయ్యే ఖర్చు, ఆదాయం జతపరచిచెప్పాడు. ఆ పెద్దలకు సౌకర్యాలు బాగా నేఉన్నాయి పన్నులే బాగుండలేదు. గ్రామంలో కలకలం బయలుదేరింది. "ఎప్పుడూ ఎరగం...సుబ్బారెడ్డి రామన్నలే నయం!" అన్నారక్కడక్కడ. దూడ ఎప్పుడూ కటికవాణ్ణి నమ్ముతుందనేసామెత వేణుగోపాలరావుకు తెలియదు పాపం!

లైబ్రరీకని శంకుస్థాపన జరిగింది. గ్రామంలో ఒక సమావేశానికిగాని, ఒక వికాససభకుగాని, కాలక్షేపానికిగాని, గ్రామానికంతటికీ కలసి "ఇది గ్రామానిది" అని ఒక వసతిఉంటే మంచిదని తలచి అపని మొదలెడితే పంతుళ్ళు గగ్గోలుపెట్టారు. "అయ్యా! పాఠశాల జీర్ణావస్థలోఉంది. ఇటికలగోడలోని ఇటికలు సగం ఊరిప్రజ వంటింట్లో పొయ్యిల కుపయోగపడుతున్నాయి! పాఠశాలలోని కర్రసామాగ్రి వంటచెరుకుక్రింద దకదక విరియా అవుతున్నది మనకు తెలియకుండా. దీన్ని శిథిలంగాఉంచి, గ్రంథపఠనాలయం అవసరం ఏమంత వచ్చింది? దానిపని చూడండి. గ్రంథాల్ని పఠించడానికి అనువుగాఉండే వసతికంటే, పఠితలను తయారుచేసే నిలయ ప్రాధాన్యత ఎక్కువ" అని తార్కికంగా విడమర్చి చెప్పితే, వేణుగోపాలరావు "అవును" అన్నాడు. లైబ్రరీపని అంతతో ఆఖరు! శంకుస్థాపనలోనే లైబ్రరీ భవనం సమాధి కాబడింది!

ఊళ్ళో దేముడిమాన్యం పదెకరాల సుక్షేత్రం ఉంది. అదంతా పూజారి అనుభవిస్తున్నాడు. దానివలన పంచాయితీకి ఎంతో ఆదా అనుకున్నాడు. పూజారికి జీతం ఏర్పాటుచేస్తే. పెద్దలంతా లెంపలు వాయించుకున్నారు. "అందుకే చదువుకొన్నవారు అన్ని విధాలా యమయాతన పెడతారని ఊరికే అనలేదు" అనుకున్నారు. తర్వాత ప్రభుత్వ శాఖీసువచ్చినా, పూజారి ఊరు, వాడా వాగుతూనే ఉన్నాడు; వేణుగోపాలరావు తన పొట్టమీద కొట్టాడని.

వేణుగోపాలరావు వినవనూనే ఉన్నాడు. ఈ విషయాలన్నీ. తానేది చేసినా ఎదురుతిరుగుతోంది. రోడ్డు వేయించడానికి ప్రయత్నం చేయబోతే..."తాతల నాడు రోడ్డు ఉందా? వాళ్ళు ప్రయాణాలు చేయలేదా?" అంటారు.

వేణుగోపాలరావు చెరువులోని 'చేపల పాట' పెట్టాడు. రైతుజనాన్ని కూడదీసుకొని సుబ్బారెడ్డి, రామన్నలు పాటస్థలం దగ్గర పేచీ పెట్టారు. దానికి వేణుగోపాలరావు అనునయంగా చెప్పబోయాడు. వేణుగోపాలరావు మాటలను వినిపించుకోకుండా సుబ్బారెడ్డి అందుకున్నాడు— "తాతల నాటినుంచి వస్తున్న ఆచారాన్ని మంటగలపడం మీరు నేర్చారుగానీ ఎవ్వరు

నేర్వలేదు. ఇదివరకు ప్రెసిడెంట్లు చేసినవా రున్నారు."

"అది కాదు."

"ఏదీకాదు గోపాలరావుగారూ! ప్రతీదానిమీదా పన్నే! జాటు పన్నెయ్యండి, ఆ డబడో వేసేవాడంట. మీ కక్కడా కావలితే భాగం పెడాం చెర్లోని చేపల్ని," తక్కడున్న పదిమంది ఘొల్లుమన్నారు.

చికాకుగా ఇంటికివచ్చాడు వేణుగోపాలరావు. వెంకట్రామయ్యగారు గలగల నవ్వుతూ "అర్థమయ్యింది. నీకు తెలియదు తిమ్మిని బొమ్మిని చేయకు. ఉన్నది ఉంచు. ఉన్నావా, లేవా? అనిపించుకో. దీనికి 'ఫ్లూ' ఇంతే!"

వేణుగోపాలరావు ముగతిగా కుర్చీమీద కూలబడ్డాడు. రేడియో తిప్పాడు.

"మన దేశంలో ఎక్కువభాగం గ్రామాలు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఎక్కువ. గ్రామాల్లో, ఇంకా, మన ప్రాచీన నాగరిక ఉట్టిపడుతుంది. ప్రజలు శాంతి స్వభావులు. సత్యసంధులు. అడితప్పనివారు. న్యాయపుని మాట జవదాటరు...మన గ్రామాల అన్నపూర్ణాన్ని శ్రీ..." గమ్మున వేణుగోపాలరావు తూలుతూవెళ్ళి రేడియోని కసిగాకట్టేశాడు. "అంతా వట్టిది. పట్టుతెరలు" అనుకున్నాడు.

అటు ప్రక్క వెంకట్రామయ్యగార్ని కలుసుకొని "నేను రాజీనామాను ఇస్తున్నాను" అన్న వేణుగోపాలరావును చూచి వెంకట్రామయ్యగారు పెద్దపెట్టున నవ్వాడు "ఏవాడి తిరక్కుండానే మొహం మొత్తిందా! నీకు పడదు ఈరంగం. వదిలెయ్యి. చూశావుగా. నీవు కీర్తికండూతివి కావు. కీర్తి కండూతికి కుదిరి ఎంతో విలువైంది. సరే అయితే— అలాగే చేయి," అన్నారు.

మర్నాడుదయమే విషయం విన్న రఘుపతి, కొడుకునుచూచి సాదరంగా, చిరునవ్వునవ్వాడు. అందులో ఎంతో అర్థం ఉంది అని ఇప్పటికీ అనుకుంటాడు వేణుగోపాలరావు. ★

రాధ

(23-వ పేజీ తరువాయి)

టిలో భాస్కరానికవి కన్పించలేదు.

"అన్నాయ్...నాన్న పెద్దవాడయ్యారు. అమ్మలేదు...తమ్ముడు చిన్నవాడు; యింకా చేతికిరాడు. చదువుతున్నా ఫీజుభారం వదలి పెట్టి వాళ్ళపోషణభారాన్ని తలమీద వేసుకోవాల్సివచ్చింది. ఏంచేయను హైస్కూలులో నాటకాలాడుతుండేదాన్ని — నలుగురు ఈమార్గాన్ని హర్షించరని నాకు తెలుసు - అయినా నా జీవితలక్ష్యం నాన్నను పోషించటం-తమ్ముణ్ణి పైకి తీసికొని రావటం....అందుకే నాటకరంగం వైపు బయలుదేరాను.....ఎన్నో అవస్థలు పడ్డాను. నలుగురు నవ్వారు, ఆటవస్తువుగా వినోదంగా చూచారు...... నిగ్రహాన్ని ఆరాధిస్తూ జీవితాన్ని గడుపుకొంటున్నాను ....కాని నీలాంటివారు కొందరైనా గుర్తించారు......అదే చాలు" రాధ పాడిగా నవ్వింది. ఆ నవ్వులో దాగి వున్నాయి అగ్ని గోళాలు - వాడిపోయిన ఆ నవ్వులో కలసివుంది రాధమ్మ బ్రతుకు.

రాధ త్యాగధని...ఆమె మహదాశయం యెంతటి పవిత్రమైంది? ఎందుకో భాస్కరం మనస్సులో నమస్కరించాడు —రాధకు.

రైలుస్టేషన్ వచ్చింది. రాధ వెళ్ళిపోయింది.

* * *

రాధను రైలు ఎక్కించి వెనక్కు తిరిగాడు. ఏదో హృదయభారం భాస్కరాన్ని వేధించింది, రాధలాంటి అనాథ లెంతమంది యీ సమాజపు దురహంకారానికి నలిగిపోతున్నారో!

అనుభవాలనే అశ్రుకణాలు రాలిపోయాయి భాస్కరం నేత్రాలనుండి!

పాలెం చేరిన భాస్కరం వువ్వెత్తుగా తనపై లేచిన విమర్శనా గాలిదుమారానికి రాధనోసారి మనస్సులో తలచుకొని మౌనంగా వుండిపోయాడు.

'రాధ కులాసాగా వెళ్ళిందాండి' శారద అడిగింది.

రాధ—కుళ్ళు జానా లోకం అపస్వరాల నందిస్తూ వికలిగా వెక్కిరించి వేలెట్టి చూపెడుతూ తన్నపహాస్యం చేస్తున్నా తన లక్ష్యం వైపే సాగిపోతూన్న రాధ....భాస్కరానికి జీవితమంటే యిది అని చూపించింది.

రాధను తనర్థం చేసికొన్నాడు. రాధ తన్నర్థం చేసికొంది. రాధను అనను యెవరెలా అపార్థం చేసికొన్నా శారద అర్థం చేసికొంది. భాస్కరానికదే తృప్తి.

సెలవు రద్దుచేసికొని భాస్కరం వెళ్ళిపోయాడు కళాశాలకు. ★

వనితా వాణి


(40-వ పేజీ తరువాయి)

యాక్సస్లు మొదలయినవి మచ్చుకైనా కనిపించవు.

శ్రీమతి లీలగారు అలంకరించుకున్నా ఫరవాలేదు అని రాశారు. వెక్కిరించి వేళాకోళాలుచేసే వారు అన్నిచోట్లావున్నారు. కాకపోతే మనవయిపులాగ విడ్డూరంగా చూడటం, వెంటబడి గోలచేయడం, కాకిమీద పిల్లిమీద పెట్టి మాటలు విసరటం చెయ్యకపోయినా మన వెనక ముసిముసి నవ్వులు, హేళనలు తప్పవు. మనముందు అనరు. అదొక్కటే నయం.

మిగతా వాటి సంగతెలావున్నా మన విద్యార్థినులు ఇక్కడి విద్యార్థినులను చూచి నేర్చుకోవలసినది ఎంతయినావున్నది. అట్లా నేర్చుకు ప్రవర్తించిననాడు మన నెవరూ వెంటనంటి గోలచేయరు. ★

—గాయత్రీదేవి, కలకత్తా]





బొంబాయి సినిమా లేఖ

ముడిఫిలిం కోత పెట్టడంతో, వేసవి వాతావరణంలాగే వార్తావరణంకూడా వేడెక్కిపోయింది. చిత్రాలు తీసేవారూ, చూసేవారూ కంగారుపడ్డారు. పెద్దలు ఢిల్లీ వెళ్ళారు రాయబారాలు జరపడానికి. ముడి ఫిలిం చీకటిధరలు, బొంబాయి స్టార్ల రేట్లులాగే జువ్వలల్లె తారాపథాని కెగిరాయి. హఠాత్తుగా, మొన్న పేటుతిరిగి, అదనంగా వచ్చిపడ్డ కోత (20%) తగ్గడంతో ఆందోళన కొద్దిగా ఉపశమించింది.

* * *

దేశవాళీ జేమ్స్‌డీన్, విదేశ యాత్రలకు వెళ్ళాడు. ఇటీవల ఒక సినీఫాన్ పత్రికలో ఈ నటుడి (షమ్మీకపూర్) జీవితాశయాలూ, దృక్పథాలనూ, 'ఫోటోజెనిక్ ఫిలాసఫీ' అనబడే, ఒకరకం సినీ వేదాంతాన్నీ వివరిస్తూ వెలువడిన వ్యాసంలో, ఇతను తిరుగుబాటు చెయ్యాలని మనసుపడుతున్నట్లు వ్రాశారు. ఏటొచ్చీ, దేనిమీద తిరుగుబాటు చెయ్యాలో, దేన్ని ఎదిరించాలో ఇంకా తెల్సుకోలేదనీ, తేల్చుకోలేదనీ వెల్లడి చేశారు. అయితే, ఈయన జపాన్ ఎందుకు వెళ్ళినట్టు? దేనిమీద తిరుగుబాటు చెయ్యాలో తెలుసుకోవడానికేనని మీరు అనుకుంటే పొరబాటు. కేవలం విశ్రాంతికోసం, సరదాగానూ వెళ్తున్నట్లు ఆయన తెలియజేశారు. కనీసం ఇండియా జపాన్‌లు కలిసి తీయబోయే బ్రహ్మాండమైన చిత్రం నిర్మాణం గురించిన చిన్న వివరాలు మాట్లాడి రావడానికా అని అడిగితే 'అది పచ్చిఅబద్ధం. నేనలా బడాయికిపోవటం లేదు' అన్నాడు షమ్మీకపూర్.

* * *

"లోకల్‌మార్లాన్ బ్రాండో" అనిపించుకున్న సునీల్‌దత్, ఇప్పుడు పూర్తిగా మారిపోయాడు. అర్థరాత్రివేళ హఠాత్తుగా నిద్ర లేచి కారెక్కి, బీచికెళ్ళి బిక్కమొహం



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 'వీరప్రతాప్'లో పద్మిని

పెట్టి, నవ్వుకుని ఇంటికిరావడంవంటివి అల వాట్లన్నీ చెరిపేశాడు. నిండుగా, ఉత్సాహ భరితంగా, రోజులుగడుపుతూ, స్థిమితంగా సంసారయాత్ర సాగిస్తున్నాడు. పెళ్లిఅయిన తరవాత ఇంతవరకు సునీల్ నర్గీస్ లు హనీ మూన్‌కు వెళ్ళలేదు. అంతకుముందు వివిధ నిర్మాతలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం, పరిపనులూ దెబ్బతినకుండా, ఎవరికీ నష్టం కలుగకుండా, రెండుపూటలా స్టుడియోలకు వెళ్ళి కష్టపడి పనిచేసున్నారు.

"ఆగస్టుకు పని తెరిపి అవుతుందనుకుంటు న్నాము. అపుడు, కొన్నాళ్ళు స్టుడియోల పనికి సెలవుపెట్టి, విహారయాత్రకు వెళ్ళి విశ్రాంతి తీసుకుంటాం" అన్నారు.

బాంద్రాలోని పాలీహిల్ వద్ద సునీల్ బ్రహ్మాండమైన ఇల్లు కొన్నాడు. ఢిల్లీ లాల్ ఖిల్లాలా పెద్దదని కాదు కాని, చెట్లూ, తోటలూ, చిక్కటినీడలూ, చలటి వెలుగూ అంటే ఇష్టం ఉన్నవారికి ఇది భూలోక స్వర్గంలాంటిది. రెండంతస్తుల మేడ. చుట్టూరా చెట్లు. విశాలమైన ఆవరణలూ పొదలూ, లతలూను. దూరాన నీలాభ్రం; క్రింద సముద్రం...

త్వరలోనే ఇక్కడ కాపరం పెడదామని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.




"లైలా! అడ్రసు తెలియక అల్లాడిపోతీ" అంటే "వెళ్ళి వెదకు ఎడారి దారులా" అంటూవుంది ప్రియంవద గుర్నాథంతో —రిపబ్లిక్ వారి పెళ్ళిసందడిలో ఒక హాస్య సన్నివేశంలో సరోజాదేవి, చలం.

చందన్

డోసీ ఫిలింస్ వారి 'చందన్" మొన్న విడుదల అయింది. ఈ మధ్య తెలుగులోనూ, ఆ మధ్య అరవంలోనూ వచ్చిన రెండు చిత్రాల కథ ఇందులో హిందీ వేషం వేసు కున్నా, మరోమారు చూడవచ్చు. ఎందు కంటే, ఇది అచ్చురాలా 'రొమాంటిక్' ప్రొడ క్షన్. వినోదకాలక్షేపానికి నిధి అనిపించు కునే విధంగా, పాటలతో, డాన్సులతో ఉద్వేగం పెల్లుబికే సన్నివేశాలతో, బోలె డంత హాస్యంతో, ఇంకా సకల బాక్సా ఫీస్ హంగులతో జనరంజకమైన చిత్రాలు తీసే ఎం. వి. రామన్ దీనికి దర్శకుడు. అందుచేత ఆయన పద్ధతిలో ఇదీ కట్టికథతో, వినోదంతో, కొత్తదిగా తయా రైంది. ఒక జడ్జిగారు చనిపోవడంతో భావ మరది, పుంజుకుని ఆస్తికి వారసులైన ఆయన కుమారులిద్దరినీ, ఆఖరుకు తన స్వంతచెల్లెలినీ చంపబోతాడు. ఆమె పిల్లలతో పారి పోతుంది. కథ బలీయమైనందువల్ల, వాళ్లే తల్లోదారి అయి తప్పిపోతారు. ఈలోగా ఆమెమీద ఎవరో ఖూనీ నేరం బనా యిస్తారు. ఖైదుశిక్ష ముగిసి తిరిగివచ్చేసరికి, ఆమెకొడుకులు చెరో చోటా పెరిగి పెద్ద వాళ్ళవుతారు. కాని, తల్లిని గుర్తుపటలేరు. చిన్నవాడు చందన్ బీదవాడుగా పెరుగు తాడు. పెద్దవాడు గోపాల్ ఒక క్రైస్త వాచార్యుడి సహాయంతో చదువుకుని జడ్జీ అవు తాడు. చిన్నవాడి నెత్తిన ఖూనీ నేరాలు పడతాయి. విచారణలో (తెలుగు తమిళ చిత్రాలోకన్నా కాస్త గటినాత్మ్యం కుదిరి నందువల్ల,) ముద్దాయి నిర్దోషి అని ఋజువు అవుతుంది. అన్న, తమ్ముడు, తల్లిని తెలుసు కుంటారు. ఆనక అంతా సుఖంగా ఉంటారు.

ఈవిధంగా కథలో, సహజత్వం పుష్క లంగా ఉండడం జరగకపోయినా, చూసు న్నంతసేపూ రక్తికడుతుంది. చందన్ గా కిషోర్ కుమార్, సకలవిధాలా అల్లరిచేస్తాడు. అది చూట్టానికి బాగుంటుంది. గోపాల్ గా కరన్ దివాన్ నటన అమోఘంగాలేదు. లాయరుగా నూతన్, గోపాల్ భార్యగా మాలా సిన్హా మనోహరంగా ఉన్నారు. మనోహరంగా ఉన్న మరికొన్ని అంశాలు ఫాలి మిస్త్రీ ఛాయాగ్రహణం, కమలా లక్ష్మణ్ నృత్యాలూ, రాజేంద్ర కిషన్ సంభాషణ లూను. ముఖ్యంగా కమలా లక్ష్మణ్ మహా రాష్ట్రీ నృత్యం, గేవా కలర్ లో చిత్రించిన మరో బృంద నృత్యం చాలా బాగున్నాయి. మదనమోహనసంగీతంవినులవిందుగాఉంది.*



కాశీనాథ్ వారి 'శ్రీరామాంజనేయ యుద్ధం'లో సంధ్య.

రంగారావు గృహప్రవేశం

తెలుగు చిత్రసీమలో గతవారం రెండు శుభకార్యాలు జరిగాయి. మొదటిది— ఏప్రిల్ 30 సాయంకాలం, సుప్రసిద్ధ నటుడు శ్రీ ఎస్. వి. రంగారావు నూతన గృహప్రవేశం; రెండవది, ఆ మర్నాడు, మే మర్నాడు జరిగిన, హాస్యనట చక్రవర్తి శ్రీ రేలంగి వెంకటరామయ్య కుమారుడి వివాహం. రెండూ చాలా వైభవంగా జరిగాయి. చిత్ర పరిశ్రమలో చిన్నా పెద్దా అందరూ శుభ ముహూర్తాలకు వచ్చి ఉత్సవ ఉత్సాహంలో పాలుపంచుకొన్నారు.

రంగారావు నూతన గృహం త్యాగరాయ నగర్, హబిబుల్లా రోడ్‌లో, నటి సావిత్రి కొత్తయింటికి ఎదురుగా ఉంది. విశాలమైన ఆవరణ మధ్య, చక్కని మేడ. ఏప్రిల్ 30 కి మూడురోజుల ముందరనుండి, రంగారావు, దగ్గర ఉండి, అలంకరణ, ఇతర ఏర్పాట్లు చేయించారు. రంగారావు, తెలుగు దేశంలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు గడించుకొన్నారో, తమిళనాడులోనూ అంతటి గౌరవాభిమానాలు సంపాదించుకొన్నారు. అందుచేత, గృహప్రవేశ ముహూర్తానికి, తెలుగు తమిళ పరిశ్రమలకు చెందిన దాదాపు మూడు వేలమంది వచ్చి, ఘనంగా ఉత్సవం జరిపించారు. గెస్టును అభినందించవచ్చిన దోస్తులంతా, పుష్కలంగా కానుకలు చదివించారు.

విందు భోజనాల తరువాత, పద్మశ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారి గాన సభ జరిగింది. పక్క వాద్యాలు : శ్రీమతి ద్వారం మంగతాయారు వయొలిన్, మార్దంగిక శేఖర శ్రీ కోలంక వెంకటరాజు మృదంగం వాయించారు.

రేలంగి కుమారుడి పెండ్లి

మే 1 సాయంకాలం, కోడంబాకంలోని విజయా గార్డెన్స్, రంగురంగుల దీపావళితో శోభయమానంగా అలంకరించబడింది. గత జూన్‌లో నాగేశ్వరరావు వజ్రోత్సవానికి నాగిరెడ్డిగారు సృష్టించిన 'మాయాబజార్' ఇదే. ఈసారి రేలంగి వెంకటరామయ్య, తమ కుమారుడి వివాహ మహోత్సవానికి, దీన్ని మరింత మనోహరంగా ముస్తాబు చేశారు. ఈసారి ఇది 'గేవాకలర్ మాయాబజార్'గా ఉంది అని చూడవచ్చిన అతిథి ఒకరు మెచ్చుకు సంబరపడ్డారు...'విజయోద్యాన వనం'లో వెల్లివిరిసిన ఉత్సాహం అది మాచి మోతగా ఉంది అన్నాడు తెనాలి నుండి వచ్చిన ఒక యువకుడు. 'ప్రమాదమాకిది' అన్నాడో తమిళ ప్రముఖుడు.

* * *

వరుడి పేరు చి॥ సత్యనారాయణబాబు. ఈ జూనియర్ రేలంగిని 'స్వయంప్రభ' చిత్రంలో మీరు చూచివుంటారు. వధువు చి॥ సౌ॥ కుసుమకుమారి. తాడేపల్లిగూడెం వాస్తవ్యులు శ్రీ చేబ్రోలు పెద్దబ్బాయిగారి తృతీయకుమార్తె. మే 1వ తేది రాత్రి 7-44 గం॥లకు వివాహం జరిగింది. రేలంగి వెంకటరామయ్యగారి తండ్రి రామదాసు గారు, దగ్గరవుండి మనుమడి పెళ్లిని ఘనంగా జరిపించారు. చలనచిత్ర కళాకారులూ, అధికార అనధికార ప్రముఖులూ వచ్చి, వధూవరులను దీవించి, కానుకలు చదివించారు.

మర్నాడు రాత్రి విజయా గార్డెన్సులో దాదాపు ఐదువేలమంది విందుభోజనాలకు హాజరైనారు. దేశంలో రేలంగికి ఉన్న అభిమానుల సంఖ్యనుబట్టి, మొగపెళ్ళివారిదే ఎక్కువ బలగం అని చెప్పుకోవాలి.

విందు అనంతరం శ్రీ పి. సూరిబాబు బృందం తారాశశాంకం నాటకం వేశారు.

సినిమా వార్తలు

న్యూటోన్ స్టుడియోస్ వారు, మహేశ్వరీ పిక్చర్సు వారి 'కణ్ణిన్ మణిఘళ్' చిత్రాన్ని తెలుగులోకి అనువదించి 'కళ్ళు కలియుగం' అన్న పేరుతో విడుదల చేయబోతున్నారు. ఇందులో పద్మిని, టి. వి. రాజమ్మ, ఎం. కె. రాధ పాల్గొన్నారు. మాటలు కౌటూరి మోహన్, పాటలు ఆరుద్ర వ్రాస్తున్నారు. నిర్వహణ సురటి దుర్గారావు. సంగీతం సి. ఎన్. పాండురంగం నిర్మాత దర్శకుడు టి. జానకిరాం.

గుళ్లో పెళ్లి

చేతనా ఫిలింస్ వారి సాంఘిక చిత్రం 'గుళ్లో పెళ్ళి' మూడురీళ్ళు పూర్తి అయింది. మొన్ననే కొత్తసెట్ మీద పని ఆరంభించారు. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే ఇతివృత్తంతో, కె. ఎస్. ప్రకాశ (దీక్షు) రావు దర్శకత్వాన రూపొందుతున్న ఈ చిత్రానికి అనిసెట్టి (దాంపత్యం) సుబ్బారావు మాటలూ పాటలూ వ్రాస్తున్నారు. 1957 పరిచయం చేసిన కొత్తనటుడు రమణమూర్తి, బాలయ్య ఇందులో ప్రముఖ పాత్రలు నిర్వహిస్తున్నారు. రమణారెడ్డి మరొక ముఖ్యనటుడు. కృష్ణకుమారి, సూర్యకాంతం, గుమ్మడి ప్రభృతులు పాల్గొంటున్నారు.

రమేష్ నాయుడు సంగీత దర్శకుడు. నిర్మాత గిరిబాబు.

* * *

అన్నపూర్ణా పిక్చర్స వారి బృందం మే 6 వ ఊటీలో ఔట్‌డోర్ దృశ్యాల చిత్రణకై బయల్దేరి వెళ్ళింది. ఒక్క రంగారావు, రేలంగీ మటుకు రెండు రోజులు ఆగి బయల్దేరుతున్నారు.

"గృహప్రవేశం" హడావుడి పూర్తి అయాక రంగారావు కొంచెం విశ్రాంతి తీసుకుంటున్నారు. అటు కాల్‌షీట్లు మానుకుంటూ, ఇటు ఇల్లు కట్టి, అందులో దిగే పని చేసుకొచ్చేసరికి, హైరాణ అనిపించింది.

అలాగే రేలంగి, పెళ్ళిపనులన్నీ తెముల్చుకు వేసరికి, మనిషి వలిగిపోయాడు.

అందుకే 'పెళ్ళిచేసిచూడు' అని ఊయనా, 'కాదు; ఇల్లుకట్టి చూడు' అయనా ఛలోక్తులు విసిరారు.

యువ పిక్చర్స్‌వారి 'ఋష్యశృంగ' చిత్ర నిర్మాణ బృందంకూడా ఊటీ వెళ్లింది. దర్శకుడు ముక్కామల, ముఖ్యనటుడు కాంతనాధరాజు, గుమ్మడి, నిర్మాత శేషాచలంశెట్టి ముఖ్యులు.

తెనాలి కళాశాలకు సినీనటుల సహాయం

మద్రాసునుండి గత వారం తెనాలి వెళ్లిన సినీనటుల, గాయకుల, టెక్నిషియన్ల బృందం అక్కడ 'కళా ప్రభాస నాట్య మండలి' పేరిట 'మనోహర' అనే నాటకం ప్రదర్శించి యాభైవేల రూపాయలు సేకరించి, తెనాలి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ మందిర నిర్మాణానికి విరాళం ఇచ్చారు.

బయలేరి వెళ్ళిన ఈ కళాకారుల బృందం ఉత్సాహానికి, తెనాలి, పరిసర గ్రామాల పౌరుల సహకారం తోడై ఈ ఘనకార్యం జయప్రదంగా నెరవేరింది. అంతేకాక, తెనాలిలో నాటక మందిర నిర్మాణానికి లక్షరూపాయలు సేకరించి ఇవ్వడానికి కృషిచేస్తామని ఈ బృందంలో ప్రముఖులు శ్రీయుతులు కె. జగయ్య, గుమ్మడివెంకటేశ్వరరావువాగ్దానం కూడా చేశారు.

ఏప్రిల్ 29న, అక్కడి పురపాలక పాఠశాల ఆవరణలో, వీరందరికీ పౌరసన్మానం జరిపి, తెనాలి పౌరులు తమ ఆనందాన్ని తెలి[illegible]రు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకట్రావు, సన్మానపత్రం చదివారు. నాట్యమండలి తరఫునటి, శ్రీమతి జి. వరలక్ష్మి, సన్మానపత్రంస్వీకరించి, కృతజ్ఞత తెలిపారు. నాటకంలో ముఖ్యపాత్ర ధరించిన శ్రీ కె. (ఎం. ఎల్. ఎ.)-జగ్గయ్యను, కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ పి. శ్రీరాములు, సభికులకు పరిచయంచేశారు. తరువాత, శ్రీ జగ్గయ్య, తోటి నటవర్గాన్ని, గాయకులను, టెక్నిషియన్లను పరిచయం చేశారు. కళాకారులందరినీ పూలమాలలు వేసి గౌరవించారు.

ఈ సందర్భంలోనే, శ్రీయుతులు జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, పద్మనాభం, కుమారి గిరిజ సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

'మనోహర' నాటకప్రదర్శనంలో, నిర్వహణలో పాల్గొన్నవారు: శ్రీయుతులు కె. జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళు, పద్మనాభం, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి రామకోటి, మోహన్, మాధవపెద్ది సత్యం, కె. వి. తిలక్, జి. కృష్ణమూర్తి, టి. ఎస్. కోదండపాణి, భద్రయ్య, కె. వెంకటరావు, నరసింహులు, అచ్యుత నారాయణరావు, శ్రీమతులు జి. వరలక్ష్మి, సీత, గిరిజ, ప్రమీల. ★

* * *

నటి జానకికి పితృవియోగం

కాగితం తయారీ ప్రవీణుడుగా, ఆంధ్రలో కాగితం పరిశ్రమ అభివృద్ధికి చాలా దోహదంచేసిన శేకుమళ్ల వెంకోజీరావు గారు గత వారం కలకత్తాలో స్వర్గస్థులయ్యారు. ఆయన వయస్సు 66 ఏళ్ళు. సినీనటీ జానకి, కృష్ణకుమారి, ఆయన కుమార్తెలే. శ్రీమతి జానకి, తండ్రి మరణవార్త తెలియగానే, కలకత్తానుండి మద్రాసుకు ప్రత్యేక విమానంలో ఆయన భౌతిక కాయాన్ని తెప్పించింది. ఉత్తరక్రియలు మద్రాసులోనే జరిగాయి. పలువురు దర్శక నిర్మాతలూ, సాటి నటీనటులూ, జానకికీ, కృష్ణకుమారికీ, సానుభూతి తెలిపారు.

పొన్నలూరివారి 'శోభ'లో ముక్కామల.



సోవియట్ నటులు, శిక్షణవిధానాలు

మాస్కో నగరంలోని వ్యవసాయ ప్రదర్శన శాలకు సమీపంలోనే సోవియట్ యూనియన్ ప్రభుత్వ సినిమాకళా నిలయం నెలకొని ఉన్నది. సినిమా ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు గడించుకోవాలని కలలుగనే యువతీయువకులు దేశం అన్ని ప్రాంతాల నుండి ఇక్కడికి వస్తుంటారు. సినిమాకళను వృత్తిగా స్వీకరించదలుచుకొనేవారికి శిక్షణను ఇవ్వడానికి ఈ విద్యాసంస్థలో ఐదు శాఖలున్నాయి.

కాబోయే సినిమానటులు నటనాశాఖలో విద్యను అభ్యసిస్తారు. కాని వారు విద్యార్థులుగా చేరబోయేముందు ప్రవేశ పరీక్షలో నెగ్గవలసిఉంటుంది. సినిమాప్రపంచంలోని ప్రఖ్యాత వ్యక్తుల సంఘం ఒకటి వారిని పరీక్షిస్తుంది. అలా పరీక్షించేటప్పుడు ఆ సంఘం అభ్యర్థులు ప్రజ్ఞావంతులా కాదా, సినిమా నటులయ్యే అర్హత వారికి ఉన్నదా లేదా, భావప్రకటనా సామర్థ్యం ఉన్నదా లేదా అన్న విషయాలను పరిశీలిస్తారు. ఇందులో చేరవచ్చే వందలాదియువతీయువకులలో అత్యంత ప్రజ్ఞావంతులయిన కొద్దిమంది మాత్రమే ఎన్నిక చేయబడుతారు.

స్టుడియోలలో శిక్షణ


ఈ సంస్థలో విద్యాభ్యాసం 'సృజనాత్మక స్టుడియోల సూత్రం' మీద ఆధారపడి ఉంటుంది. విద్యార్థులకు శిక్షణ నిచ్చే ప్రతి స్టుడియో-మొదటి సంవత్సరంనుండి చివరి ఐదవ సంవత్సరం వరకు - అనుభవజ్ఞులతో కూడిన ఒకే అధ్యాపకబృందం చేత నడుపబడుతుంది. తమారా మకరోవా, బోరిస్ బబోచ్కిన్, నీనా అవిసోవా మొదలైన ప్రఖ్యాత నటులు ఈ స్టుడియోలకు సారథ్యాన్ని వహిస్తుంటారు. వీరు తమ విద్యార్థులకు, కెమేరాముందు, కృత్రిమంగా ప్రయత్నపూర్వకంగా ఉన్నట్లుగాక సహజంగా నటించడాన్నీ, సినిమా నటనకు సంబంధించిన క్లిష్ట విషయాలను నేర్పుతారు. ఈ విద్యాసంస్థలో ఉండగా నటనా కళావిద్యార్థులు భావప్రకటనను గురించీ, వాచ్యాన్ని గురించీ నేర్చుకొనడమేగాక, జాతి సంస్కృతి గురించికూడా సర్వం తెలుసుకొంటారు. నాటకరంగం, సినిమారంగాలచరిత్రనుగురించీ సోవియెట్ దేశసాహిత్యం, విదేశీ సాహిత్యాలను గురించీ, సినిమా పరిశ్రమ మూల



నాలు వస్తాయి. ఒక్కొక్కప్పుడు ప్రధాన భూమికలను నిర్వహించడానికి కూడా ఆహ్వానాలు వస్తాయి. ఉదాహరణకు, 1957 లో ఉత్తమ నవలగా తెలుగు భాషా సమితి ఎన్నికచేసిన 'పెంకుటిల్లు' రచయిత శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు.

సూత్రాలనుగురించీ వారు తెలుసుకొంటారు. నటన నేర్చుకునే విద్యార్థులలో చాలామంది తమ సృజనాత్మక కృషిని రెండవ సంవత్సరంలోనే ప్రారంభిస్తారు. కొన్ని పాత్రలను అభినయించడానికి వారికి ఆహ్వానాలు వస్తాయి. క్లారా లుచ్‌కొ ఇంకా ఈ విద్యాసంస్థలో విద్యార్థినిగా ఉంటుండగానే "యువవీరులు" అన్న చలనచిత్రంలో పాత్రను నిర్వహించింది.

ఈ సంస్థలో విద్యాభ్యాసాన్ని పూర్తిగావించి పట్టభద్రులైనతర్వాత వారికి నటుల స్టుడియోలలోనో లేక దేశంలో వివిధ ప్రాంతాలలోఉన్న పెద్ద స్టుడియోలలోనో ఉద్యోగం ఇవ్వబడుతుంది.



రాఘవ స్మారక నాటకోత్సవాలలో ఉత్తమ నటిగా ఎన్నిక అయిన శ్రీమతి సి. హెచ్. పుష్పకుమారి (విజయవాడ). కొమ్మూరి వేణుగోపాలరావుగారి 'ఒక్కగంట' నాటకలో ఈమె నటించింది.



విజయనగరంలో జరిగిన రాఘవ స్మారక నాటకోత్సవాలలో ఉత్తమ నటుడుగా ఎన్నిక అయిన శ్రీ ఎం. ఎస్. మూర్తి (విజయవాడ). బెల్లంకొండ రామదాసు గారి 'పునర్జన్మ' నాటకంలో ఈయన ముఖ్య పాత్ర ధరించారు.

చలనచిత్రంయొక్క విజయం దానిలోని ప్రధాన భూమికలకు అవసరమైన నటులను యెన్నిక చేసుకొనడం పైనా, చిత్రంలోని నటులందరి సమిష్కృత కృషిపైనా ఆధారపడి ఉంటుంది. దర్శకుడు తన చిత్రంలోని పాత్రలకు నటులను యెన్నుకోడానికి అనేకమందిని పరిశీలిస్తాడు. అలా చాలామందిని పరిశీలించిన అనంతరం "కెమేరా టెస్ట్" కొరకు కొందరిని ఏరుకొంటాడు ఒక్కొక్కప్పుడు ఒక ప్రత్యేక పాత్రకు సినీ నటన వృత్తిలో ఉన్నవారెవ్వరూ సరిపోక పోవచ్చును. అలాంటప్పుడు ఆ స్టుడియోకి సంబంధించిన నటనా శాఖవారు తమ ఫిలిమ్‌లో నటించడానికి నాటకరంగానికి సంబంధించిన నటులను ఆహ్వానిస్తారు. నాటకరంగానికి సంబంధించిన నటులు, తరుచు సినిమాల్లో నటిస్తూనే ఉంటారు. ఒక్కొక్కసారి నాటకరంగ నటులు పూర్తిగా సినిమాలలోనే నటిస్తూ సినిమానటుల వృత్తిలోకి మారిపోతూ ఉండడం కూడా జరుగుతుంది. వాడిమీర్ యమెల్యనోవ్ విషయం ఇలాగే జరిగింది. పూర్వం అతడు నాటకాల్లో నటిస్తుండేవాడు, ఇప్పుడు సినిమానటనా కళలో పూర్తిగా నిమగ్నుడై పోవడం మూలాన నాటకరంగం నుండి విరమించుకొన్నాడు. "అజేయమైనరక్షణసేన", 'విద్యాశిక్షణ' అన్న సినిమాలద్వారా వ్లాదిమీర్ యమెల్యనోవ్ భారతీయ ప్రేక్షకులకు సుపరిచితుడే. దర్శకుడు తనకు ఒక ప్రత్యేక

(56 వ పేజీ చూడుడు)

★ బంధుమర్యాద ★

(30-వ పేజీ తరువాయి)

…వడానికి ఎక్కువసేపు పట్టలేదు. ఈ సందట్లో సోఫాలో కూర్చున్న చిన్నపిల్ల కాఫీతోబాటు ఒకటికి కూడా సోఫాలో పోసి ఇంటి ఇల్లాలి శుభ్రతకు కాస్త భంగం కలిగించింది. పిల్ల తల్లి చూచి ఇదేం పనే అంటూ పిల్లను కొట్టబోయింది. చిన్నపిల్ల కూచుంటే అన్న మాటను ఎలా అప్పచెబుదామా అని ఎదురుచూస్తున్న నేను, 'పోనీ లెద్దురూ, కూచుని మాపిందా ఏమన్నానా, కాస్త వాసన గలగచేసింది అంతే' అంటూ ఎదురుదెబ్బ తీశాను. ఆ ఇల్లాలి మొహం తెల్లమతాబా అయింది. అర్ధగంట పరిచయంతో వారి బంధుమర్యాద ఎక్కడికక్కడై ఊపిరాడక బయటపడ్డాము.

మరోకరకం వ్యక్తులున్నారు. వాళ్ళు మరీ గమస్తుగా మనమీద ఎంత ప్రేముందో, మన కెంత చేయాలని ఉంటుందో మాటల్లో వ్యక్తపరుస్తూ మన చేతనే చేయించుకుంటారు. ఒకసారి అన్నయ్య వాళ్ళకు ట్రాన్స్‌ఫర్ అయింది. 23 రోజులలో వెళ్ళిపోతూ సామాను అవీ సర్దుకుంటూ హడావుడిలో ఉన్నాము. హోటలునుండి భోజనం తెప్పించుకుంటున్నాము. ఆ సమయంలో మా బంధువులావిడ మేము వెళ్ళిపోతున్నట్లు తెలిసి చూట్టానికి వచ్చింది. వచ్చినావిడ చూసి ఊరుకోవచ్చుగా! తన అభిమానాన్ని వ్యక్తపరచడానికి మమ్మల్లను భోజనానికి పిలవాలనుకున్నదట కాని ఆమె భర్త నీవేచేసుకోలేవు, వాళ్ళను పిలిచి నీవేంచెయ్యగలవు? పిలిచి మర్యాద చెయ్యకపోతే బాగుండదని మందలించాడని చెప్పి తన అసమర్థతకు చాలా విచారముగామున్నదని, ఏమీ అనుకోవద్దని పదేపదే చెప్పింది. మాటలసందట్లో ఇంకా భోజనం చెయ్యలేదని, ఓపికలేక ఏమీ చేసుకోనందున తినబుద్ది కాలేదని చెప్పింది. ఆమె తినలేదని తెలిసి ఆమె ఎదురుగా కూచోబెట్టుకుని ఎలా తినగలం. సరే ఆమెకు మాతోబాటు భోజనంపెట్టి, తర్వాత అన్నం వండుకుని తింది వదిన. పాపం ఆమెకు పిలవాలనుంటేమాత్రం ఆయనవద్దంటే ఏంచేస్తుంది అనుకున్నాం ఆమె వెళ్ళిపోయాక. మధ్యాహ్నం కాఫీలు తాగుతుంటే ఆమెభర్త వచ్చాడు. ఆయన కూడా ఊరుకోక 'ఇవ్వాళ్లి మిమ్మల్లను మా ఇంటికి భోజనానికి పిలుద్దామనుకున్నాను. కాని మాఆవిడ నేనే చేసుకోలేక వస్తుంటే అందర్నీ పిలుచుకొస్తే నేను చేయలేను. పిలిచి బాగా చెయ్యకపోతే బాగుండదని ఆమెమాటలే అప్పగించాడు. ఏమీ అనుకోవద్దని కుమార్పణచెబుతూ ఇచ్చిన కాఫీతాగి చక్కాపోయాడు.

ఆమె వస్తాడని తెలియక, ఆమె వచ్చిందని తెలియక తమ అభిమానాన్ని వ్యక్తపర్చడంలో వారి బంధుమర్యాద మాకు విశదమైంది. మరోక చిత్రమేమిటంటే అన్నవాళ్లు వెళ్లిన ఊరిలోకూడా మరోక రకం బంధుమర్యాదను తెలుసుకున్నాను…

అన్నయ్య ఇంటికోసం ముందే అక్కడ మాబంధువులకు వ్రాయడం, ఆయన కాస్త అభిమానం కలవాడవటంవల్ల ఇల్లు కుదిర్చి తాను మేమొచ్చేరోజు తెలియపరుస్తే స్టేషనుకు వస్తానని జాబు వ్రాశాడు. క్రొత్తఊళ్లో దిగ్గానే ఆమాత్రం సహాయం లభిస్తున్నందుకు సంతోషిస్తూ అన్నయ్య ఆయనకు మేమొచ్చేరోజు తెలియపర్చాడు. అన్నట్లుగానే ఆయన స్టేషనుకు వచ్చాడు. సామాన్లు క్రొత్త ఇంట్లో దింపిరా, నేను వీళ్ళను మాఇంటికి తీసికెళ్తానని క్రొత్త ఇంటి అడ్రసు తెలిపి ఇచ్చాడు. లోకపరిస్థితి ఆకళింపు చేసుకున్న వదినకు అయిష్టంగానే ఉంది వెళ్లటం. మేము ఆరోజు వస్తున్నట్లు ఆమెకు తెలుసు. వెళ్ళటం కూడా ప్రొద్దెక్కలేదు ఉ॥ 7½ కల్లా వెళ్ళాము. అప్పటికి ఇంకా ఆమెమడి కట్టలేదు. పిల్లలు చద్దన్నాలు తిని బడికెళ్ళారు. మమ్మల్లను మాటవరుసకు ఒకసారి పలకరించి నూతిదగ్గరకు స్నానానికి వెళ్ళింది. నూతివద్ద గిన్నెలు, చెంబులు, పళ్ళాలు బద్దలవుతున్నాయి. వదిన కారణం పసిగట్టింది వంటకానిస్తూనే ఆ ఇల్లాలు భగవత్ స్మరణకు బదులు మాకు, తీసికొచ్చిన భర్తకు దీవనలిస్తూంది. అబ్బబ్బా ప్రాణం విసిగిపోతున్నది ఈ బంధు సత్కారంతో. నా సంగతి ఆయనకేం కావాలి? అందర్నీ తీసికొచ్చి నా నెత్తినరుద్దుతారు. ఇదేమన్నా సత్రం కొంపనుకున్నారేమో. కొంపగుండం చేస్తున్నారు. వాళ్ళకేం హాయిగా తినిపోతారు అంటూ ప్రారంభించింది. క్రొత్త ఇంట్లో ఏం సహాయం చేయగలం. పోనీ ఆవిడైనా కాస్త కలుపుగోలు తనంగా ఉంటే అదైనా చెయ్యొచ్చు. సరే 12 గంటలకు ఆయన అన్నయ్య భోజనానికికూర్చున్నారు. అన్నం గరిటలోంచి ఊడిరానంత సుద్దయింది. చింతకాయ పచ్చడి, చారు ఆధరువులు. అన్నందగ్గర కూచున్న ఆయన విషయం గ్రహించి, పనిమీద వెళ్ళిపోతూ కూరలు తేవడం మరచిపోయాను, ఇంటికేమీ రాలేదా అంటూ కమ్ముకున్నాడు. అన్నయ్య ప్రక్కనుండటంవల్ల కాబోలు ఆమె ఏమీ మాట్లాడలేదు.

ఇంతలో పిల్లలు వచ్చారు. అందరం భోజనానికి కూర్చున్నాము. రోజూ పప్పు, కూర, పచ్చడి, పెరుగు వేసుకు తినేపిల్లలు, చింతకాయ పచ్చడి, చారునీళ్ళు, యాడనీళ్ళ మజ్జిగ వేసి పెట్టేసరికి ఒక్కొక్కరు కంచాలు తోసి పారేసి ఖస్సుమన్నారు. రోజూలాగ ఇవాళ పెట్టాలంటేఎలా. ముందు ఎక్కువైతే మజ్జిగ పల్చన అంటూ వాళ్లమీద విరుచుకు పడింది. ఆమెకన్నా బాలుగాని తెక్కువ చదివిన పిల్లలు ఎవరైనా ఇంటికి వస్తే నీకిదేబుద్ధి, నీవే తినంటూ కంచాలలో చేతులు కడుక్కుపోయారు. ఆవిడ తరహా తెలిసిన మేము రాత్రికూడా ఉంటే పిల్లలకు మరోకపూట పస్తు పెట్టించిన వాళ్ళమవుతామని రాత్రికి క్రొత్తఇంటికి వెళ్ళిపోయాము.

ఈవిధమైన బంధుమర్యాదలవల్ల మనుష్యులవింత స్వభావాలు విశదమై ఆశ్చర్యం, నవ్వు కలిగిస్తాయేకాని మరేంకాదు. కాని కొంతమంది బంధువులు మరీ ఘోరంగా ఉండి మనస్సుకు క్లేశం కలిగించి మానని గాయం చేస్తారు. అదేమిటంటే మన మక్కడ ఉండగా అస్వల్ప వ్యవధిలోనే వస్తువులు మాయమవుతాయి. ఇది తమాషే ననిపిస్తుంది. ఇంకోకరకం బంధు మర్యాద ఏమిటంటే మనం ఉండగానే వారివస్తువులు పోయినట్లు అది వచ్చేపోయే వారివల్లనే అని పెద్ద అభాండం నెత్తిన వేస్తారు. దానితో నవవాదులు క్రుంగిపోయి ఎందుకు వచ్చాం భగవంతుడా అని కళ్ళనీళ్ళ పర్యంతమై ఇంటికి వెడతారు. ఇవన్నీ చూసినమీదట బంధువుల ఇళ్ళల్లో ఎంత అవసరమైనా సరే ఉండకూడదని నిశ్చయించుకున్నాను. ఎంతో అవసరముంటే తప్ప ఒకరు మరొకరింటికి వెళ్ళరని ప్రతివారు తెలుసుకోవాలి. ఆనాలుగు రోజుల భాగ్యానికి మనం ఇతరులను కష్టపెట్టకూడదని మనకున్నదానితోనే వచ్చిన వాళ్ళను ఆదరించాలి అనుకోవాలి. ఇంగిత జ్ఞానంలేని వాళ్ళఇళ్ళకు వెళ్ళడమంత ఘోరం మరొకటుండదు. పెట్టకన్న మాట ముఖ్యం. ఆత్మీయతతో కూడిన పలకరింపు ఒక్కటిచాలు అన్నిటికన్న ఎక్కువ. అది లేకపోయాక ఎన్ని శుష్కమర్యాదలు, సత్కారాలు చేసినా వృథాయే. ★

కొన్ని ఉన్నాయి. కాని అంతమాత్రంతో, సినిమాస్టుడియోలలోని వాతావరణంలో ఇలాంటిపాత్రల సృష్టికితగిన పరిస్థితులు లేవనుకోగూడదు.

ముడి ఫిలిం కోత

ఇటీవల పరిశ్రమలో పెద్ద సంచలనానికి కారణ భూతమైన ముడి ఫిలిం కోత సమస్య కొద్దిగా దారికి వచ్చింది. శ్రీ బి. నాగిరెడ్డి నాయకత్వాన, దక్షిణ భారత నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ, ఎగ్జిబిటర్లూ సంఘటితంగా చేసిన ఆందోళన ఫలితంగా, ప్రభుత్వం ముడి ఫిలిం దిగుమతిలో మొన్న కొత్తగా ప్రకటించిన 20% కోతను రద్దు చేసింది. ఇంతవరకూ ఇది సంతోషించ తగవిషయమే. అయినా, గత జూలైలో ప్రవేశపెట్టిన 40% కోత, ఇంకా అలాగే ఉంది.

చిత్ర పారిశ్రామికుల ఆందోళన కొత్త కోత (20%) కే పరిమితం అయిందని అనుకోవడం పొరబాటు. ఇది ఇబ్బంది మీద అదనంగా వచ్చిపడ్డ ఇబ్బంది. అంతమాత్రాన పాత సమస్య మాసిపోదు. నిర్మాణంలోఉన్న చిత్రాలెన్నింటికో ఫిలిం దొరకక, నిర్మాతలు నానాఅవస్థా పడుతున్నారు.

నూటికి 60 వంతుల దిగుమతి తగ్గించినప్పుడు ప్రభుత్వం పొదుపుచేసేది చాలా తక్కువ అని నిరూపించబడింది కే బట్టి, ఇప్పుడు 40% కోత అలాగే ఉంచడంవల్ల పొదుపుచేసేది మరీ తక్కువగదా అని ఒక నిర్మాత అన్నారు. ఇది కేవలం తెలివిగా, చాకచక్యంగా చేస్తున్న వాదంకాదు, అంకెలు నిరూపించే నిజం. యాభై అరవై లక్షలు ఆదా చెయ్యడానికై, ప్రభుత్వం ఇటువంటి విధానం అవలంబించడం సబబు కాదు. ఈ కోతనుకూడా ఉపసంహరించడమే కాకుండా, మళ్లీ మళ్లీ ఇటువంటి ఉపద్రవాలు వచ్చిపడేందుకు ఆస్కారం లేకుండా సాధ్యమైనంత త్వరలో దేశంలో ముడిఫిలిం ఫాక్టరీ నిర్మాణానికి యేర్పాట్లు చేయడం వాంఛనీయం. అందుకు కాగల ఖర్చులో సగానికి సగం తాము భరించగలమని మద్రాసు చలనచిత్ర వణిక్ప్రముఖులు అంతా ప్రభుత్వానికి తెలియచేశారు. మనదేశం వచ్చిన జర్మన్ బృందం ఫాక్టరీనిర్మాణానికి ఊటీ యోగ్యంగా ఉంటుందని స్థల నిర్ణయంకూడా చేశారు.

అందువల్ల ఇందుకు సంబంధించిన పథకాలగురించి ఆలోచించడం అవశ్యం వాంఛనీయం. ★



జలరుహా వారి 'రాజనందినిలో' అంజలీ దేవి.

సోవియట్ నటులు, శిక్షణవిధానాలు

మైన పాత్రకు అవసరమైన నటుడుగాని, నటిగాని లభించక పోయినట్లయితే, నాటకరంగ నటీనటుల నేగాక, నృత్యనాటక, సంగీతనాటక రంగాల నటీనటులనుకూడా పరిశీలించి ఏరుకోనవలసి ఉంటుంది. ఉదాహరణకు, భారతదేశానికి వచ్చిన సినిమా కళాకారుల ప్రతినిధివర్గంలో సభ్యురాలుగా ఉండిన ఒలెగ్ జబోత్కినా వృత్తిరీత్యా నృత్యనాటకాలలో నర్తకిగా ఉండేది. ఆమె "ఇద్దరు కెప్టెన్లు" అన్న చిత్రంలో కాత్యా తతరినోవా పాత్రను వహించడానికి ఆహ్వానింప బడింది. ఎందువల్లనంటే ఆచిత్రానికి ఆధారమైన నవలలో కథానాయికవర్ణన అన్నివిధాలా ఆమెకు సరిపోయింది.

ఈవిధంగా నటులను ఏరుకొనే సందర్భంలో సినిమాస్టుడియోల నటులశాఖవారు ఔత్సాహిక నాటకబృందాలనుకూడా పరిశీలిస్తూ ఉంటారు. ఇప్పుడు సినిమారంగంలో ప్రఖ్యాతిగాంచిన సినిమానటులలో అనేకులు అలాంటి ఔత్సాహికనాటకబృందాల్లోంచి వచ్చినవారే. సినిమానటులు సెర్జీస్తాల్యరోవ్, పావెల్ కదోచ్నికోవ్ అలాంటివారే. వీరు భారతీయ ప్రేక్షకులకు సుపరిచితులే.

వేరేవృత్తులవారు సినిమాలలో నటించడానికి ఆహ్వానింపబడిన సందర్భాలుగూడా

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



చుట్టాలింటికి

—ఫొటో: డి. వి. ఎస్. ఎస్. ఎస్. సోమయాజులు.

Regd. No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.